స్వాస్ మింట్స్
అమృతాంజన్ లిమిటెడ్
వారి మరొక గొప్ప ఉత్పత్తి

PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODDHARAKA K. NAGESWARA RAO.

Andhra Patrika Regd. H|VJ No. 49 విజయవాడ — బుధవారం — 10-7-85 — సంపుటం : 72 — సంచిక : 100 — పుటలు : 8 — వెల : 70 పైసలు —

బాపాలాల్ & కం.
నగలు చేయువారు
మహమ్మదీయ, మద్రాసు - 600003
Solitaire amongst Diamond Merchants

అకాలీలు ఉద్యమం విరమిస్తే తప్ప ఇక రాయితీల ప్రసక్తిలేదు: రాజీవ్

లండన్, జులై 9 : పంజాబ్ సమస్య పరిష్కారానికి చేరువగా వున్నదని, అయితే అకాలీలు ఉద్యమాన్ని విరమిస్తేతప్ప, ప్రభుత్వం ఇక మీదట ఏకపక్షంగా రాయితీలు ప్రకటించబోదని ప్రధాని శ్రీ రాజీవ్ గాంధీ స్పష్టం చేశారు

కాలగైడు మాసపత్రికతో పరిస్థితితో పోల్చితే పంజాబ్‌సమస్య ఇప్పుడు పరిష్కారానికి దగ్గరైందని. అకాలీదళ్ వైఖరి భారత్‌లో వివిధ ప్రాంతాలలో వున్న సిక్కుల దృక్పథం రీత్యాను ఈ అభిప్రాయానికి వచ్చామని ఆయన తెలిపారు

లండన్ టి. వి. సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో శ్రీ రాజీవ్ మాట్లాడుతూ పైవిషయాలు చెప్పారు

అకాలిదళ్ నాయకత్వాన ఉద్యమం ఆరంభం కావడంతో పాటే పంజాబ్ సమస్య అనేది కూడా తల యెత్తిందని ప్రభుత్వం ఏకపక్షంగా మరికొన్ని రాయితీలు ప్రకటిస్తే మా తం అకాలీల ఉద్యమం అంతంకాదని ఆయన అన్నారు.

మత కోర్కెలకు సంబంధించి ప్రభుత్వం స్వయంగానే చర్యలు తీసుకున్నదని ఆ రోజులలో మత కోర్కెలు తప్ప, ఇతర క్రాకోర్కెలేవీ లేవని, అయితే మత కోర్కెలను ప్రభుత్వం ఆ మోదించిన వెంటనే ఇతర కోర్కెలు ఆకస్మికంగా ముందుకు తీసుకురాబడినవని. అందువల్ల నూతన పరిస్థితిని ప్రభుత్వం ఎదుర్కోవలసి వచ్చిందని శ్రీ రాజీవ్ వివరించాడు.

ప్రభుత్వం ఏకపక్షంగానే రాయితీలు ప్రకటించి. ఆ తర్వాత ముఖ్యమైన సమస్యలపై సంప్రతింపులు జరుపవచ్చునుకదా అని టి.వి, సంస్థ ప్రతినిధి అడిగిన ప్రశ్నకు శ్రీ రాజీవ్ పైవిధంగా సమాధానం చెప్పారు.

పంజాబ్‌లో మామూలు పరిస్థితి పునరుద్ధరణకు ప్రభుత్వం అనేక చర్యలు తీసుకున్నదని, ఇప్పుడు ఉద్రిక్త స్థితి తగ్గిపోయిందని ప్రధాని పేర్కొన్నారు.

"పంజాబ్‌లోని వివిధ గ్రూపులతో సంభాషణలు ప్రారంభించడానికి అనువైన వాతావరణం ఇప్పుడువున్నది నిజానికి ప్రభుత్వం ఇప్పటికే చర్చలు జరిపేందుకు సిద్ధంగా వున్నది. అకాలీ నాయకులుకూడా సంభాషణలకు సిద్ధంగా వున్నారనే భావిస్తున్నాము అయితే వారికి కొద్దిపాటి సమస్యలు వున్నట్లున్నాయి.

సిక్కు తీవ్రవాదులపై అడిగిన ప్రశ్నలకు ప్రధాని సమాధానమిస్తూ తీవ్రవాదుల కార్యకలాపాలు త్వరలో అంతం కాగలవని తాను భావించడంలేదని, కొంతకాలం ఎదుర్కోవచ్చునని అన్నారు.

అట్లాంటిక్ మహాసముద్రంలో ఎయిర్ ఇండియా బోయింగ్ విమానం పతనం కావడానికి బద్ధితమైన కారణాలు ఇంకా తెలియలేదని, అయితే కొన్ని గ్రూపులు ఇందుకు కారణమని పేర్కొనుచుంది భావిస్తున్నారని ఆయన తెలిపారు.

ఇటీవలి తీవ్రవాద కార్యకలాపాలకు ఎవరిది బాధ్యత అని ప్రశ్నించగా. యే ఒక్కవ్యక్తిదో బాధ్యత అని చెప్పలేమని 1978 నుంచి ఈ తీవ్రవాద ధోరణి పెరుగుతూ వచ్చిందని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి హత్యోదంతంలో దౌర్జన్య వాదం మూలాన్ని స్థలికి చేరుకున్నదని ప్రధాన మంత్రి సమాధానం చెప్పారు.

శ్రీమతి గాంధీ హత్య తర్వాత మళ్ళీ దౌర్జన్య ధోరణి తగ్గుముఖం పట్టిందని ఇప్పుడు పరిస్థితి మెరుగుపడినట్లే భావిస్తున్నామని ఆయన అన్నారు

విదేశాలలో వున్న సిక్కు తీవ్రవాద సంస్థలకు ఇటీవల జరిగిన సంఘటనలతో సంబంధం కలదని. ఈ సంస్థల వాడు అమెరికాలోని కొన్ని స్కూళ్ళలో సిక్కు తీవ్రవాదులు ఆయుధ శిక్షణ గడుపుకున్నారని. భారత్‌లోని తీవ్రవాదుల కార్యకలాపాలను ఈ సంస్థలు విదేశాలలో ప్రచారం చేస్తున్నవని శ్రీ రాజీవ్ పేర్కొన్నారు.

విదేశాలలోని సిక్కు తీవ్రవాదుల కార్యకలాపాల గురించి తీసిన టి. వి. సిరీస్ బారత ప్రభుత్వం వద్ద కలదని అమెరికా ఎఫ్. బి. ఐ. నుంచి కూడా సాక్ష్యం కలదని ఆయన తెలిపారు.

తీవ్రవాద సమస్యను ఎదుర్కోడానికి ప్రభుత్వం ఎట్టి చర్యలు తీసుకుంటున్నదని ప్రశ్నించగా రాజకీయ అర్థిక, సాంస్కృతిక రంగాలలో అనేక చర్యలు తీసుకుంటున్నామని. ఆ చర్యల ప్రభావం త్వరలో కనబడుతుందని ఆయన సమాధానం చెప్పారు



ప్రధానమంత్రి శ్రీ రాజీవ్‌గాంధీ ఈ 7వ తేదీన న్యూఢిల్లీలో పత్రికా విలేఖరుల సమావేశంలో పాల్గొన్నప్పటి దృశ్యం.

కలైడోస్కోప్

అతను కాలేకడుపుతో వస్తున్నాడు. కాస్త జాగ్రత్తగా మాట్లాడండి !

చైనాలోని టిబెటునకు ఎలాంటి స్వేచ్ఛా లేదు : దలైలామా

న్యూఢిల్లీ, జులై 9 : చైనాలో నివశిస్తున్న టిబెటన్లలో 90 శాతం మందికి మానవ హక్కులు లేవని దలైలామా నేడిక్కడ అన్నారు.

చైనాలో 5 లక్షలకు పైగా వున్న టిబెటన్లకు ఎలాంటి సాంఘిక, రాజకీయ, మత స్వేచ్ఛ లేదని ఆయన అన్నారు.

తాను ఇటీవల టిబెట్‌కు పంపిన బృందాలు చెప్పినదానినిబట్టి తాను ఈఅభిప్రాయానికి వచ్చినట్లు ఆయన చెప్పారు ఇప్పట్లో తాను చైనా వెళ్ళే అవకాశం లేదని ఆయన అన్నారు చైనాలో టిబెటన్లకు ఎలాంటి స్వేచ్ఛా లేదుకనుక తాను చైనా వెళ్లడానికి ఇంకా సమయం రాలేదని ఆయన అన్నారు.

ఉపాధ్యాయ సమాఖ్య హెచ్చరిక

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జులై 9 : ఉపాధ్యాయుల సమస్యలను ఈ నెలాఖరులోగా ప్రభుత్వం పరిష్కరించకపోతే తిరిగి ప్రత్యక్షచర్యకు పూనుకోవలసి వస్తుందని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయుల సమాఖ్య హెచ్చరించింది

సమాఖ్య కార్యదర్శి శ్రీ కె నారాయణ ఒక ప్రకటన చేస్తూ గత మార్చిలో "ఫ్రాబ్టా"తో కుదుర్చుకున్న ఒప్పందం అమలులో ప్రభుత్వం చేస్తున్న జాప్యం పట్ల సమాఖ్య రాష్ట్ర విభాగం తీవ్ర విరసన తెలిపిందన్నాడు.

ఒప్పందంలోని ముఖ్యమైన అంశాలపై ఉత్తర్వులు జారీ కాలేదని. జారీ చేసిన ఉత్తర్వులు అమలుకు అవసరమైన నిధులు లేక అవి అమలు కావటం లేదని ఆయన పేర్కొన్నాడు.

విశ్వ విద్యాలయాల సిండికేట్ల రద్దును అప్రజాస్వామిక చర్యగా సమాఖ్య వర్ణిస్తూ నామినేట్లను రద్దుచేసి సిండికేట్‌లకు ఎన్నికలు జరపాలని కోరారు సంఘం సూచనమేరకు సిండికేట్‌లలో ఉపాధ్యాయులకు, విద్యార్థులకు ప్రాతినిధ్యం కల్పించాలని సమాఖ్య తీర్మానించింది.

పాఠశాల స్థాయిలో 8వ తరగతి నుండి హిందీని ప్రవేశ పెట్టాలనే రాష్ట్రప్రభుత్వ నిర్ణయాన్ని సమాఖ్య వ్యతిరేకిస్తూ హిందీ భాషను 6వ తరగతినుండే బోధించాలని తీర్మానించింది.

కాలేజీ సర్వీస్ కమిషన్ యేర్పాటు పట్ల హర్షం ప్రకటిస్తూ ఉపాధ్యాయుల నియామకం కోసం ఏర్పాటు చేయబడ్డ జిల్లా ఎంపిక సంఘాల పరిధిలోకి ప్రయివేటు యాజమాన్యాలలోని ఉపాధ్యాయుల నియామకాన్ని తీసుకురావాలని సమాఖ్య ప్రభుత్వాన్ని కోరింది

హైదరాబాద్ కార్పొరేషన్ ప్రత్యేకాధికారి బదిలీ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జులై 9: నగర మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేకాధికారి శ్రీ వీర్సింగ్ వర్షీరాను ప్రభుత్వం మరోశాఖకు బదిలీ చేయబోతున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది ఆయన స్థానంలో ప్రస్తుతం గిరిజనాభివృద్ధిశాఖకు కార్యదర్శిగావ్యవహరిస్తున్న శ్రీ అర్జునరావును నియమించనున్నట్లు కూడా తెలిసింది.

ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి.రామారావు, ఆయన అల్లుడు శ్రీ చంద్రబాబునాయుడు చేపట్టిన కొన్ని పనులకు శ్రీ వర్షీరా పదే పదే అడ్డుతగలడం మూలంగా ప్రభుత్వం బదిలీ చేస్తున్నదని కొందరు వ్యాఖ్యానించారు.

శ్రీ వర్షీరా నగర మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేకాధికారిగా పదవీ బాధ్యతలను స్వీకరించి నేటికం ఆరునెలలు మాత్రమే అయింది. ఆయనను మళ్ళీ టూరిజంశాఖకే బదిలీచేస్తున్నట్లు తెలిసింది. అదే విధంగా ఇంతకు ముందు కార్పొరేషన్ స్పెషల్‌ఆఫీసర్‌గా పనిచేసిన శ్రీ అర్జున్‌రావు మళ్ళీ స్పెషల్ ఆఫీసర్‌గా పంపించేందుకు ప్రభుత్వంనిర్ణయించినట్లు తెలిసింది. ఈ తతంగమంతా జులై నెలాఖరునాటికి పూర్తి అవుతుంది.

నల్లపెట్టెకు మరింత చేరువ

కార్క్ (ఐర్లాండ్) జులై 9 : జంబో జెట్ నల్లపెట్టె రికార్డుకు ఉపకి అన్వేషణ 200 మీ పరిధిలోకి చేరువయిందని భారతీయ అధికారి ఒకరు తెలిపారు.

ఆకాశలాల మధ్య ఏదీ రికార్డుకు అనేది గుర్తించడం ప్రధానమైన సమస్య అని అన్వేషణకు నాయకత్వం వహిస్తున్న భారతీయ బృందం సభ్యులొకరు విలేఖరులకు చెప్పారు.

ఇప్పటికే హోమింగ్ సంకేతాలు ఇస్తున్న ఆ రికార్డు పిడిగా పడి ఉందో. లేక ఎదయినా శకలంలో కలిసి పడి ఉందో ఇంకా తెలియలేదు. అది విరిగాపడి ఉంటే దానిని గుర్తించి త్వరలో బయటికి తీయగల్గుతాం అన్నారాయన.

లియోన్ ఛెవిక్ అనే ప్రెంచి నౌక అన్వేషణ సాగిస్తోంది. అందులో పెలిఅన్ కెమెరాలు కూడిన చిన్న జలాంతర్గామి సోనార్ ఎరికరాలుగల బరిక్ నౌక ఉన్నాయి

2000 మీటర్ల అడుగున ఉండే ఆ రికార్డును వెలికితీయగల పరికరాలతో కెనడా నుండి జీన్ కాబట్ అనే మరి యొక నౌక జరవరాం బర్లైండ్ చేరనున్నది. ఇంత లోతు నుండి లోగడ ఎన్నడూ "ఎలాంటి వస్తువు వెలికి తీయబడలేదు.

ఈ రికార్డువల్ల ముఖ్య సాక్ష్యం లభిస్తుందా లేదా అనేది కొందరు అనుమానిస్తున్నా, భారతీయ బృందం మాత్రం దాని వెలికితీతను ప్రాముఖ్యమిస్తున్నారు

ఆ రికార్డు ఏ పరిస్థితిలో ఉన్నదనే దానిపై ఎక్కువ ఆధారపడి ఉంటుందని ఆ అధికారి అన్నాడు అది బాగా దెబ్బతిని ఉంటే అడుగునుండి పెద్ద ప్యూజెలేజ్ ముక్కలను వెలికి తేవల్సి ఉంటుందిఅన్నారాయన.

అదిలా వుండగా మరణించిన 131 మందికిగాను 111 మందికవాలు గుర్తించబడ్డాయి శవాలను భారతదేశానికి తరలించడమో లేదా బర్లాండులోనే అంత్యక్రియలు చేయడమో జరుగుతోంది.

అస్సాం-నాగాలాండ్ సరిహద్దులో మామూలు స్థితి

మెరవని, జులై 9 : అస్సాం, నాగాలాండ్ సాయుధ పోలీసు దళాలకు మధ్య భయంకరమైన కాల్పులు జరిగిన మెరవనిలో క్రమంగా మామూలు పరిస్థితి నెలకొంటున్నది. గతనెలలో జరిగిన ఆ కొట్లాటలో 40 మంది మృతి చెందారు.

తమస్వంత పోలీసు దళాలను తీసివేసేందుకు రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు అంగీకరించిన విధంగా సరిహద్దు భద్రతా దళాల ఏర్పాటు మూలంగా మామూలు పరిస్థితి ఏర్పడేందుకు అవకాశం కలుగుతున్నది.

అంతకుముందు అస్సాం సాయుధ పోలీసులు, నాగాలాండ్ సాయుధపోలీసులు కేంద్ర రిజర్వుపోలీసుదళాలు నిర్వహించిన మొత్తం 15 సరిహద్దు పోలీసు పోస్టులను సరిహద్దు భద్రతాదళం తీసుకున్నది. జూన్ 20న మెరవనికి పంజాబ్‌నుండి ఈదళాన్ని తీసుకువచ్చారు

అస్సాం, నాగాలాండ్ సాయుధ పోలీస్ దళాలు కాల్పులు జరుపుకున్న ప్రాంతానికి సరిహద్దు భద్రతాదళం చేరుకున్న సమయానికి అస్సాం ప్రభుత్వం ఏర్పాటు చేసిన సహాయ శిబిరాలలో 40 వేల మంది ఆశ్రయం పొందుతున్నారు

యుద్ధరంగాన్ని గుర్తు చేస్తున్నట్లుగా ఆ ప్రాంతమంతా కొంతమంది మనుషుల మృతదేహాలతో సహా జంతువుల కళేబరాలు చెదజల్లి వున్నాయి. అంతర్ రాష్ట్ర సరిహద్దు వివాదం కారణంగా రెండు రాష్ట్రాల పోలీసు దళాలు యుద్ధం చేశాయి

నాగాలాండ్ పోలీసులచే దాడికిగురైన అస్సాం గ్రామస్థులు ఇంకా తేరుకోలేదు.

గతవారం ఢిల్లీ నుంచి వెళ్ళి ఆ ప్రాంతాన్ని సందర్శించిన విలేఖరులకు. కాలిపోయిన తమ ఇండ్లను చూసుకునేందుకు వెళ్తున్న గ్రామస్థులు కనిపించారు

అస్సాంవైపు 1500 ఇళ్ళు కాలిపోయినట్లు అంచనా. 40 సహాయ శిబిరాలలో ఆశ్రయం పొందిన 40 వేలమందిఅస్సామి గ్రామస్థులలో బి. ఎస్. ఎఫ్ దళాల హామీ మేరకు 7 వేలమంది వారి ఇళ్ళకు తిరిగి వెళ్ళారు పూర్తిగా ఇళ్ళు నాశనమైన వారికి ఇళ్ళు కట్టుకునేందుకు అస్సాం ప్రభుత్వం సి.ఆర్ ఐ. షీట్లను ఇస్తున్నది. కల్లోలిత ప్రాంతంలో అంతకు ముందు నివాసమున్న వారి పునరావాసానికి రాష్ట్రాలు అంగీకరించాయని సీనియర్ బి యస్. యస్. అధికారులు విలేఖరులకు తెలియజేశారు.

అంతర్ రాష్ట్ర సరిహద్దు అయిన మెరవనిలో బి యస్ యస్. దళాలను విరమించినప్పటికీ. సాయుధ నాగా గ్రామస్థులు భయం కలిగిస్తున్నందుకు ఇతర సరిహద్దు ప్రాంతాలలో ఇప్పటికీ ఉద్రిక్త నెలకొనే వున్నట్లు తెలుస్తున్నది.

రెండు రాష్ట్రాల పోలీసుదళాలు నిర్వహిస్తున్న అన్ని సరిహద్దు పోస్టులను తీసుకోవాలంటే మరో నాలుగు బటాలియన్లు అవసరమవుతాయని బి యస్. యస్ డెప్యూటీ డైరెక్టరు శ్రీ వి. ఎస్ సిరోహి అన్నారు

1972 సంతకాలు చేసుకున్న తాత్కాలిక ఒప్పందాన్ని ఉల్లంఘించి కల్లోలిత ప్రాంతంలో ఏర్పాటైన పోలీసు పోస్టులను ఉపసంహరించుకునేందుకు జూన్ 7వ తేదీన ఇంఫాల్‌లో అస్సాం ముఖ్యమంత్రి శ్రీ హితేశ్వర్ సైకియా నాగాలాండ్ ముఖ్యమంత్రి శ్రీ ఎస్. సి జమీర్ అంగీకరించారు

ఇంఫాల్ ఒప్పందం తర్వాత ఢిల్లీలో కేంద్ర మంత్రి శ్రీ చవాన్‌ను కలుసుకొని కూడా వారు ఈ విషయాన్ని పునరుద్ఘాటించారు.

పాకిస్థాన్ ఖచ్చితంగా అణ్వస్త్రాన్ని తయారు చేస్తోంది: రాజీవ్‌గాంధీ

లండన్, జులై 9 : పరిస్థితుల సాక్ష్యాధారాలను బట్టి పాకిస్థాన్ అణుబాంబును ఖచ్చితంగా తయారు చేసే దారిలో ఉందని ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ అన్నారు.

పాకిస్థాన్ అణుబాంబును తయారుచేస్తే భారతదేశంకూడా తయారుచేస్తుందా అని ప్రశ్నించగా "మాకు తెలియదు. భారతదేశం అణ్వస్త్రాలను తయారుచేయగోరకపోతే" అని శ్రీ రాజీవ్‌గాంధీ ఒక టెలివిజన్ ఇంటర్వ్యూలో అన్నారు.

"లేదు అని ఖచ్చితంగా అనకుండా మాకు తెలియదు అని మీరు అనడాన్ని నేను సమర్థించడం సరియేనా ?" అని ఇంటర్వ్యూ చేసిన వారు ప్రశ్నించగా శ్రీ రాజీవ్ గాంధీ "ఖచ్చితంగా లేదు అని నేను అనడంలేదు" అన్నారు.

పాకిస్థానానికి దాదాపు అణుశక్తి వసతులున్నాయని, తనకు అవసరం లేకపోయినా యురేనియం శుద్ధివసతులున్నాయని, ఎక్కడికి పోతున్నదో మాకు తెలియదని శ్రీ రాజీవ్‌గాంధీ అన్నారు.

అణ్వస్త్రాలకోసం 50 పరికరాలను దొంగరవాణా చేయడానికి ప్రయత్నిస్తుండగా అమెరికాలో ఒక పాకిస్థానీయుడు ఇటీవల పట్టుబడిన విషయాన్ని శ్రీ రాజీవ్ గాంధీ గుర్తుచేశారు. ఈ పాపాత్మలన్నిగమనిస్తే పాకిస్థాన్ ఖచ్చితంగా అణుబాంబును చేసేదారిలో ఉందని నమ్మకంగా అనిపిస్తుంది అని శ్రీ రాజీవ్‌గాంధీ అన్నారు.

పాకిస్థాన్‌కు సిక్కు ఉగ్రవాదులతో సంబంధం చిన్నచిన్న బృందాలకు వ్యక్తులకు శిక్షణనివ్వడం కనిపిస్తుందని ఒక ప్రశ్నకు సమాధానంగా ఆయన చెప్పారు. ఈ విషయంపై భారత ప్రభుత్వానికి సాక్ష్యాలు ఉన్నాయని దీనిని పాకిస్థానీయులకు చెప్పడం జరిగిందని ఆయన అన్నారు.

ఈ విషయాన్ని పాకిస్థాన్ దృష్టికి తెచ్చిన పిమ్మట పాకిస్థాన్ తగిన చర్య తీసుకున్నదా అని ప్రశ్నించగా మాకింతవరకు పరిజ్ఞానలేమీ కనిపించలేదు. మరికొంత సమయమిచ్చి వేచిచూద్దాం" అని శ్రీ రాజీవ్ గాంధీ అన్నారు.

అధ్యక్షుడు శ్రీ జియా. పాక్ విదేశాంగ మంత్రి శ్రీ సాహబ్‌జాదా యాకబ్ ఖాన్ స్పష్టంగా చెపుతున్నారు అయితే అది క్రింది స్థాయిలో ఎలా అవుతుందో చూడాలి అని శ్రీ రాజీవ్ గాంధీ అన్నారు.

తింపులో శ్రీలంక ప్రభుత్వానికి, తమిళ గెరిల్లా సంస్థలకు మధ్య చర్చలను గురించి ప్రశ్నించగా శ్రీ రాజీవ్ గాంధీ మరొక సవ్యమైన నిర్ణయానికి వస్తారని ఆశిస్తున్నాను అన్నారు.

లారీ యజమానుల సమ్మె విరమణకు జానారెడ్డి విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జులై 9 : ప్రజాపనులకు అంతరాయం కలుగకుండా సమ్మె విరమించి ప్రభుత్వానికి సహకరించవలసిందని రవాణా శాఖ మంత్రి శ్రీ కె జానారెడ్డి ఈ రోజు మళ్ళీ లారీ యజమానులకు విజ్ఞప్తి చేశారు.

శ్రీ జానారెడ్డి సచివాలయంలో పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ జంటనగరాలలో మినహా రాష్ట్రంలో మరెక్కడా లారీల సమ్మె జరగడం లేదని అన్నారు లారీ యజమానుల పదికోర్కెలలో పన్ను పెంపుదల మినహా యితర అంశాలు ప్రభుత్వం సానుభూతితో పరిశీలిస్తోందని లారీల వారిని హింసించవద్దని పోలీసులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని కావున, సమ్మె విరమించవలసిందిగా మంత్రి విజ్ఞప్తి చేశారు.

సమ్మె చేస్తున్న లారీయజమానులు తిరిగి సంప్రతింపులకు రానున్నదృష్ట్యా సమ్మె ఏ క్షణంలోనైనా విరమింపబడవచ్చునని మంత్రి ఆశాభావం వెలిబుచ్చారు. ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాల అమలుకు పనుల సమీకరణ వ్యవస్థ. పన్ను పెంచక తప్పదని. మిగిలిన సమస్యలను పరిష్కరిస్తామని మంత్రి అన్నారు.

జంటనగరాలలో పెట్రోలు బంకులకు పెట్రోలు రవాణా నిమిత్తం పౌర సరఫరా శాఖ 20 టాంకర్లు తీసుకున్నదని. అవసరమైతే మరికొన్ని తీసుకుంటుందని సాయంత్రానికి పెట్రోలు సరఫరా పరిస్థితి మెరుగు కాగలదని ఆయన అన్నారు. పౌర సరఫరా శాఖ నూరు లారీలను కూడా తీసుకున్నారని. వాటి ద్వారా నిత్యావసర వస్తువుల సరఫరాకు అటంకం వుండదని శ్రీ జానారెడ్డి తెలిపారు రాజకీయ ప్రేరణలో జంటనగరాల్లో సమ్మె జరుగుతోందని ఒక ప్రశ్నకు మంత్రి బదులు చెప్పారు. అయితే వివరాలు తెల్పడానికి ఆయన నిరాకరించారు.

ఆర్.టి.సి. సిబ్బంది చర్చా

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జులై 9 : రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలోని రెండు సంఘాలకు చెందిన సిబ్బంది తమ కోర్కెలను పరిష్కరించవలసిందిగా సంస్థ యాజమాన్యాన్ని డిమాండ్ చేస్తూ మంగళవారం సంస్థ ప్రధాన కార్యాలయం ఎదుట ధర్నా జరిపింది

నేషనల్ మజ్దూర్ యూనియన్, మిడ్ స్టిరియోర్ స్టాఫ్ అసోసియేషన్‌లకు చెందిన సిబ్బంది వివిధ జిల్లాలనుండివచ్చి ఈ ధర్నాలో పాల్గొన్నారు

నేషనల్ మజ్దూరుయూనియన్ అధ్యక్షుడు శ్రీ పేర్నికృష్ణమూర్తి ధర్నా కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ, సిబ్బంది కోర్కెలను సత్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవలసిందిగా సంస్థ యాజమాన్యానికి, రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

సిబ్బంది వేతన స్కేళ్లను సవరించాలని, 1984 ఫిబ్రవరిలో చేసుకున్న ఒప్పందం ప్రకారం బకాయిఉన్న మొత్తాన్ని చెల్లించాలని ఉద్యోగులు కోరుచున్నారు

రక్షణ పాటించనందుకు ఉద్యోగులను బదిలీ చేయరాదనీ, డైరక్టు చెల్లింపే కార్మికులను చేర్చించ కూడదనీ, అలాగే పని భారం పీడకులో సిబ్బంది జీతాలలో కోత విధించకూడదని సిబ్బంది డిమాండ్ చేస్తున్నారు.

సిండికేట్ల ఆర్డినెన్సు రద్దుకు ఎన్. ఎస్. యు. విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జులై 9 : విశ్వవిద్యాలయ సిండికేట్లకు ఎన్నికలను రద్దుచేస్తూ జారీచేసిన ఆర్డినెన్సును ప్రభుత్వం రద్దు చేయకపోతే రాష్ట్ర వ్యాపిత ఆందోళన చేయగలమని భారత జాతీయ విద్యార్థి సంఘం (ఎన్.ఎస్.యు ఐ.) హెచ్చరించింది.

జాతీయ విద్యార్థి సంఘ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు శ్రీ సి. సుధాకరరెడ్డి మంగళవారం పత్రికలవారితో మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం విద్యార్థి వ్యతిరేక విధానాలను అనుసరిస్తోందంటూ, ప్రజాస్వామ్య వ్యతిరేక ఆర్డినెన్సును ప్రభుత్వం ఉపసంహరించకపోతే. యితర విద్యార్థి సంఘాలతో చర్చించి ఆందోళన జరుపుతామని తెలిపారు.

విద్యార్థులపాఠ్యపుస్తకాలు అనేకచోట్ల హెచ్చుధరలకు అమ్ముతున్నారని ఆయన చెబుతూ. ఈ పుస్తకాల విక్రయంలో జరిగే అక్రమాలను నిరోధించేందుకు సంఘం దళాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి సూచించారు.

పైవేటు విద్యాసంస్థలలో డొనేషన్లు వసూలును నిరోధించడంలో ప్రభుత్వం విఫలమైందని శ్రీ రెడ్డి ఆరోపించారు. మద్యాహ్న భోజన పథకాన్ని కొనసాగించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

మందకొడిగా సాగుతున్న వరద సహాయక చర్యలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జులై 9 : నెల్లూరు, చిత్తూరు ప్రకాశం జిల్లాలలో వరద సహాయక చర్యలు చాలా మందకొడిగా సాగుతున్నాయని. ఇందుకుగాను కేంద్రం నుంచి మంజూరైన 31 కోట్ల రూపాయలలోపే రాష్ట్రప్రభుత్వం సంతృప్తిచెందినట్లు కనపడటం దురదృష్టకరమని భారతీయ జనతాపార్టీ ఉపాధ్యక్షుడు శ్రీ ఎం. వెంకయ్యనాయుడు పేర్కొన్నారు.

శ్రీ నాయుడు నేటి ఉదయం పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ కేంద్రంనుంచి లభించిన 31 కోట్ల రూపాయలని కూడా ప్రభుత్వం సరిగా వినియోగించుకోక పోవడం వల్ల ప్రజల్లో తీవ్రమైన అసంతృప్తి నెలకొన్నదని చెప్పారు. ప్రజల నుంచి నీటి సమస్యని పరిష్కరించడంలో కూడా ప్రభుత్వం తాత్సాన్ని కనబడుతున్నదని ఆయన చెప్పారు.

ఇటీవల సంభవించిన వరదలకు రాష్ట్రానికి 800 వందల కోట్ల రూపాయల నష్టం వాటిల్లిందని, 345 కోట్ల రూపాయల సహాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం అర్థిస్తే కేవలం 31 కోట్ల రూపాయలు మాత్రమే కేంద్రం నుంచి విడుదలయ్యాయని ఆయన పేర్కొంటూ శ్రీకాళహస్తి మండలంలో ఏ ఒక్కరికి కూడా నయాపైసంత సహాయం లభించలేదని చెప్పారు.

నెల్లూరుజిల్లాలో మొత్తం 410 చెరువులు దెబ్బతింటే 537లక్షల రూపాయల నష్టం వాటిల్లిందనీ, అయితే ప్రభుత్వం 265 లక్షల రూపాయలు వాటి మరమ్మతుకోసం మంజూరుచేస్తే ఇంతవరకు 115 లక్షల రూపాయలను మాత్రమే చెప్పించడం జరిగిందని ఆయన తెలిపారు.

ఇదే విధంగా పూర్తిగా 232 చెరువులు దెబ్బతింటే 192 చెరువులని మరమ్మతు చేశారనీ. అయితే ముఖ్యమైన 40 చెరువుల మరమ్మతు ఇంకాజరిగలేదని శ్రీ నాయుడు చెప్పారు.

వరద దెబ్బతిన్న ప్రాంతాలలో డబ్బాలు వసూలు లపేయాలని ప్రభుత్వం అదేశాలని జారీ చేసినప్పటికీ వ్యవసాయ అభివృద్ధి బ్యాంకులు, ఇతరసొసైటీలు రైతులనుంచి బలవంతంగాడబ్బులువసూలు చేస్తున్నాయని శ్రీ నాయుడు చెబుతూ చిత్తూరుపేటలో రైతులు శాకట్టు పెట్టిన బంగారు ఆభరణాల వసూలు కి ద బహిరంగంగా వేలం వేశారని తెలిపారు వీటిని వెంటనే అపివేసేందుకు ముఖ్యమంత్రి తగిన చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

గ్రామీణ గృహనిర్మాణ పథకాల విషయాన్ని పరిశీలిస్తే కేవలం 55 శాతం మాత్రమే పూర్తయినట్లు శ్రీ నాయుడు తెలిపారు.

పూరీ జగన్నాథస్వామి ఆలయ హుండీ ద్వారా రు. 48.61 లక్షలువసూలు

పూరి జులై 9 : ఇక్కడి శ్రీజగన్నాథ స్వామి ఆలయ హుండీ ద్వారా 1983 ఆగస్టు 23 నుండి గత జూన్ దివరివరకు భక్తులు విరాళంగా యిచ్చిన బంగారము, వెండి. ఇతర ఆభరణాలు కాకుండా రు. 48.61 లక్షలు వసూలు అయినట్లు ఆలయ పాలకవర్గం తెలియజేసింది.

ఈ మొత్తాన్ని బ్యాంకులో తెరవబడిన ఆలయ పాలకవర్గ ఖాతాలో జమ చేసినట్లు ఆ వర్గం పేర్కొన్నది

ప్రధానిపై విమర్శ

అవసరమైతే అత్యవసర పరిస్థితి విధిస్తానని ప్రధాని శ్రీ రాజీవ్ గాంధీ ప్రకటించడంతో ఆయన విజ్ఞతారాహిత్యమేమిటో తెలిసిపోయిందనీ ఆలోచనా ధోరణిలో శ్రీ రాజీవ్ శ్రీమతి ఇందిరాగాంధీకి పోలి వున్నారని శ్రీ నాయుడు వ్యాఖ్యానిస్తూ ఈ ధోరణి ఇలాగే కొనసాగితే భవిష్యత్తులో ప్రతిపక్షాలన్నీ పోరాటం జరిపవలసి వస్తుందని చెప్పారు.

చైనా ఉప ప్రధాని మాస్కో పయనం

బీజింగ్, జూలై 9 : చైనా ఉపప్రధాని యులీ ఎలిన సోవియట్ యూనియన్‌తో వాణిజ్య ఒప్పందంపై సంతకాలు చేసేందుకు నేడు మాస్కో బయలుదేరి వెళ్ళారు.

మైత్రీపూర్వక వాణిజ్య, ఆర్థిక సంబంధాల విస్తరణ, ఇతర విషయాలపై కూడా తాను చర్చించగలనని అక్కడ చైనా అధికార వార్తా సంస్థకు తెలిపారు ఈ ఉభయ దేశాల మధ్య వాణిజ్యం బాగా పెంపొందుతున్నది.

అటవీ బంజర్లపై పేదల కన్ను

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, జూలై 9: ఎర్రపల్లి మిగులు భూముల కోసం దిగువకాలం పోరాడి కొంత విజయం సాధించిన అనుభవంతో రాజకీయ పార్టీలు, పేదసాదల దృష్టి ఇప్పుడు జిల్లాలోని, ముఖ్యంగా పశ్చిమ కృష్ణ ప్రాంతంలోని అటవీ బంజరు భూములపైన, కొంత పోరాడాకులైన పడింది. కొద్ది రోజులక్రితం ప్రారంభమైన ఈ భూముల ఆక్రమణ వ్యవహారం క్రమంగా పుంజుకొంటోంది.

పేదసాదలు ఒక వైపు ఆక్రమణ ప్రారంభించి తుప్పలు, పొదలు నరికి నేలను సాగులాయకీ చేస్తుండగా, మరోవైపు అటవీశాఖ, పోలీసుశాఖ రంగంలోనికి దిగుతున్నాయి. అక్కడక్కడ అరెస్టులు హుంకరింపులపై పదిరిపెట్టడం సాగుతోంది.

సి. పి. ఐ. జిల్లా పార్టీ ఆధ్వర్యాన అన్నవరం, చిత్తిపూడి, నర్సాపురం, నారికంపాడు, రామన్నపేట ప్రాంతాల్లో భూములఆక్రమణ ప్రారంభమైంది. ఈదులగూడెంప్రాంతంలో ఆక్రమణలకు సి.పి.ఎం నాయకత్వం వహిస్తోంది, ఐలివే, జంగంగూడెం ప్రాంతాల్లో ఇందిరా కాంగ్రెస్ నాయకత్వంలో ఆక్రమణల పర్వం ప్రారంభమైన విషయం విదితమే.

క్రమంగా జిల్లాలోని ఇతర తాలూకాలకు కూడా ఉద్యమం వ్యాపింపచేస్తామని, మిగులు భూముల ఆక్రమణ కూడా చేపట్టనున్నామని పశ్చిమ కృష్ణాప్రాంతం పర్యటించిన పాత్రికేయులకు జిల్లా సి.పి.ఐ. కార్యదర్శి శ్రీ కొల్లి నాగేశ్వరరావు తెలియచేశారు.

తెలుగు మాగాణి సమారాధన పేరిట మిగులు భూముల పంపిణీ పథకాన్ని ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు ఇటీవల ప్రకటించి, చల్లపల్లి మిగులు భూముల్లో కొంత ప్రాంతాన్ని పేదలకు పంచుతూ, అది రాష్ట్రంలో మిగులు భూములు పంపిణీకి నాంది మాత్రమేనని అన్నాడు.

ఇటీవల పశ్చిమ కృష్ణాలో ఆక్రమణలు ప్రారంభమవగా తదుపరి రాష్ట్ర ప్రభుత్వం ఇంకా ఈ వ్యవహారంపై కదిలినట్లు లేదు.

పేదలకు అటవీ బంజరును చెట్టు పట్టాల కింద ఇచ్చేందుకు వీలున్నదని, అయితే ప్రభుత్వనిబంధనలకు లోబడి ఆ పథకం అమలుకావలసివున్నదని, ఈలోగా పేదలు ఆక్రమంగా ఆక్రమిస్తే సహించేది లేదని కలెక్టరు శ్రీ అగర్వాల్ ఇటీవల స్పష్టంచేసివున్నారు.

ఇలావుండగా సి. పి. ఐ. ఆధ్వర్యాన పేదలు సైనతెల్పిన ప్రాంతాల్లో ఆక్రమణలు సాగిస్తున్నారు. అయితే ఆ పేదల్లో అన్ని పార్టీలవారు ఉన్నారు. ఎవరికి వీరైనచోట అయాపార్టీలు నాయకత్వం వహిస్తున్నాయని శ్రీ నాగేశ్వరరావు తెలిపారు.

ఆక్రమణలు సాగుతున్న ప్రాంతాల్లో తుప్పలు, ముళ్ళపొదలను నరికి పేదలు నేలను చదును చేస్తున్నారు. నారికంపాడు వద్ద కొండ పోరంబోకుగా చెప్పబడుతున్న ప్రాంతంలోమాత్రం కొంత పెద్దనైజు మొక్కలుకూడా నరికివేయబడుతున్నాయి.

ఆయా ప్రాంతాల్లో కొంత భూమికి పెటిల్ మెంటు కోర్టులద్వారా పట్టాలుపొందినవారు వున్నారు. ఆ కేసుల లావాదేవీలు ఒకప్రక్క సాగుతున్నాయి.

అటవీ భూములుగా ప్రకటింపబడి వున్నప్పటికీ ఆ భూములపైన అటు ప్రభుత్వానికి ఎటువంటి ఆదాయము రావడంలేదని, కొద్దిపాటి నీటి ప్రాంతాల్లో మినహా ఎక్కడా దట్టమైన అడవులు పెరగడంలేదని సి. పి. ఐ. నాయకులు పేర్కొన్నారు. పేదలకు చెట్టు పట్టాలు ఇస్తే మొక్కలు పెంచడంతోపాటు కొంత వంట సామాన్ని కూడా పొంది వారి జీవన పరిస్థితిని మెరుగు చేసుకొనేందుకు వీలు కలుగుతుందని ఈ నాయకులు వాదిస్తున్నారు.

1960_70 ప్రాంతాల్లో రెండుతరవలు ఈ భూముల్లో ఆక్రమణలకు ప్రయత్నాలు జరిగాయి. కొందరిపై కేసులు పెట్టబడ్డాయి తరువాత ఏ కారణాలవల్ల నైతేనేమి ఆ ఉద్యమం ఆగిపోయి ఇప్పుడు తిరిగి పెద్దఎత్తున ప్రారంభమవుతోంది.

నూజివీడు తాలూకాలో సుమారు 6500 ఎకరాల అటవీ బంజర్లు వుండగా 1600 ఎకరాల భూమిపై క్లెయిమ్‌లు ఉన్నాయని సి. పి. ఐ. నాయకుడు శ్రీ వలసాని జగన్నాథరావు తెలిపాడు.

విస్సన్నపేట, తిరువూరు తాలూకాల్లో 22 వేల అటవీ బంజర్లు వుండగా సుమారు 10 వేల ఎకరాల భూమి పేదలకు ఇచ్చేందుకు అనువైనది వున్నదని మరో నాయకుడు శ్రీ ఎ. జగన్నాథాచార్యులుతెలిపాడు.

అన్నవరం వద్ద 150 మంది, చిత్తిపూడు వద్ద 325 మంది, నర్సాపురం వద్ద 170 మంది, నారికంపాడు వద్ద 100 మంది పేదలు ప్రస్తుతం ఈ ఆక్రమణ కార్యక్రమంలో నిమగ్నమై ఉన్నారు. రామన్నపేట వద్ద ఒక ఫీడ్లు లేదు సొసైటి బాలా కాలం క్రితం చెట్టుపట్టాలు పొందినా ఇటీవల కొంతకాలంగా పని చేయలేకుండా వుంది. ఇప్పుడు ఆ సొసైటి సభ్యులు తిరిగి ఆక్రమణ ఉద్యమాన్ని ప్రారంభించారు.

ఈ నెల 4వ తేదీన న్యూఢిల్లీలో సి. పి. ఐ. అఖిలభారత వ్యతిరేక కూటమి అధికారుల సంయుక్త సమావేశానికి ప్రారంభోత్సవం చేస్తున్న ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ.

"సామాజిక బాధ్యత" రాష్ట్రపతి పిలుపు

న్యూఢిల్లీ, జూలై 9: లఘుపారిశ్రామిక వేత్తలకు సమాజంపట్ల నిర్దిష్టమైన బాధ్యత వుందనీ, పేదరికం నిర్మూలించి ప్రజల మధ్య వ్యత్యాసాలను తొలగించటంలో, ప్రభుత్వం చేసే ప్రయత్నాలకు వారు సహకారం అందించిదోహదంచేయాలని రాష్ట్రపతి శ్రీ జైల్‌సింగ్ విన్నవించారు.

ఇక్కడి భారతీయ సమగ్ర ఆర్థిక అభివృద్ధి అనే విషయంపై ఒక సమావేశాన్ని రాష్ట్రపతి ప్రారంభిస్తూ భారతీయ లఘుపారిశ్రామిక వేత్తలు ప్రయోజన అనుకూల వైఖరిని పదేపదే ప్రదర్శిస్తూ వచ్చారని, దేశ అభివృద్ధి కృషిలో సాహసోపేతమైన పాత్ర నిర్వర్తించారని ప్రశంసించారు. స్వజన సంపదను పెంపొందిస్తే దేశ సంపద పెరిగి జాతీయ సమగ్ర వంటి తత్వం పెంపొందగలదని రాష్ట్రపతి అభిప్రాయపడ్డారు.

ప్రతిపక్షాల హెచ్చరిక

న్యూఢిల్లీ, జూలై 9: అత్యవసర పరిస్థితిపై ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ వెలిబుచ్చిన అభిప్రాయాల దృష్ట్యా అత్యవసర పరిస్థితిని తిరిగి విధిస్తే దాన్ని తప్పకొడ్డామని ప్రతిపక్షాలు హెచ్చరించాయి.

ఉద్యమకారులు, దోపిడీదారులకు వ్యతిరేకంగా ప్రజలను సమీకరించి అన్ని స్థాయిలలోను పోరాడుతామని ప్రతిపక్ష నాయకులు వేర్వేరు ప్రకటనలలో పేర్కొన్నారు.

శ్రీ రాజీవ్‌గాంధీ నియంతృత్వధోరణిని ప్రదర్శిస్తున్నారని లోక్‌దళ్ అధ్యక్షుడు శ్రీ చరణ్‌సింగ్ విమర్శించాడు. నియంతృత్వాన్ని స్వాతంత్ర్య ప్రియులయిన ప్రజలు నిర్వీర్యంచేస్తారన్నాడు.

ప్రధాని వ్యాఖ్యలు ఆశ్చర్యం కలుగచేస్తున్నాయని బి. జె. పి. అధ్యక్షుడు శ్రీ వాజపేయి అన్నాడు.

రు. 50 లక్షల నిత్యావసర వస్తువుల పట్టివేత

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 9: పౌరసరఫరాల శాఖ నిఘా విభాగం ఈనెల మొదటి వారంలో జరిపిన దాడులలో రు. 50 లక్షల విలువచేసే నిత్యావసరవస్తువులు పట్టుకొన్నట్లు నిఘావిభాగం డిప్యూటీ యస్పెక్టర్ జనరల్ అఫ్ పోలీసు శ్రీ వి. అప్పారావు సోమవారం ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు.

హైదరాబాద్‌లోని మెసర్స్ ఆంధ్రా ఫుడ్ ప్రోడక్ట్స్ కర్మాగారంపై నిఘా విభాగం ఈనెల 1వతేదీన ఆకస్మికదాడి జరిపి రు 12 లక్షల విలువచేసే 230 క్వింటాళ్ళ పంచదార, 128 క్వింటాళ్ళ పంచదార పొడి, 834 బస్తాల మైదా 2658 డబ్బాల వనస్పతి, 6600 లీటరుల కోకోనట్ ఆయిల్‌ను స్వాధీనం చేసుకొంది.

లైసెన్సు లేకుండా పంచదారను ఈ కర్మాగారం నిలువ ఉంచినట్లు సమాచారం అందడంతో నిఘా విభాగం ఈ దాడి జరిపింది.

ఆంధ్రప్రదేశ్ తమిళనాడు సరిహద్దులలో ఏడు లారీలలో దొంగ రవాణా చేస్తున్న 895 బస్తాల ధాన్యాన్ని నిఘా విభాగం పట్టుకొన్నది. ఈ ఏడు లారీలలో మూడు లారీలు 397 బస్తాల ధాన్యం తీసుకుపోతున్నాయి వీటిలో ఒకటి పోతున్నాయి.

చిత్తూరు జిల్లాలో ఈనెల ఒకటవ తేదీ రాత్రి ఈ వాహనాలు పోతుండగా నిఘా విభాగం వాటిని చాలదూరం వెంబడించి పట్టుకున్నారు గతంలో "మీసా" క్రింద అరెస్టుఅయిన పేరుమోసిన దొంగవ్యాపారి ఈ ధాన్యాన్ని అక్రమరవాణా చేస్తున్నట్లు తెలిసింది.

సూర్యాపేట వద్ద రైల్వే స్టేషనుల వద్ద ఆకస్మికదాడులు జరిపి తమిళనాడుకు అనధికారికంగా ఆహారధాన్యాలు రవాణా అవుతున్నట్లు నిఘా విభాగం కనుగొన్నది. బహదూర్‌పురా వద్ద ఒక పెట్రోలుబంకులో హెచ్చు ధరకు పెట్రోలు అమ్ముతున్నందుకు నిఘా విభాగం నిర్వాహకుడి మేనేజరును అరెస్టుచేసి బంకులో ఉన్న పెట్రోలు డీసెల్‌ను స్వాధీనం చేసుకున్నారు.

నిర్దోషులమని సత్వంత్ ప్రభృతుల వాదం

న్యూఢిల్లీ, జూలై 9: అదివరకటి ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి హత్యకేసులో నిందితులైన సత్వంత్‌సింగ్ కేహర్ సింగ్, బలబీర్‌సింగ్ తాము నిర్దోషులమనీ, అందుచేత తమపైఆరోపణలను గురించి విచారణ జరగాలని స్పెషల్ జడ్జి శ్రీ మహేష్‌చంద్ర కోర్టులో విన్నవించారు అంతకు ముందు ఆ ముగ్గురు నిందితులపై అన్నటి ప్రధాన మంత్రిని హత్య చేయటానికి కుట్ర పన్నారనీ అమెను హత్యగావించారనీ, ఆరోపణలు లాంఛనంగా చేయబడినవి. స్పెషల్ జడ్జి శ్రీ మహేష్ చంద్ర. యీ ఆరోపణలను పద్ధతిగా రూపొందించారు.

"ఆరోపణలు సరికావు నేను నిర్దోషిని. ఈ విషయంలో విచారణ నిర్వహించి నిజం బహిర్గతం" అని నిందితుడు సత్వంత్‌సింగ్ తరపున అతని న్యాయవాది శ్రీ పి.ఎస్. లేలి పేర్కొన్నాడు.

కేహర్ సింగ్, బలబీర్ సింగ్‌ల తరపు న్యాయవాది శ్రీ పి. పి. గ్రోవర్ కూడా తమ క్లయింట్లు నిర్దోషులనీ, వారి విషయమై విచారణ జరపాలని కోరారు.

వేసవి సెలవుల అనంతరం కేసు విచారణ విన్నే తిరిగి ప్రారంభం అయింది.

నిందితులు చేసిన నేరాలు యావజ్జీవ అయిదు శిక్షగానీ, మరణశిక్షగాని విధించవలసినవనీ కోర్టువారు గుర్తించదగిన నేరాలనీ- స్పెషల్ జడ్జి శ్రీ మహేష్ చంద్ర పేర్కొన్నారు.

న్యాయంగా విచారణ జరగాలంటే, కోర్టు గదిలోనికి, మామూలు దుస్తులలోని పోలీసు సిబ్బందిని, అధికారులను, రాజకీయ రాదనీ, కేవలం న్యాయస్థానులనూ, పత్రికా ప్రతినిధులను మాత్రమే రావివ్వాలని, సత్వంత్‌సింగ్ తరపు న్యాయవాది శ్రీ లేలి పేర్కొన్నారు.

త్వరలో మిజో సమస్యకు శాశ్వత పరిష్కారం

న్యూఢిల్లీ, జూలై 9: కేంద్రానికీ మిజో నేషనల్ ఫ్రంటికీ మధ్య శాంతి సంధానలు "కీలక దశకు" చేరాయి. మిజోరమ్‌లో 20 ఏళ్ళుగా సాగుతున్న సమస్యకు "త్వరలో" ఒక పరిష్కారం కుదరగలదని భావించబడుతున్నదని మిజో నేషనల్ ఫ్రంటు నాయకులు శ్రీ లాల్ డెంగా, విన్న సరికొత్త సంధానల అనంతరం చెప్పారు.

రక్షణమంత్రి శ్రీ పి.వి.నరసింహారావు, విదేశ వ్యవహారాల మంత్రిత్వశాఖయొక్క విధాననిర్ణాయక సంఘం అధ్యక్షులు శ్రీ జి. పార్థసారథి, ఎమ్. ఎస్. ఎస్. నాయకులతో, చర్చల జరిపారు

శ్రీ లాల్‌డెంగా మళ్ళీ శ్రీ పార్థసారథిని నేడు ఇక్కడ కలుసుకొంటారు.

సైనిక శాసనం ఎత్తివేతకు జియా షరతు

లండన్, జూలై 9: పాకిస్థాన్‌లో సైనిక శాసనం ఎత్తివేస్తే అది రాజకీయ పరిపాలన సంబంధమైన అధికారాన్ని కలిగించదని తెలిసిన మిదట వెంటనే పాకిస్థాన్ సైనిక శాసనం ఎత్తివేస్తామని అధ్యక్షుడు జనరల్ జియా ఉల్-హక్ నేడు పేర్కొన్నారని బి. బి. సి. తెలియజేస్తున్నది.

రాజమండ్రిలో మోటారు వాహనాల ఇందన కొరత

రాజమండ్రి జూలై 9: పట్టణంలో మోటారు వాహనాలు, లారీలు తీవ్రమైన ఇందనకొరతతో ఇబ్బంది పడుతున్నాయి, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ టాంకర్ డ్రైవర్ల సమ్మె కారణంగా పట్టణంలోని అన్ని పెట్రోలు బంకులలోను డీసెల్, పెట్రోలుకు విపరీతమైన కొరతఏర్పడింది.

"వై" జంక్షన్‌వద్ద గల ఒక పెట్రోలు బంకులో పెట్రోలు వుంచన్న వార్త తెలియగానే వినియోగదారులు బారులు తీరి తమ తమ వాహనాలతో ప్రధాన రహదారి మీద కూడా నిల్చునివుండటం కనపడింది. దీని వల్ల కొద్దిపేపు ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలిగింది. పొడగు ఊళ్ళనుండి వచ్చినవారు గత రెండు రోజులుగా పట్టణంలోనే వుండిపోయారు.

ఒక టాంకు లారీ డ్రైవర్‌పై ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ సూపర్‌వైజర్ చేయిచేసుకున్నందువల్ల డ్రైవరు ఆగ్రహించి టాంకు లారీలను కదలకుండా పక్కన పార్కింగ్ చేశారు.

విశాఖపట్నం నుండి ఈ టాంకర్లు రాకపోవటం వల్ల రాజమండ్రి పరిసర ప్రాంతాలలో లారీలకు తదితర మోటారు వాహనాలకు తీవ్ర ఇబ్బంది కలుగుతోంది.

పట్టణంలోని పెట్రోలు బంకులవద్ద బారులు తీరిన లారీలు అబోలు స్కూటర్లు, మోపెడ్లు ప్రజలను ఆశ్చర్యపరిచేవిధంగా పెరుగుతున్నాయి. ఈ విధంగా ఈ సమ్మె కొనసాగితే వినియోగదారులు ఇబ్బందికి గురికావలసి వస్తుంది. అయితే కంపెనీవారు బయటనుండి కాంట్రాక్టరికంగా డ్రైవర్లను తీసుకువచ్చి టాంకర్లను నడిపుతున్నారు.

దీనివల్లనైనా కొంత ఈ కొరత నివారింపబడుతోందని ఆశిస్తున్నారు.

లారీ ఢీకొని లూనాపై వ్యక్తి మృతి

రాజమండ్రి జూలై 9: పట్టణంలోని "వై" జంక్షన్ వద్ద కొద్ది రోజుల వ్యవధిలోనే ప్రమాదాలు జరగటం స్థానికులను ఆందోళన పడుతోంది

"వై" జంక్షన్ వద్ద గల సబ్-కలెక్టర్ బంగాళా వద్ద "లూనా" మోపెడ్‌పై వెళుతున్న శ్రీ కంకిపాటివిన్ శాస్త్రి (40) లారీ ప్రమాదంలో దుర్మరణం పాలయ్యాడు.

లారీ డ్రైవరు పోలీసులకు లొంగిపోయాడు పట్టణ సర్కిల్ ఇన్‌స్పెక్టరు శ్రీ ఎ.ఆర్. ఖాన్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ ఎస్.ఐ. శ్రీ ఆర్. జగేశ్వరరావు కేసు దర్యాప్తు చేస్తున్నారు

హితకారిణి సమాజం నూతన కార్యవర్గం

స్థానిక "హితకారిణి సమాజం" సర్వసభ్య సమావేశం శ్రీ మేదూరి సత్యనారాయణ అధ్యక్షతన జరిగింది.

శ్రీ జి. వి. నారాయణరావు, శ్రీ వాసిరెడ్డి ప్రభాకరరావు, శ్రీ కె. సత్యనారాయణ, శ్రీ బి. వరప్రసాదరావు కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైనారు.

విజయనగరం సహకార బ్యాంకు కార్యదర్శి మోసాలు

విజయనగరం, జూలై 9: ఇటీవల ఇవ్వబడ జరిగిన విజయనగరం కో ఆపరేటివ్ (అర్బన్) బ్యాంకు మహా జనసభలో ఆసక్తికరమైన విషయాలు వెలుగులోనికి వచ్చాయి

గతంలో సుమారు రూ 5. వేలు/- నికర నష్టాన్ని పొందిన బ్యాంకు రాష్ట్రంలోనే అత్యున్నత స్థానంలో వుందని, బ్యాంకు కార్యదర్శి శ్రీ వి. జె. విజయకుమార్ అటు సభ్యులను మధ్య పెట్టడమే కాకుండా, ఇటు సహకార శాఖ మంత్రికి తప్పుడు సమాచారం అందించారని, తన స్వప్రయోజనం కోసం బ్యాంకు ఆవరణలో అడిటరుకు వసతిని సమకూర్చేశారని, ఓటర్ల జాబితాను తన యిష్టానుసారం మారుస్తున్నారని, దట్టపిడుద్దంగా బ్యాంకు లాకర్లను ఇతరుల అదీనంలో వుంచారని, కత్తి బంగారంపై దుకాణాలిచ్చేవారిని, బ్యాంకులో యిచ్చిన రూ. 20 డ్రాప్తును రూ 5. వేలకు మార్పిడం జరిగిందని, కార్యదర్శిలో సహా కొందరు డైరెక్టర్లు పలు ప్రాంతాలకు రైళ్లలో రెండవ తరగతిలో ప్రయాణించి మొదటి తరగతి ఛార్జీలు అక్రమంగా వసూలు చేశారని, పలుపుడు సభ్యులు బాహాటంగా ఆరోపించారు.

కార్యదర్శి వాటివి మోసంగా అంగీకరించారు సరకు అధ్యక్షత వహించిన పెర్సన్-ఇన్-చార్జ్ జిల్లా కో ఆపరేటివ్ అధికారి శ్రీ ఎస్ సత్యనారాయణ బ్యాంకులో జరిగిన అవకతవకలకు కార్యదర్శిలో సహా బాధ్యులయిన వారందరిపై తగు చర్యలు తీసుకొనబడుతుందని సభ్యులకు హామీ ఇచ్చారు

పమ్మట సభ్యులు పరిపాలనా వివేదికలను ఆమోదించారు.

అప్పులు వి మి త్తము వచ్చిన దరఖాస్తులపై నిపార్శ్వచేసే అధికారాన్ని కార్యదర్శి పరిధిసుండి తొలగించారు. అద్దే

(మిగతా 8వ కాలంలో)

కర్ణాటకలో రైల్‌రోకో ఉద్యమం: 3వేలమంది అరెస్టు

బెంగుళూరు, జూలై 9: రాష్ట్రం పట్ల కేంద్రంసవతితల్లి వైఖరిచూపుతున్నందుకు నిరసనగా రైల్‌రోకో ఆందోళనలని దాగంగా కర్ణాటకలోని వివిధ ప్రాంతాలలో రైళ్ళ రాకపోకలకు అటంకం కలిగింది. పోస్టు ఆఫీసులముందు పికెటింగ్ చేసి దాదాపు మూడువేలమంది మార్క్సిస్టు, సి. ఐ. టి. యు కార్యకర్తలు అరెస్టు అయారు

వివిధ ప్రాంతాలలో 6 రైలుబండ్లు నిలిచిపోయాయి.

పదివేలమంది పార్టీ కార్యకర్తలను నిర్బంధంలోకి తీసుకున్నారని మార్క్సిస్టు నాయకుడు శ్రీ సూర్యనారాయణరావు పేర్కొన్నాడు

రైలు ప్రమాదంలో 15మంది మృతి

సెయింట్-పియిరి-డు-వేరే ప్రాంతం జూలై 9: 160 కి.మీ వేగంతో వెళ్తున్న ఎక్స్‌ప్రెసు రైలు పట్టాలు తప్పి ఒక ట్రాక్టరును ఢీకొని ఒక యింటిలోనికి దూసుకుపోయింది. ఈ ప్రమాదంలో 15 మంది మృతిచెందారు 40మంది గాయపడ్డారు ఎక్స్‌ప్రెసు రైలు అయిదు బోగీలు పట్టాలు తప్పాయి ఒక బోగీ ఒక యింటిలోకి దూసుకుపోయింది.

బొంబాయి రిజర్వు బ్యాంకు నుండి రు. 7.72 లక్షలు చోరీ

బొంబాయి, జూలై 9: సెంట్రల్ రైల్వే సిబ్బందికి జీతం చెల్లించడానికి ఉంచిన రు. 7.72 లక్షలుగల నగదు నంచి రిజర్వు బ్యాంకు భవనంనుండి విన్న పాయంత్రం అపహరించబడింది.

వెంటనే భవనం క్రింద అంతస్తును మూసివేశారు. ఆ అవరణలో ఉన్న అందరిని సోదాచేశారు. అయితే నంచికాని డబ్బుకాని దొరకలేదు అని పోలీసులు పేర్కొన్నారు.

ఆగస్టు 20న అకాలీదళ్ తదుపరి కార్యక్రమం ప్రకటన

అనందపూర్ సాహెబ్ (పంజాబ్) జూలై 9: తమ కోర్కెలపై పత్తిడి తేవడానికి తమ తదుపరి కార్యక్రమాన్ని ఆగస్టు 20 న ప్రకటిస్తామని పంథ్ హరిచంద్ లోంగోవాల్ అధ్యక్షులోగల అకాలీదళ్ ప్రకటించింది

పార్టీ సదస్సుజరిగిన తదుపరి పత్రికా విలేఖరుల సమావేశంలో సంత్ లోంగోవాల్ ఈ ప్రకటన చేశారు

అదనపు కార్యక్రమాన్ని రూపొందించడానికి అయిదుగురు సభ్యుల ఉన్నత స్థాయి సంఘాన్ని నియమించినట్లు సంత్ లోంగోవాల్ పేర్కొన్నారు

ఖమ్మం, కోదాడ రోడ్డును జాతీయరహదారిగామార్చాలి

ఆళ్ళాపాడు పేట, జూలై 9: ఖమ్మం నుండి కోదాడు వరకు గల రోడ్డును అ రోడ్డుమీద ప్రయాణిస్తున్న ప్రజల దృష్ట్యా జాతీయ రహదారిగా మార్చాలని పంచాయితీల తరఫున జిల్లా ప్రజలు చేపడుతున్న విజ్ఞప్తులు గాలిలో కలసిపోతున్నాయి.

దక్షిణ భారతదేశం నుంచి ఉత్తరభారత దేశంపైపుపోయే అన్ని లారీలు ఖమ్మం కోదాడు రోడ్డు మీద పోతున్నాయి. ఖమ్మం హైదరాబాదు విజయవాడ జాతీయ రహదారులను కలుపుతూ 40 కి. మీ

పొడవున్న ఈ రోడ్డు వెడల్పు తక్కువ కావటంవల్ల ఎక్కువగా ప్రమాదాలుజరిగే అవకాశంవుంది రోజుకు సుమారు 400 లారీలు ప్రయాణించే ఈ రోడ్డుకు గత 10 సంవత్సరాల నుంచి ఎలాంటి మరమత్తులు లేక శిథిలావస్థకు చేరుకుంది

కోదాడకు ఎనిమిది కిలోమీటర్ల దూరంలో పిఠాం నవాబుల కాలంలో నిర్మించిన ఒక చిన్నవంతెన కూలిపోయే దశలో వుంది. ఈ వంతెన పునర్నిర్మాణం కోసం అయిదుసంవత్సరాలకోసం టైవర్డస్ రోడ్డు వేశారు ఈ అయిదుసంవత్సరాలలో ఈ రోడ్డుపై కనీసం 15లక్షల మరమ్మతులుచేసి దాదాపు 30వేల రూపాయలను వైగా వ్యయంచేసినట్లు అంచనా.

ఈ మొత్తానికి మరికొంచెం కలిపితే వంతెననిర్మాణం పూర్తవుతుందనీ పలుపుడు పేర్కొన్నారు ఏమనంపల్లి దగ్గరవున్న మరో వంతెనకూడా శిథిలావస్థలో వుంది వాహనాల రాకపోకలకు అటంకాయంగా వుంది. నేలకొండపల్లి వద్దనున్న మర్లకొండవాగు వంతెన. గోకినేపల్లి వంతెన నలుకూడా వాహనాల రాకపోకలకు అటంకం కలిగిస్తున్నాయి రెండు జాతీయ రహదారులను కలిపే ఖమ్మం కోదాడ రోడ్డు ప్రాముఖ్యతను గుర్తించి దానికి జాతీయ రహదారిగా గుర్తించి నిష్ట్రంగంగా మరమ్మతులుచేపట్టి వాహనాల రవాణాకు సౌకర్యాలు కలిగించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. (క)

మండపేటలో చేతి వృత్తుల వారికి బుణాలు

కాకినాడ, జూలై 9: మండపేటలో ఈ నెల 3వ తేదీ జరిగిన కార్యక్రమంలో 42 మంది చేతివృత్తుల వారికి 1 లక్ష 11 వేల రూపాయల బుణాలను సహకార శాఖమంత్రి శ్రీ పై. రామకృష్ణుడు పంపిణీ చేశాడు.

ఈ బుణాలను స్టేట్ బ్యాంక్ అఫ్ ఇండియా మంజూరు చేసింది.

ఈ సందర్భంగా మంత్రి ప్రసంగిస్తూ, ప్రతిగ్రామం లేదా పట్టణంలో కనీసం ఒక సంక్షేమ కార్యక్రమమైనా అమలు జరపాలని మంత్రి అన్నాడు

మండపేట ఆంధ్రాబ్యాంకు మంజూరు చేసిన 50 వేల రూపాయలను 20 మంది చేతి వృత్తులవారికి ఎక్సైజ్ శాఖమంత్రి శ్రీ ముద్రగడ పద్మనాభం పంపిణీచేశాడు.

రాష్ట్రంలో ఇదివరకు ఏ ప్రభుత్వము అమలు చేయని రీతిలో సంక్షేమ కార్యక్రమాలను తెలుగు దేశం ప్రభుత్వం అమలు చేస్తోందని శ్రీ పద్మనాభం పేర్కొన్నాడు. కల్లుగీత పనివారి సంక్షేమానికి కృషి చేస్తామని మంత్రి హామీయిచ్చారు.

మండపేట సెంట్రల్ బ్యాంకు మంజూరు చేసిన 1 లక్ష 60వేలరూపాయలను 70 మంది చేతి వృత్తుల వారికి మున్సిపల్ పాలనా శాఖమంత్రి శ్రీ కళా వెంకటరావు పంపిణీ చేశారు.

అంతకు ముందు మండపేటలో మున్సిపల్ కాంప్లెక్స్ 19వ యూనిట్‌కు శ్రీ కళా వెంకటరావు ప్రారంభోత్సవం చేశాడు.

గొంతి మున్సిపల్ ప్రాథమిక పాఠశాల భవనానికి శ్రీ రామకృష్ణుడు ప్రారంభోత్సవం చేశారు.

బాలత్రిపురసుందరి మున్సిపల్ ప్రాథమిక పాఠశాల భవనానికి శ్రీ ముద్రగడ పద్మనాభం ప్రారంభోత్సవం చేశారు.

మున్సిపల్ చైర్మన్ శ్రీ వేగుల వీర్రాజు స్వాగతం పలికారు

జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ బొడ్డు భాస్కరరావు ప్రభృతులు కార్యక్రమాలకు హాజరయ్యారు.

35 వేల రూపాయలు ఎక్స్‌గ్రేషియా

దుమ్ములపేటకు చెందిన 7గురు జాలరు 1984 ఆగస్టు 14న చేపల వేటకు వెళ్ళి దుర్మరణం చెందారు మృతుల కుటుంబాలకు 5వేల రూపాయల చొప్పున మొత్తం 35 వేల రూపాయలను తక్షణంగా జిల్లా కలెక్టరు ఎక్స్‌గ్రేషియా మంజూరు చేశారు.

మైలిపల్లి నాగరాజు దారి భీమసత్యం, చాగంటి తమిళయ్య మైలిపల్లి రామయ్య, తిమ్మపల్లి బంధయ్య ఉమ్మిడి సత్యయ్య, గంగల వెంకటేశ్వర్లు చేపలవేటకు వెళ్ళి మరణించారు

పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు అమ్మకం

కాకినాడ సూపర్‌బజార్ 6 నుండి 10వ తరగతి వరకు 10 లక్షల 27 వేల రూపాయలకు పైగా విలువగల పాఠ్య పుస్తకాలను, నోటు పుస్తకాలను విక్రయించింది

సూపర్‌బజార్ ఒక రిటైల్ డిపోల ద్వారా, కాకినాడలోని సహకార సంస్థల ద్వారా పెద్దాపురం రెవన్యూ జిల్లాల ద్వారా పుస్తకాలను విక్రయించింది. మొత్తం రు 1647000ల విలువైన పుస్తకాల స్టాకును ఇప్పటికే స్వీకరించాయి.

సూపర్‌బజార్ సంచార యూనిట్ ద్వారా కూడా పాఠశాలల్లో పాఠ్య పుస్తకాలు విక్రయిస్తున్నట్లు మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ జి. బి రాజేంద్రప్రసాద్ చెప్పాడు

7304 కుటుంబనియంత్రణ ఆపరేషన్లు

1985 ఏప్రిల్-జూన్ మధ్య కాలంలో జిల్లా విద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో 7304 కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్సలు జరిగాయి. అనుకున్న లక్ష్యంలో 90శాతం సాధించారు 2968 మంది స్త్రీలకు లూపులు అమర్చారు 309000 కండోమ్‌లు పంపిణీ చేశారు

కోరంగి కాల్వపై బ్రిడ్జికి శంకుస్థాపన

దిండిలుపు సూర్యారావుపేట మధ్య కోరంగి కాల్వపై వంతెన నిర్మాణానికి జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ బొడ్డు భాస్కరరావు శంకుస్థాపన చేశారు

ఈ కార్యక్రమానికి మంత్రులు శ్రీ ముద్రగడ పద్మనాభం శ్రీ కళా వెంకటరావు శ్రీ వి రామకృష్ణుడు శాసన సభ్యులు శ్రీ పిలూరి నారాయణరావు, శ్రీ టి సత్యలింగ నాయకర్ శ్రీ పలగాని రామారావు మున్సిపల్ చైర్మన్ శ్రీ త్యోటుల సీతారామమూర్తి ప్రభృతులు హాజరయ్యారు

మున్సిపల్ మహిళా సంక్షేమ కేంద్రం

కాకినాడ పిఠాపురంలో మున్సిపల్ మహిళా సంక్షేమ కేంద్రానికి ఎక్సైజ్ శాఖమంత్రి శ్రీ ముద్రగడ పద్మనాభం ప్రారంభోత్సవం చేశారు

దీని నిర్మాణానికి 94 వేల రూపాయలు ఖర్చయింది

ప్రభుత్వం శ్రీ కోసం ప్రత్యేకనిధులు సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్న దనీ ప్రభుత్వం కల్పించే సౌకర్యాలను ఉపయోగించు కోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

అంతకుముందు జగన్నాయకపూర్‌లో ప్రాథమికోన్నత పాఠశాల భవనానికి మంత్రి శ్రీ రామకృష్ణుడు ప్రారంభోత్సవం చేశారు.

770 కిలోల గంజాయి పట్టివేత

కాకినాడ ఎక్సైజ్ అధికారులు రామవరం గ్రామంలోని ఒక ఇంటిపై దాడి చేసి 770 కిలోగ్రాముల గంజాయిని పట్టుకున్నారు.

ఎక్సయిజ్ డిప్యూటీ కమిషనర్ శ్రీ కె.ఎస్ లోపే ఆదేశాలపై ఎక్సయిజ్ స్క్వాడ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ కె.ఎస్.ఎన్. రెడ్డి తన సిబ్బందితో వెళ్ళి దాడి చేశారు ఎవరినీ అరెస్టు చేయలేదు. దర్యాప్తు జరుగుత

మున్సిపల్ అధ్యక్షుల ఎన్నికల పద్ధతిలో మార్పులను గురించి పరిశీలన

కాకినాడ, జులై 9 : రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న పరిస్థితుల దృష్ట్యా మున్సిపల్ అధ్యక్షుల ఎన్నికలు ప్రత్యక్షంగా నిర్వహించాలా లేక పరోక్షంగా నిర్వహించాలా అనే విషయాన్ని మున్సిపల్ శాసనాలకు సవరణలు ఆలోచించేందుకు ప్రభుత్వం ఏర్పాటుచేసిన ఉపసంఘం పరిశీలిస్తుందని రాష్ట్రపురపాలక శాఖ మంత్రి శ్రీ కమిడి కళా వెంకటరావు తెలియజేశారు. కాకినాడ మున్సిపాలిటీ శ్రీనగర్ బాలికల ఉన్నత పాఠశాల అదనపువసతికి ప్రారంభోత్సవం చేస్తూ ఆయన ఈ వివరాలు చెప్పారు. ఈ సందర్భంలో ఆయన మున్సిపల్ అధ్యక్షులు శ్రీ త్యోతుల సీతారామమూర్తి, స్థానిక శాసనసభ్యులు శ్రీ ముత్తా గోపాలకృష్ణ కృషిని ప్రశంసించారు

కొన్ని మున్సిపాలిటీలలో కౌన్సిలర్లు కొనిపేయబడుతున్నారని, వారు అధ్యక్షులపై వత్తిడి తెస్తుంటారని, ఇదంతా నగరాభివృద్ధికి పనికిరాదని మంత్రి అన్నారు. మున్సిపాలిటీలకు న్యాయసమ్మతమైన ఆదాయం రావడానికి మూడేళ్ళ కొకసారి ఆస్తిపన్నును మదింపు చేస్తుండాలని, అభివృద్ధి పనులకు అది పెద్దవనరని బాటే దురదృష్టవశాత్తు కోర్టు లావాదేవీల వల్ల 5-10 సంవత్సరాల కొకసారి పన్నుల రివిజన్ జరుగుతున్నదని, ఆయన అన్నారు.

నీటి సరఫరా పథకాలకు ప్రపంచ బ్యాంకు ఋణం ఇచ్చే పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం తప్పక ఉపయోగించుకొనగోరుతున్నదని అందు 50 శాతం సహాయంగా లభిస్తుందని మంత్రి అన్నారు.

మహిళా సంక్షేమానికి 5 శాతం బడ్జెట్ కేటాయింపులో విడులను చక్కగా ఉపయోగించుకుంటున్నందుకు మంత్రి కాకినాడ మున్సిపాలిటీని ప్రశంసించారు ఇతర మున్సిపాలిటీలు కూడా అలాగే చేయాలని, ఈ విషయమై ఒక సర్క్యులర్‌ను కూడా పంపగలమని అన్నారు.

రెండున్నర కోట్ల నీటి సరఫరా పథకానికి, మున్సిపల్ నిధులలోంచి పెట్టుబడి పెట్టబడిన దు. 8 లక్షలను, ప్రభుత్వం ఇవ్వాలని శ్రీ త్యోతుల సీతారామమూర్తి చేసిన సూచన విషయంలో సహకరించగలమని మంత్రి అన్నారు. ఫ్యాక్టరీల వల్ల జనాభా పెరుగుదల దృష్ట్యా మంత్రి ఈ నగరానికి మరొక నీటి సరఫరా పథకం వాగ్దానం చేశారు.

నీటి సరఫరా, మురుగు పారుదలకు ప్రభుత్వం సమంగా అందజేయాలని, కాకినాడ, అగ్రహారం మధ్య సాల్ట్‌కిడ్ వద్ద రెండవ బ్రిడ్జి నిర్మాణం విషయంలో పరవళిని వినియోగించవలసిందిగా శ్రీ సీతారామమూర్తి తమ స్వాగతోపన్యాసంలో చెప్పారు. బడ్జెటులో విద్యకు కేటాయించబడిన దానిలో ఏటా 10, 12 లక్షల భవనాల నిర్మాణానికి, నిర్వహణకు వినియోగించబడుతున్నదని ఆయన అన్నారు.

తెలుగుదేశం ప్రభుత్వం విద్య, మహిళా సంక్షేమం పట్ల ఎక్కువ శ్రద్ధ వహిస్తున్నందుకు ఆయన ప్రశంసించారు. మున్సిపల్ పాఠశాలలకు ఒక ఉర్దూ లెక్చరర్ నెలకొల్పాలని మున్సిపాలిటీ నిర్ణయించిందని, ఇట్టివారిలో ఇదే మొదటిదని అంటూ దీనికి ప్రభుత్వం గ్రాంటు లివ్వాలని ఆయన కోరారు.

ఎక్సయిజ్ మంత్రి శ్రీ ముద్రగడ పద్మనాభం ప్రసంగిస్తూ సాల్ట్ క్రీక్‌వద్ద రెండవ బ్రిడ్జి నిర్మాణానికి ప్రభుత్వ సాయం చేస్తుందని, కాకినాడలో స్టేడియంకు ముఖ్యమంత్రిచే శంకుస్థాపన చేయించడానికి ప్రయత్నిస్తున్నామని అన్నారు. సహకార శాఖ మంత్రి శ్రీ యనమల రామకృష్ణుడు ప్రసంగిస్తూ ప్రభుత్వం రాష్ట్రంలో పెద్ద పథకాలు చేపడుతున్నదని, కాకినాడ మున్సిపాలిటీ నీటి సరఫరా పథకం అందులో ఒక్కటని రాష్ట్రంలో 15 ప్రదేశాలు మరికివాటిలాగా గుర్తించబడ్డాయని, అందులోనగరంవాడలకు వసతులు కల్పించబడ్డాయని చెప్పారు. రాష్ట్రంలో 110 మున్సిపాలిటీ లున్నాయని. అందులో కొన్ని జీతాలు చెల్లించేస్థితిలోను కూడా లేవని, ముఖ్యంగా 2వ 3వ గ్రేడు మున్సిపాలిటీలు చెల్లించలేక పోతున్నాయని, పన్ను పన్ను ఇతర పన్నులు పెంచే అధికారం వారికి ఉంది కనుక మున్సిపాలిటీలు తమ పనులు పెంచుకోవాలని శ్రీ రామకృష్ణుడన్నాడు.

అంతకు ముందు మున్సిపల్ కమీషనర్ శ్రీ డి. వెంకటేశ్వర్లు స్వాగతం చెప్పారు మున్సిపల్ ఇంజనీరు శ్రీ ఎం. వెంకటేశ్వరరావు నివేదిక చదివారు. స్థానిక ఎం, ఎల్. ఏ. శ్రీ ముద్దు గోపాలకృష్ణ అధ్యక్షత వహిస్తూ త్వరలో తలి అన్ని విధాలా పెరుగుతున్న కాకినాడకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్థికసహాయం చేయడం చాలా అవసరం అన్నారు. ఎం. ఎల్. ఏ శ్రీ టి. సత్యలింగనాయకర్ కౌన్సిలర్ శ్రీ పనకాల సోమరాజు, కూడా ప్రసంగించారు. జిల్లాపరిషత్ చైర్మన్ శ్రీ బొడ్డు భాస్కర రామారావు ప్రధాన అతిథిగా ఉన్నారు

మంత్రి శ్రీ ముద్రగడ పద్మనాభం అంతకుముందు ప్రకాశ్ పుర్ లో రు. 93 700 లతో నిర్మింపబడిన మహిళా సంక్షేమ భవనానికి శంకుస్థాపన చేశారు.

అగ్రహారం వద్ద పరదేశంపేటలో రు. 2 లక్షల 54 వేలతో నిర్మింపబడిన అప్పర్ ప్రైమరీ పాఠశాల అదనపు వసతికి ప్రారంభోత్సవం చేశారు. (క)



విదేశీ వ్యవహారాలశాఖ సహాయమంత్రి శ్రీ సల్మాన్ ఖుర్షీద్ అహ్మద్, పాకిస్తాన్ విదేశాంగమంత్రి శ్రీ యూసుఫ్ ఖాన్ ఈ 4న న్యూఢిల్లీలో భారత-పాక్ సమిష్టి సంయుక్త సమావేశం మినిట్స్‌పై సంతకాలు చేస్తున్న దృశ్యం.

బోరివంకలో రక్షిత నీటి పథకం మంత్రిచే ప్రారంభం

శ్రీకాకుళం జులై 9: 48 లక్షలరూపాయల ఖర్చుతో చేపట్టిన ఉద్దానం రక్షిత మంచినీటి సరఫరా పథకానికి, శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం సమితికి చెందిన బోరివంక గ్రామంలో, ఈ 6న పంచాయతీరాజ్ శాఖామంత్రి శ్రీ కరణం రామచంద్రరావు ప్రారంభోత్సవం చేశారు.

ఈ పథకం మూలంగా ఉద్దానంలో వున్న 32 గ్రామాలలోని 27 వేల మంది లబ్ధిపొందుతారని మంత్రి తెలియజేశారు. గతంలో పైగ్రామాల్లో మంచినీటికి తీవ్ర ఎద్దడి ఉండేదని ఆయన వివరించాడు రక్షిత నీటి సరఫరా పథకం క్రింద ఈ జిల్లాలో 125 పనులు కొనసాగుతున్నాయని, మంచినీటి సమస్యను తీర్చేందుకు 368 బోర్‌బావులను త్రవ్వినట్లు ఆయన పేర్కొన్నాడు.

జిల్లాలోని గ్రామాల అన్నిసమస్యలు 1984-85లో తీర్చబడతాయని మంత్రి తెలిపారు

జిల్లాపరిషత్ అధ్యక్షుడు శ్రీ బగ్గు లక్ష్మణరావు అధ్యక్షత వహించారు. శ్రీయుతులు ఎం. కృష్ణారావు, టి. శ్యామసుందర్ శివాజీ, ఎం. భాస్కరరావు జె. ఆర్. ఆనంద్, ఇతర అధికార అనధికారులు పాల్గొన్నారు

పినంతరం మంత్రి కాశీబుగ్గలోని మర్రిపాడు గ్రామంలో పాఠశాల భవనానికి ప్రారంభోత్సవం చేశారు జిల్లాలో 600 పాఠశాల భవనాల నిర్మాణాన్ని చేపట్టినట్లు మంత్రి తెలియజేశారు. వాటిలో 450 భవనాలు తయారయ్యాయని మంత్రి పేర్కొన్నారు. ఎం. పి. శ్రీ అప్పయ్య దొర అధ్యక్షత వహించారు. (క)

పెదఇర్లపాడులో 46 ఇళ్ళు దగ్ధం

కనిగిరి, జులై 9 : ప్రకాశం జిల్లా కనిగిరికి 20 మైళ్ళ దూరంలోగల పెద ఇర్లపాడు గ్రామంలో జరిగిన అగ్ని ప్రమాదంలో 46 ఇండ్లు తగలబడగా, దు 3 లక్షలపైగా ఆస్తినష్టం జరిగింది.

కనిగిరి పైర్ ఆఫీసరు శ్రీ పి. వెంకటేశ్వర్లు తన స్క్వాడులో పెళ్ళి మండలను అదుపులోనికి తెచ్చారు

కనిగిరి సమితి అధ్యక్షులు శ్రీ ఇరిగిచేవి తిరుపతియాదు ప్రమాద స్థలాన్ని సందర్శించి బాధితులకు తాత్కాలిక లోన వసతి ఏర్పాటు చేశారు.

కనిగిరి సర్కిల్ ఇనస్పెక్టరు శ్రీ ఎస్. పేరయ్య ప్రమాద స్థలాన్ని సందర్శించాడు. (వి)

జంబో సరకుల కంట్రోల్ విభాగం లభ్యం

లండన్, జులై 9 : నేడు. మరమనిషి అమర్చబడిన జలాంతర్గామి 6700 అడుగుల లోతున సముద్రగర్భంనుంచి, రెండు టారాలక్రింద మునిగియున్న ఏర్ ఇండియా జంబోజెట్ విమానపు సరకుల కంట్రోల్ విభాగాన్ని వెలికితీసింది. ఈ చర్యవలన అంటే లోతునపడివున్న బ్లాక్ బాక్స్‌లను-ఫ్లయిట్ టేపు రికార్డర్ మరియు "వాయిస్ రికార్డర్‌లను- వెలికితీయగల తన సామర్థ్యమును నిరూపించుకున్నది

ఇంతవరకు అంతలోతున సముద్రంలో నుంచి, ఏ వస్తువు వెలికి తీయబడలేదని చెబుతున్నారు. ఈ అన్వేషణ కార్యకలాపాలలో ప్రమేయం కల్గివున్న అధికారి ఒకరు ఫ్లయిట్ రికార్డర్‌ను, వాయిస్ రికార్డర్‌ను చేజిక్కించుకొనే అవకాశం ఎంతో మెరుగుగా వుందని అవి లభించే అవకాశాలు 90 శాతం మేరకు వున్నవని తెలిపాడు.

సముద్ర జలంలోపల పనిచేసే మరమనిషి (రోబోట్)కి "స్కాట్‌రాబ్" అనిపేరు పెట్టారు. ఫ్రెంచి ప్రత్యేకనౌక "లియాన్ థెవినిన్" నుంచి స్కాట్‌రాబ్‌ను సరుకుల కంట్రోల్ విభాగాన్ని వైకి తీయటానికి. సముద్ర గర్భం చేరే రీతిగా దింపారు. ఆ విభాగం, రికార్డర్‌లకన్న చిన్నదే అయినా నేటి చర్య వలన రికార్డర్‌లను కూడా వెలికితీసే సామర్థ్యం దానికి వుంది. అని బుజువు అయింది.

సముద్రలో పడిపోయిన వస్తువులను గాలింపచేయటంలో నిపుణులు బర్లాండ్ తీరానికి సుమారు200కిలో మీటర్‌లు అవల సముద్ర గర్భంలోనుంచి సంకేతాలను ఇంకా పంపిస్తూనే వున్న రెండు బాక్ బాక్స్‌లను సమీపించే సన్నాహంలో వున్నారు.

అయితే, బ్లాక్ బాక్స్‌ల చిత్రాలను "స్కాట్‌రాబ్" తీసుకొన లేకపోయింది. అంటే రికార్డర్‌లు విమానపు తుదిభాగంలోనే ఇంకా వున్నవా లేదా అన్న విషయం గానీ. అవి మామూలు స్థితిలో ధ్వంసం అయినవా, లేక ఏ భాగానికి ఆ భాగం విడిపోయి వున్నవా అనే విషయంగానీ వారికి ఇంకా అంతుపట్టలేదని అర్థం.

ఈ అన్వేషణ కార్యక్రమం నిర్విరామంగా ప్రతి రోజూ 24 గంటలూ సాగుతున్నది. ఎందుకంటే మరో రెండు వారాలలో రికార్డుల నుంచి సంకేతాలు ఆగిపోతాయి. కోట్లాది పౌనులు ఖర్చయే ఈ కార్యక్రమాలు ఇక్కడి భారత హైకమీషనర్‌లోని నౌకా వ్యవహారాల ఉప సలహాదారు శ్రీ ఎస్. ఎస్. కులకర్ణి నాయకత్వంలో, కార్క్‌లోని అన్వేషణ కంట్రోలు కేంద్రం నుంచి నిర్వహించబడుతున్నవి.

కాకినాడ ఎరువుల ఫ్యాక్టరీ- సుప్రీంకోర్టు నోటీసులు

న్యూఢిల్లీ, జులై 9 : కాకినాడలో రసాయనాలు, ఎరువుల కర్మాగారాలను ఏర్పాటు చేయటం వలన విపరీతంగా జాతావరణ కాలుష్యం జల కాలుష్యం ఏర్పడతాయనే దృష్ట్యా అక్కడి ఆ కర్మాగారాలను నెలకొల్పరాదని అభ్యర్థిస్తూ దాఖలు చేయబడిన ఒక పిటిషన్‌ను పునస్కరించుకొని సుప్రీంకోర్టు నేడు, కేంద్ర ప్రభుత్వంకూ, ఆంధ్రప్రదేశ్‌కూ, తదితరులకు నోటీసులు జారీ చేసింది.

ఆ కర్మాగారాల గురించి అది వారాలలోగా ఒక వివేదికను సమర్పించవలసిందని, జలకాలుష్య నిరోధ వ్యవహారాల కేంద్ర బోర్డు కూడ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాలుష్య కంట్రోలు బోర్డుకు సుప్రీంకోర్టు దివిజన్ బెంచి ఆదేశించింది. ఈ ధర్మాసనం లేక దివిజన్ బెంచిలో. న్యాయమూర్తి శ్రీ ఓ.చిన్నప్పరెడ్డి, న్యాయమూర్తి శ్రీ వి. బలీమ్ వున్నారు.

నాగార్జున ఎరువులు రసాయనాలు లిమిటెడ్‌కు గోదావరి కెమికల్స్ అండ్ పెట్రోలైజర్స్ లిమిటెడ్‌కు జలకాలుష్య నిరోధ కేంద్ర బోర్డు నెయ్యిన్‌కూ కోర్టు వారు నోటీసులను కూడా జారీ చేశారు. (క)

ఆళ్ళ రాఘవయ్యకు సన్మానం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

గుంటూరు, జులై 9 : కేంద్ర ప్రభుత్వ వయోజన విద్యా డైరక్టరేట్ నిర్వహించిన గ్రంథరచన పోటీలో జాతీయ అవార్డుపొందిన మంగళగిరి గ్రామాంచి లైబ్రేరియన్ శ్రీ ఆళ్ళ రాఘవయ్యను జిల్లా గ్రంథాలయసంస్థ ఉద్యోగుల సంఘంవారు సన్మానించారు. స్థానిక జిల్లా గ్రంథాలయంలో జరిగిన సన్మాన సభకు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య అధ్యక్షత వహించారు.

అవార్డుపొందిన "సారస్వతి" గ్రంథంలోని అంశాలు ఆలోచనాత్మకంగా, ఆకర్షణీయంగా ఉన్నాయని శ్రీ గోపాలకృష్ణయ్య ప్రశంసించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ శ్రీ మొవ్వ ఉమామహేశ్వరరావు. శ్రీ రాఘవయ్యను సన్మానించారు. జాతీయ బహుమతి గ్రహీత తమ సంస్థ ఉద్యోగి కావడం ముదావహమైన విషయమన్నారు.

శ్రీ రాఘవయ్య కృషిని కొనియాడుతూ సంస్కృత కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ యేలూరిపాటి అనంతరామయ్య, కుమారి ఎన్ మంగాదేవి, డా॥ పిలగా వెంకటప్పయ్య, శ్రీ బి. వి. నరసింహారావు, శ్రీ త్రిపురనేని అప్పయ్యగుప్త, శ్రీ దేవదాస్ తదితరులు ప్రసంగించారు.

జిల్లా నలుమూలలనుండి వచ్చిన పలువురు గ్రంథాలయోద్యోగులు శ్రీ రాఘవయ్యను పుష్పమాలాలంకృతులను చేసి, సూరత వస్త్రాలను బహూకరించారు.సన్మానికుడు శ్రీ రాఘవయ్య ఉచితరీతిన సమాధానం చెప్పారు.

తొలుత గ్రంథాలయసంస్థ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు శ్రీ కొడాలి శేషన్నారాయణ స్వాగతం పలికారు. చివరలో డివ్యూటీ లైబ్రేరియన్ శ్రీ గుంటూరు వెంకటేశ్వరరావు వందన సమర్పణ చేశారు

వర్గ పోరాటం అనివార్యం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

గుంటూరు జులై 9 : కమ్యూనిస్టు పార్టీలు ఉన్న లేక పోయిన వర్గాలు నున్నంతవరకూ వర్గ పోరాటం అనివార్యమని ఢిల్లీ విశ్వ విద్యాలయంకు చెందిన ప్రొఫెసర్ జి. జె. రామారావు పేర్కొన్నారు. కార్ల్‌మార్క్స్ స్మారక ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగిన సభలో మార్క్సిజం-భారత దేశము" అంశంపై ప్రసంగిస్తూ వర్గ పోరాటం అప్రస్తుతం అని ప్రచారం చేయడం వితండవాదమని త్రోసివుచ్చారు. నాగార్జున విశ్వ విద్యాలయ ఉపాధ్యక్షులు డా॥ కె రాజారాంమోహనరావు అధ్యక్షత వహించారు.

మానవ సమాజం ఆవిర్భావం నుండే ఉత్పత్తి సాధనాలు కలిగినవారు ఉత్పత్తి చేసేవారు రెండు వర్గాలుగా ఉండేవారని అన్నారు ఉత్పత్తి ఎక్కిడ అర్థంకాకిది సమాజ విశ్లేషణ సాధ్యం కాదన్నారు. స్వాతంత్ర్యం కొరకై బ్రిటిష్ పాలకులతో వ్యతిరేకంగా జరిగిన పోరాటం గూడా వర్గ స్వభావం కల్గినదేనని అన్నారు.

భారతదేశంలో విదేశ పెట్టుబడులకు వ్యతిరేకంగా 1946లో కాంగ్రెస్ పోరాడిందని గుర్తు చేశారు. అయితే 1965 తర్వాత పరిస్థితులు మారుతూ వస్తున్నాయని, ప్రతి పరిశ్రమలూ విదేశీ పెట్టుబడులను, సాంకేతిక పరిజ్ఞానాన్ని కాంగ్రెస్ ప్రభుత్వాలే ఆహ్వానిస్తున్నాయని తెలిపారు.

గుజరాత్‌లో పాఠశాలలు ప్రారంభం

అహమ్మదాబాద్ జులై 9 : ప్రశాంతమైన వాతావరణంలో గుజరాత్‌లోని పాఠశాలలు తిరిగి ప్రారంభమైనాయి. ధోల్కా పట్టణంలో కత్తిపోట్లతో మరి యిద్దరు మృతిచెందారు. కొత్త ప్రభుత్వం తన కార్యకలాపాలను మొదలు ప్రారంభించింది.

వెనకటెలవల తరువాత పాఠశాలలు తెరిచారు 30-35 శాతం విద్యార్థులు పాఠశాలలకు హాజరయినట్లు అధికార ప్రతినిధి చెప్పారు. ఉపాధ్యాయుల హాజరు దాదాపు పూర్తిగా ఉంది.

అహమ్మదాబాద్ జిల్లా ధోల్కా పట్టణములో తగాదాలతో నిన్న కత్తిపోట్లకు గురయి యిద్దరు మృతిచెందారు మొన్నటి నుంచి పట్టణంలో నిరవధిక కర్ఫ్యూ కొనసాగుతున్నది.

హిమ్మత్‌నగర్‌లో నిన్న పాయంత్రం కర్ఫ్యూ సడలించినవేళ ఒక వ్యక్తి కత్తిపోట్లకు గురయ్యాడు, అతనిని ఆసుపత్రిలో చేర్చారు. పరిస్థితి అదుపులో ఉందని పోలీసులు పేర్కొన్నారు.

కైరా జిల్లాలోని నడియాడ్ పట్టణంలో రెండు వస్త్ర దుకాణాలకు, ఒక చెప్పుల దుకాణానికి గుర్తులు నిప్పు పెట్టారు. మంటలవల్ల పెద్ద నష్టం జరుగకముందే అర్పివేశారు.

అల్లరులకు గురయిన రాష్ట్రంలో పాఠశాలలు ప్రారంభంకావడం మామూలు పరిస్థితులు నెలకొల్పడం ఒక ప్రధానమైన చర్యగా పేర్కొనవచ్చు.

నిన్న కొత్త మంత్రివర్గం ఆవిర్భావంలోకి వచ్చిన సందర్భంగా ముఖ్యమంత్రి శ్రీ అమర్‌సింహ్ చౌదరి విద్యార్థులకు స్వాతంత్ర్యంగా నిన్న సెలవుయిచ్చారు.

అహమ్మదాబాద్‌లో పాఠశాలలలో విద్యార్థుల హాజరు చాల తక్కువగానున్నా కొన్ని చోట్ల ఒక మోస్తరుగాను ఉంది.

రిజర్వేషన్ విధానానికి వ్యతిరేకంగా విద్యార్థుల యువకుల ఉద్యమంచుమ్మరం చేయడానికి కార్యక్రమం రూపొందించడానికి జులై 12న రాష్ట్ర స్థాయి సదస్సు జరుగుతుందని సమరచన సమితి పేర్కొన్నది.

అహ్మదాబాద్‌లో ఒక పాఠశాల స్పోర్ట్స్ గదిలో సంచిలో ఒక బాంబు దొరికింది.

కళింగపట్నంలో రక్షితనీటి పథకానికి శంకుస్థాపన

శ్రీకాకుళం, జులై 9 : శ్రీకాకుళం జిల్లా గార సమితికి చెందిన కళింగపట్నం గ్రామంలో 11.68 లక్షల రూపాయలు ఖర్చు కాగల రక్షిత మంచినీటి సరఫరా పథకానికి పంచాయతీరాజ్ శాఖ మంత్రి శ్రీ కరణం రామచంద్రరావు ఇటీవల శంకుస్థాపన చేశారు. 1983-89 మధ్య కాలంలో రాష్ట్రంలో 45 వేల బోర్ బావులను త్రవ్వినట్లు. 4 వేల రక్షిత నీటి సరఫరా పథకాలు చేపట్టినట్లు ఆయన వివరించారు

విశాఖలు సేకరించేందుకు రు. 20 వేల లోపు అదాయమున్న గ్రామ పంచాయతీలను రాష్ట్ర ప్రభుత్వం మినహాయించిందని ఆయన తెలియచేశారు.

ప్రజల సౌకర్యార్థం పంచాయతీరాజ్ శాఖ రాష్ట్రంలో 684 కోట్ల రూపాయల మేరకు వివిధ వసతులు పాఠశాల భవనాలు, రోడ్లు, మంచినీటి సౌకర్యాలు, చిన్నతరహా వైద్యపు వసతులు- అమలు చేసినట్లు మంత్రి పేర్కొన్నారు.

జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ బి. లక్ష్మణరావు అధ్యక్షత వహించారు. ప్రభుత్వ విప్ శ్రీ ఎ. సీతారాం శ్రీ టి. అప్పలనూర్యనారాయణ. శ్రీ కె. ఎర్రనాయుడు. శ్రీ డి శ్యామసుందర శివాజీలు ప్రసంగించారు.

మత్స్యలేశంలో ఇళ్ళ కాలనీ ప్రారంభం

మత్స్యలేశం గ్రామంలో 72 గృహాలున్న కాలనీకి మంత్రి ప్రారంభోత్సవం చేశారు.

ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి సాంఘిక సంక్షేమశాఖ మంత్రి శ్రీమతి ప్రతిభా భారతి అధ్యక్షత వహించారు. ఈ సంవత్సరం రాష్ట్రంలో 1 40 లక్షల ఇళ్ళస్థలాల నిర్మాణాన్ని చేపట్టామని ఇవి బలహీనవర్గాలవారికి ప్రయోజనం చేకూడుతాయని ఆమె చెప్పిందారు.

మాకివలస గ్రామంలో రు. 1 10 లక్షల ఖర్చుతో నిర్మాణమయిన జిల్లా పరిషత్ పాఠశాల అదనపు భవనాలను మంత్రి శ్రీ కరణం రామచంద్రరావు ప్రారంభోత్సవం చేశారు.

గత సంవత్సరంలో 12 వేల మంది ఉపాధ్యాయులను పంచాయితీరాజ్ పాఠశాలల్లో నియమించామని, వచ్చే కొద్ది నెలల్లో మిగిలిన ఖాళీలను భర్తీ చేస్తామని ఆయన హామీ యిచ్చారు.

అనంతరం మంత్రి చిన్నబిమ్మిడి గ్రామంలో 40 గృహాల కాలనీకి ప్రారంభోత్సవం చేశారు. ప్రభుత్వం బలహీన వర్గాల సంక్షేమానికి అమలు జరుపుతున్న వివిధ పథకాలను ఆయన వివరించారు.

శ్రీమతి ప్రతిభా భారతి. శ్రీ టి. సీతారాం. శ్రీ హెచ్.ఎస్. బ్రహ్మ. శ్రీ బి. లక్ష్మణరావు. ఇతరులు పాల్గొన్నారు.

వీధి గ్రామంలో 10 లక్షల రూపాయల ఖర్చుతో ప్రారంభమైన రక్షిత నీటిసరఫరా పథకానికి మంత్రి శంకుస్థాపన చేశారు.

మహేంద్రతనయ నదిపై బ్రిడ్జి కట్టే ప్రాంతాన్ని కూడా మంత్రి పర్యవేక్షించారు.

కొరసవాడ గ్రామంలోని హైస్కూలు అదనపు బ్లాకుకు కూడా మంత్రి ప్రారంభోత్సవం చేశారు. (క)

కొత్తపేట పద్ధ కౌశికపై పంతెనలు

కొత్తపేట, జులై 9 : ఎక్సయిజ్ శాఖ మంత్రి ముద్రగడ పద్మనాభం, పురపాలక శాఖ మంత్రి శ్రీ కళా వెంకట్రావు సహకార శాఖ మంత్రి శ్రీ యనమల రామకృష్ణుడు. జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ బొడ్డు భాస్కర రామారావు కోనసీమ పర్యటన కార్యక్రమంలో భాగంగా ఈ నెల 6న కొత్తపేట విచ్చేశారు

ఈ సందర్భంగా - కౌశికపై సత్యబంధ బిడేస్టర్‌వద్ద లక్ష రూపాయల వ్యయంతో గ్రామ పంచాయితీ నిర్మించిన పంతెనను, అదే కౌశికపై స్టేట్ బ్యాంకు స్టాఫ్ క్వార్టర్స్ - పీవర్స్ కాలని వద్ద య్య ఆర్ బి. పి వాడు గ్రామ పంచాయితీ వాడు ఒక లక్ష రూపాయల వ్యయంలో సంయుక్తంగా నిర్మించిన మరో పంతెనను శ్రీ ముద్రగడ పద్మనాభం ప్రారంభించగా. జిల్లా పరిషత్ రహదారి బంగళావద్ద నిర్మించిన జిల్లా పరిషత్ గోడౌన్ మంత్రి శ్రీ కళా వెంకటరావు ప్రారంభించారు.

స్థానిక శాసన సభ్యులు డా॥ బి ఎస్ రాజులోపాటు నియోజకవర్గంలో వివిధ గ్రామాల సర్పంచులు మంత్రుల రాకదారులు అడుగులు అవసరమయిన నందున వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన కార్యకర్తలు చాలమంది కిటకిటలాడి కొందరు మంత్రుల రాక మరువే వెళ్ళిపోయారు. (క)

వైద్య విశ్వవిద్యాలయం నెలకొల్పాలి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

గుంటూరు, జులై 9 : రాష్ట్రంలో వైద్య విశ్వవిద్యాలయం నెలకొల్పాలన్నది సమ్మె చేస్తున్న జూనియర్ డాక్టర్ల కొర్కెలలో ప్రధాన అంశమని కేంద్రీయ కార్యాచరణ సమితి ప్రతినిధి డా॥ జయేష్‌మజీమార్ తెలిపారు. వైద్య విశ్వవిద్యాలయం లేకపోవడంలో రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులు కోర్టులో ఒకసారి చేరినప్పటికీ, కోర్సు పూర్తి చేయడంలో తీవ్ర వ్యత్యాసం కనిపిస్తున్నదని అన్నారు.

వివిధ విశ్వవిద్యాలయాలలో వివిధ సమయాలలో పరీక్షలను నిర్వహించడం వల్లన వైద్య విద్యార్థుల అమూల్యసమయాన్ని కాలాన్ని వృధాచేయడమే గాక. పీనియారిటీ గూడా తగ్గిపోతుందని అయన పేర్కొన్నారు. పీజి పరీక్షలకు హాజరయ్యే అర్హత లభించడంలో గూడా అంతరాలు ఏర్పడుతున్నాయని చెప్పారు.

జులై 1 నుండి జూనియర్ డాక్టరు ప్రారంభించిన నిరవధిక సమ్మెలో రాష్ట్రంలోని వైద్య కళాశాల విద్యార్థులు గూడా పాల్గొంటున్నట్లు అయన ప్రకటించారు. తమ సమ్మె వలన ప్రజలకు కలుగుతున్న ఇబ్బందులకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని అన్నారు.

మహిళలలో విద్యావ్యాప్తికి ప్రత్యేక శ్రద్ధ: పంత్

న్యూఢిల్లీ, జులై 9 : ప్రాథమిక స్థాయిలో విద్య అందరికి అందుబాటులో ఉండే విధంగా చేయడానికి ప్రభుత్వం కార్యాచరణ పథకాన్ని రూపొందించింది.

విద్యకు సంబంధించిన స్థాయి సంఘం మొదటి సమావేశంలో కేంద్ర విద్యా మంత్రి శ్రీ కె. సి. పంత్ ప్రసంగించారు.

పై కార్యక్రమంలో అడపిల్లల పాఠశాలలో చేర్చడంవల్ల ప్రత్యేక శ్రద్ధ చూపడం జరిగింది. 1990 నాటికి ఈ లక్ష్యాన్ని సాధించడంజరిగింది.

ఏడవ ప్రణాళికా కాలానికి సంబంధించి ప్రాథమిక విద్యపై అధ్యయన బృందం వసతుల వివరాలు, ఆర్థిక అవసరాలను తయారు చేసిందని రు 6248కోట్లు కావాలని తెలిపిందని శ్రీ పంత్ అన్నారు.

మహిళలలో విద్యా వ్యాప్తంగాన్ని ప్రోత్సహించడానికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నదన్నారు గ్రామీణ అడవాసి ప్రాంతాలలో 15-35 సంవత్సరాల వారికి విద్య నేర్పడం పట్ల శ్రద్ధ చూపుతాడు వయోజన విద్యా కార్యక్రమం క్రింద పై వయోపరిమితిలోని షెడ్యూల్డు కులాల, తెగల స్త్రీలకు విద్య విషయంలో శ్రద్ధ వహించవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాలను, కేంద్రపాలిత ప్రాంతాలను కోరారు. జాతీయస్థాయికంటె విద్యాస్థాయితక్కువగా ఉన్న గ్రామీణ అడవాసి ప్రాంతాలలో వయోజన విద్యా పథకాలు చేబూనడానికి ప్రాధాన్యం యిస్తారు.

గిరిజన ప్రాంతాలలో వయోజన విద్యా కార్యక్రమానికి ప్రత్యేక నిధులు ఏర్పాటు చేశారు.

మీరు ఎంతో వివేకవంతమైన పథకానికి ఎందుకు పెట్టుబడి పెట్టాలి?

14.25%

యూనిట్స్ ప్రతి సంవత్సరం లాభాలు పెంచుతూ వస్తున్నాయి.

UNITS

1984-1985 లకు అది 14.25%

మీ పెట్టుబడికి అధిక లాభం చేకూరడమే కాకుండా మిమ్మల్ని జూలై 31 వ తేదీ లోపలే యూనిట్స్ కొనమనడానికి మరో కారణం వుంది. ప్రత్యేకమైన తక్కువ ధరకు, కేవలం రూ. 12.75 లకే లభిస్తున్నాయి.

యూనిట్స్ అత్యధికమైన లాభాలు అందిస్తున్నాయి. మీరు అత్యవసరంగా డబ్బు అవసరమైనప్పుడు, తేలికగా నగదుగానికి డబ్బు తీసుకోగలగటం. పన్నులపై ప్రత్యేకమైన కన్సెషనలు, మీ పెట్టుబడికి భద్రతమైన భద్రత వుంది.

అంతేగాదు యూనిట్స్ పొందడం చాలా తేలిక. మీరు చేయవలసిందల్లా, మా కార్యాలయాలకుగానీ, ప్రముఖ బ్యాంకులకుగానీ, ముఖ్య తంతి తపాలా ఆఫీసులకుగానీ వెళ్లండి. లేదా మా ముఖ్య ప్రతినిధులనో, ఏజెంట్లనో సంప్రదించండి!

త్వరగా వుంచుకోండి! 15 లక్షల మందికి పైగా పెట్టుబడిదారులు యూనిట్స్‌కు పెట్టుబడి పెట్టారు ఇప్పుడు పెట్టుబడి పెట్టవలసిన వంతు మీదే!

యూనిట్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా
హెడ్. ఓ. బొంబాయి-20
(ఎ పబ్లిక్ సెక్టర్ సైనాన్సియల్ 'ఇన్స్టిట్యూషన్')
ప్రాంతీయ కార్యాలయం:
"లెజినా మ్యాన్‌షన్" 46, సెకండ్‌లేన్ బీచ్, మద్రాసు-600 001
టెలిఫోన్ నంబరు: 27433/24146
ఆంధ్రప్రదేశ్ కార్యాలయం: 27-11-68, మేరీ స్ట్రీట్ గవర్నర్‌పేట, విజయవాడ-520002. టెలిఫోన్ నంబరు: 63964

మీ మీటులు ధనాన్ని-యూనిట్ యూనిట్‌గా పెరగనివ్వండి!

ఆంధ్రప్రదేశ్‌లోని ము

ఆంధ్రపత్రిక

శిపలెంక శంభుప్రసాద్

సంపాదకుడు : 1938 _ 1972.

గంటల పంచాంగం

శ్రీ క్రోధననామ సం. ఆషాఢ బ. అష్టమి : బుధవారం

1985వ సం. జూలై 10 : బుధవారం బ. అష్టమి : సా. 7_38, రేవతి : సా. 6_20 శేష వర్జ్యం: 6_39 వరకు.

1985వ సం. జూలై 11 : గురువారం బ. నవమి : రా. 10_05, అశ్విని : రా. 9_26, వర్జ్యం : సా. 4_55 మొదలు 6_43 వరకు.

ఒరులేయవి యొనరించిన నరవర యప్రియము తన మనంబునకగు దా
వొరులకు నవి సేయకునికి వరాయణము పరమ ధర్మవథములకెల్లన్
[మహాభారతము]

శ్రీ క్రోధననామ సం. ఆషాఢ బ. అష్టమి : బుధవారం

పంజాబు నుంచి పాకిస్తాన్ దాకా

ప్రధాన మంత్రి శ్రీ రాజీవ్ గాంధీ పత్రికా విలేఖరులతో జరిపిన సమావేశానికి మంచి ప్రచారం లభించింది. ఆయన రాజకీయ జీవితం అంత సుదీర్ఘమయినది కాకపోయినప్పటికీ శ్రీ రాజీవ్ గాంధీ వివిధ విలేఖరుల ప్రశ్నలకి సునాయాసంగా జవాబు చెప్పటం విశేషమేనని కొందరు అన్నారు. లోపల ధైర్యం ఉన్నవారే బయటికి ఇలాగ మాట్లాడగలుగుతారని మరికొందరి అభిప్రాయం. భారతదేశం ఎన్నో రకాల సమస్యలని ఎదుర్కొంటోంది. ఇటువంటి సమయంలో ప్రధానమంత్రి పదవిలో ఉన్నవారు నిబ్బరంగా ఉంటే మంచిదే.

పంజాబు సమస్య పరిష్కారం ఎంత త్వరలో జరిగితే అంత మంచిది. శ్రీ హర్చంద్‌సింగ్ లోంగోవాల్ వైఖరి సరసంగానే ఉంటోందని శ్రీ రాజీవ్ గాంధీ అనటం ఆశాజనకంగా ఉందనవచ్చు. శ్రీ లోంగోవాల్ ఇంకా ఆనంద్‌పూర్ సాహెబ్ తీర్మానాన్ని గురించే మాట్లాడుతున్నారు కాని ఇది ప్రచారం కోసం మాత్రమే అనుకోవాలి. ఇది ఇలాగ ఉండగా ప్రధానమంత్రి దృఢంగా ప్రార్థనా స్థలాలలో ఆయుధాలు పేర్చటాన్ని ప్రభుత్వం సహించబోదు అనటం మరింత ఆశాజనకంగా ఉంది. భారతదేశంలో లౌకిక రాజ్యమే కొనసాగుతోంది. తక్కిన మతాలవారిలాగే సిక్కులు కూడా ఈ వాస్తవాన్ని గుర్తించక తప్పదు.

గుజరాత్‌లో చెలరేగిన అలజడి కులానికి సంబంధించినది. రిజర్వేషన్‌లని గురించి ప్రతిపక్షాలతో చర్చలు జరపగలమని శ్రీ రాజీవ్ గాంధీ అన్నారు. రాజకీయవాదులు (ఇతరులవలెనే) తమ ప్రయోజనాలని కాపాడుకొనటం కోసం కుల విభేదాలని దుర్వినియోగం చెయ్యటానికి ప్రయత్నించటంలో ఆశ్చర్యంలేదు. అయితే, గుజరాత్‌లో పెద్ద సంక్షోభమే ఏర్పడింది. దానిని ఉపశమింపచెయ్యటానికి ఒక్క రాజకీయ పక్షం ప్రయత్నిస్తే చాలదు. అన్ని పార్టీల సహకారమూ సమస్య పరిష్కారానికి అవసరమే.

ప్రణాళికలకి కావలిసిన వనరులు ఉన్నాయనే శ్రీ రాజీవ్ గాంధీ అంటున్నారు. ఆయన ఎంత ధైర్యంగా ఈ మాట అన్నప్పటికీ నమ్మకం కుదరటం కష్టం. కేవలం జనాన్ని ఆకర్షించటం కోసం ప్రవేశపెట్టబడే పథకాలవలన అనర్థాలు రాగలవని ప్రధాన మంత్రి అన్నారు ఈ విషయంలో తప్పుచెయ్యని రాజకీయవాదులు ఎందరో ఉండరు, కాని రాష్ట్రాలు, కేంద్రం మధ్య అవగాహన పెరిగితే కొన్ని చికాకులు తగ్గవచ్చు కేంద్ర ప్రభుత్వం మీద బాధ్యతలని తోసివేసేవారు స్వతంత్రులుగా చెలామణీ కావటం తేలికకాదు. "కుడి, ఎడమ" సిద్ధాంతాలుకాదు ముఖ్యం. "భారత దేశానికి ఏది మేలుచేస్తుంది" అన్నదే ముఖ్యం అన్నారు ప్రధాన మంత్రి. ఇవి గడుసుగా లేదా అమాయకంగా తోచే మాటలే కాని ప్రభుత్వ రంగం తప్ప ప్రయివేటు రంగం వలన మేలు జరగదన్న వాదానికి భారతదేశంలో (ఇతర దేశాలలోవలెనే) గుర్తింపు తగ్గుతోందని అవి చెప్పక చెబుతున్నాయి.

పాకిస్తాన్‌తో భారతదేశానికి తగిన ఒప్పందం కుదిరితే అంతకన్నా కావలిసినది వేరే ఏమీ ఉండదు కాని ఇది తేలికగా జరిగే పనికాదు. శ్రీ రాజీవ్ గాంధీ ఒప్పందం అనేది సమగ్రంగా కుదరాలని అంటున్నారు. సమగ్రం అన్న మాటకి అర్థం చెప్పటం కష్టం. వీలయినన్ని విషయాలలో అంగీకారం కుదిరినట్లయితే క్రమంగా పరిస్థితులు మెరుగుపడగలవనిపిస్తుంది. పాకిస్తాన్‌లో మతం మీద దురభిమానం తగ్గితే బాగా ఉంటుంది.

అవసరమయితే మళ్ళీ అత్యవసర పరిస్థితి పెట్టాలి అని శ్రీ రాజీవ్ గాంధీ అన్నారు. ఇది ఆందోళన కలిగించే మాట. అవసరాన్ని నిర్ణయించేది ఎవరు? 1975లో ఎమర్జెన్సీ ఎందుకు వచ్చిందో అందరికీ తెలుసు. శ్రీమతి ఇందిరా గాంధీ తమ ఎన్నికల కేసు పోయిందన్న రోషంతో అత్యవసర పరిస్థితిని విధించారు. శ్రీ రాజీవ్ గాంధీ ప్రధాన మంత్రిగానూ, కాంగ్రెసు (ఐ) అధ్యక్షుడుగానూ కూడా ఉంటున్నారు. ఈ ఏర్పాటు బాగానే ఉందని ఆయన అన్నారు కాని ఇతరులకి లభించని వీలు తమకి ఒక్కరికే లభించటం సరికాదనే అనిపిస్తుంది.

దేశంలో ఉండే వారందరికీ మతంతో నిమిత్తం లేకుండా ఒకే రకం చట్టం వర్తించాలన్న వాదానికి శ్రీ రాజీవ్ గాంధీ గుర్తింపు ఇవ్వటంలేదు ఇది దురదృష్టకరం అనక తప్పటంలేదు.

ఎండకూ, వానకూ రక్షణలేని గుంటూరు బస్ స్టేషన్

రాష్ట్రంలోని దాదాపు అన్ని పట్టణాలలో ఆధునిక సౌకర్యాలు గల బస్ స్టేషన్లను ఆంధ్రప్రదేశ్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ నిర్మించింది. అయితే జనాదరణ లేనిచోట్ల బస్‌ల రద్దీలో సహితం రాష్ట్రంలో రెండవ ముఖ్య కేంద్రాలయిన విజయవాడ, గుంటూరులో మాత్రం నిర్మించలేదు.

ఎప్పుడూ దిగాల్దాంపుర క్రితం పరిమితమైన రద్దీని దృష్టిలో ఉంచుకొని నిర్మించిన బస్‌స్టేషన్లు ఇప్పటికి గత్యంతరం అవుతున్నవి.

ప్రస్తుతం గుంటూరులో గల బస్ స్టేషన్ ఆవరణ పూర్వం ఒక చెరువు కావడంతో చాలా పల్లంలో ఉన్నది. అందు చేత ఏ మాత్రం వర్షం కురిసినప్పటికి స్టేషన్ అంతా నీటితో నిండిపోయి ఒక సరోవరం వలె కనిపిస్తుంది. బస్‌ల రాక పోకల సమయంలో నీరు చిమ్ముతూ ప్రయాణికులపై "ఏన్నీడు" జల్లుతుంది.

వన్నటి నీరికలవలెగల నాలుగు ప్లాట్ ఫారంలలో ప్రయాణికులకు ఎండకు గడ, వర్షానికి కప్పును కల్పించలేవు. కేవలం నామ మాత్రంగా ఆకారప్రాయంగా కనిపిస్తాయి. ఈ ప్లాట్ ఫారంల వద్ద సౌకర్యంగా ఉండాలంటే 20 బస్‌లు మించివిలబడలేవు కాని బస్కొక్క సమయం 50 నుండి 70 బస్‌ల వరకూ ఉంటాయి.

ఎక్స్‌ప్రెస్ ప్లాట్ ఫారం వద్ద చిన్న సన్నని వరండా మినహా ఎలాంటి నీడ లభించదు ప్లాట్‌ఫారం మీద ఉన్న వారికి బస్ వెనుక భాగం మాత్రమే కనిపిస్తుంది ఉంటో వచ్చినబస్ ఏదో కనిపించక తికమక పడవలసి వస్తుంది.

వర్షం వస్తే అంతా నీటిమయంగా బురదలో నిండిపోయి ఎటూ తిరగలేక ఇబ్బంది పడవలసిందే రిక్షాల వద్దకు వెళ్లాలన్నా టిటిబస్‌స్టాప్‌కు నడిచోవాలన్నా బురదలో నడవ, ఎక్కడి కాలు జారుతుందోనని భయపడుతూ వెళ్ళవలసిందే.

బస్‌ల రద్దీ

గుంటూరులోని రెండు డిపోలకు చెందిన 160 బస్‌లతో పాటు నిత్యమూ 1400కుపైగా బస్‌లు గుంటూరు బస్ స్టేషన్‌కు వచ్చి, వెళ్తుంటాయి. రోజూ దాదాపు 80 వేల మంది ప్రయాణికులు. వారి కొరకై వచ్చే మరో 30 వేల మంది సన్నిహితులు బస్ స్టేషన్‌కు వస్తుంటారు

బస్‌ల, ప్రయాణికుల రాకపోకలకు ప్రత్యేక మార్గాలు లేక పోవడంతో నదిలో ఈత కొట్టినట్లు అంతా అయోమయంగా ఉంటుంది ఇక పండుగల, సెలవుల సమయంలో బస్‌లు, కిక్కిరిసిన ప్రయాణికుల మధ్య ఖాళీయే కనిపించదు.

ఇన్ని బస్‌లు ఉన్నప్పటికీ మరిన్ని బస్‌ల అవసరం కనిపిస్తుంది. ముఖ్యంగా రాయలసీమ పట్టణాలకు రిజర్వేషన్ కోటా పెంచడమో క్రొత్త సర్వీసులను ప్రవేశపెట్టడమో చేయాలి". విజయవాడకు వలె తెనాలి, నర్సారావుపేట, చీరాల బాపట్లపేటలకు సహితం నాన్ స్టాప్ ఎక్స్‌ప్రెస్‌లకు కౌంటర్లలో టిక్కెట్లు ఇస్తే క్రొత్తవాళ్లకు తగ్గుతుంది, కౌంటరీలో ఇచ్చే టిక్కెట్లతో పాటు సీటు నంబర్లను గూడా వేసి ఇస్తే "క్యూ"లో నిలబడిన వారికి సౌకర్యంగా ఉంటుంది.

బస్ స్టేషన్‌లో ప్రయాణికులకు కనీస సౌకర్యాలు కనిపించవు కనీసం కూర్చునే స్థలం, మంచినీరు, శుభ్రమైన మూత్రశాలలు లేవు. ఉన్న క్యాంటీన్‌లో పారిశుద్ధ్యం అంతగా లేదు, ప్యాసింజర్ బస్‌ల రాక పోకలు స్పష్టంగా తెలిపే బోర్డులు లేవు.

రెండో బస్ స్టేషన్

ప్రస్తుతం గల బస్ స్టేషన్ గుంటూరుకు ఒక మూలన ఉండటంలో ఇతర పేటల వారి సౌకర్యార్థం రెండో బస్ స్టేషన్‌ను నెలకొల్పాలని ప్రథమైన ప్రతిపాదన ప్రజలలో కనిపిస్తున్నది. అరండల్ పేటలో గాని, లక్ష్మీపురంలోగాని, గుజ్జన గుర్లలో పట్టణానికి ఉత్తరంగా ఉండే వారి సౌకర్యార్థం బస్ స్టేషన్ నిర్మించాలని స్థానిక కొందరు నమ్మకంతో పాటు ఎలుగుపట కోరుతున్నారు

అమరావతికి వెళ్ళే బస్‌లలో ఎక్కువ భాగం అరండల్ పేట నుండి బయలు దేరడం ఆ ప్రాంతంలోని గ్రామస్థులకు చాలా సౌకర్యంగా ఉంటుంది విజయవాడ తెనాలి. చీరాలబాపట్ల పేట, నర్సారావుపేటలకు వెళ్ళే కొన్ని బస్‌లు రెండో బస్ స్టేషన్ నుండి నడపాలని కోరుతున్నారు.

రాత్రి సమయంలో హైదరాబాద్, తిరుపతిలకు వెళ్ళడానికి కనీసం బస్కొక్కటి బస్ నయినా గుంటూరు ఉత్తర భాగం నుండి రిజర్వేషన్ సౌకర్యంతో బయలు దేరునట్లయితే, వాగర్చున పాఠశాలకు విద్యార్థులకి గుజ్జనగుండ్ల నుండి బస్‌లు నడపడం విశ్వవిద్యాలయ విద్యార్థులకు సౌకర్యంగా ఉంటుంది.

తెనాలి, బాపట్ల దూర ప్రాంతాల నుండి వచ్చే బస్‌లు బస్ స్టేషన్‌లో ఆపడంతో ప్రయాణికులకు ఇక్కట్లు కలిగిస్తుంది అంతే కాదు ఆలస్యం అంతా అధికమవుతుంది. అందువలన ముఖ్యమయిన బస్‌లను బ్రాడీపేట, గుజ్జనగుళ్ళ, పట్టాభిపురంలో ఆపడం ప్రయాణికులకు చాలా మేలు చేకూరగలదు.

రెండో బస్ స్టేషన్‌ను నెలకొల్పే వరకూ కనీసం బ్రాడీపేటలో ఒక రిజర్వేషన్ కౌంటర్‌ను ఏర్పరచాలి రిజర్వేషన్ కౌంటర్‌లో పాటు బస్ రాకపోకలు తెలిపే సమాచార కేంద్రాన్ని సహితం నెలకొల్పవచ్చు.



బస్ స్టేషన్‌లో జలాశయం

క్రొత్త బస్ స్టేషన్

ప్రస్తుతం గల బస్ స్టేషన్ వెనుక భాగంలో అధునికమైన నూతన బస్ స్టేషన్ నెలకొల్పడానికి గత మే నెలలో ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి రామారావు శంకుస్థాపన చేశారు దాదాపు రు. 6 కోట్ల అంచనా గల ఈ బస్ స్టేషన్ నిర్మాణం కార్పొరేషన్ నివేదిక ప్రకారమే పూర్తి కావడానికి 6 సంవత్సరాల కాలం పడుతుంది అదనంగా మరిన్ని సంవత్సరాలు కూడా పట్టవచ్చు.

8 ఎకరాల స్థలంలో నిర్మింపనున్న ఈ బస్టాండ్ రోజుకు 2400 బస్‌ల రాకపోకలకు అవకాశం కల్పిస్తాడు. 36 ప్లాట్ ఫారంలు నెలకొల్పుతూ, మరో 20 ప్లాట్ ఫారంలు నెలకొల్పడానికి వీలు కల్గుతుంది. అదు అంతస్థుల పెద్ద భవనాన్ని నిర్మించి దానిలో ప్రయాణికులకు ఆధునిక సౌకర్యాలు కల్పిస్తాడు. భవనానికి నడిచేమెట్లను ఏర్పరచలేదు.

విజయవాడలో సహితం భాస్కరరావు పేట రు 6 కోట అంచనాతో నూతన బస్ స్టేషన్ నిర్మాణాన్ని ప్రారంభించనున్నాడు. విజయవాడ గుంటూరులో ఆధునిక బస్ స్టేషన్ నిర్మాణం పూర్తయిన వెంటనే ఇవి మొత్తం భారతదేశంలోనే పెద్ద బస్ స్టేషన్లు కాగలవని ఆర్. టి. సి. అధికారులు భావిస్తున్నారు.

అయితే ఆధునిక బస్ స్టేషన్ల ద్వారా ప్రయాణికుల సౌకర్యాలను పెంచగల పరిధిలో పాటు నిబ్బంది సామర్థ్యం వారిలో బాధ్యతయుత నడవడిని పెంచగల్గినప్పటి ఆర్.టి.సి. సర్వీసులు ప్రజలకు అప్లోదం కల్గించగలవు. అనాడే "ప్రజా సేవయే మా కర్తవ్యము" అన్న ఆర్. టి. సి. యుక్తులకి సార్థకత చేకూడుతుంది.

—చలసాని నరేంద్ర



ఆధునిక బస్‌స్టేషన్ కాంప్లెక్సును ప్రారంభిస్తున్న ముఖ్యమంత్రి

దినఫలం

10_7_1985 బుధవారం _ శక॥ సం॥ 1907 _ ఆషాఢం _ 19

★ మేషం : విద్యయందు వ్యాపారం సాగించవచ్చు. అధికారుల ఆదరణ. ధనవంతుల సహాయం. బంధువర్గీయుల వలన మేలు. ఆరోగ్యమందు పెంపు కనిపించగల దినం.

★ వృషభం : అధికారమందు అభివృద్ధి. వ్యాపారవృద్ధి. ఆరోగ్యమందు పెంపు చేకూరగల దినం. ఎంతోకాలంగా చేతికందని డబ్బు అంది వీడుకుంది. ప్రయత్నించండి

★ మిథునం : కృషి ననుసరించి ధనలబ్ధి, మానసికానందం. వ్యవహారజయం, కొందరు మూర్ఖ వ్యాపార రంభానికై యత్నిస్తారు గమనించాలి.

★ కర్కాటకం : మీ సంపద పెంపుకుగూర్చిన మీ అభీష్టం నెరవేరుతుంది. అరిదైన వస్తువులు సేకరించుకో గలుగుతారు. శుభప్రస్తావనలను గూర్చిన తర్జనభర్జన లుంటాయి.

★ సింహం : నూతనాంశాలు గ్రహింపగలరు. ఒకవేళ అవి వ్యాపార సంబంధమో. గృహ సంబంధమైనవో కావచ్చు బంధువర్గంతో పేచీలు రాగల వేమో గమనించండి.

★ కన్య : ఆరోగ్యమందు మీకు అభివృద్ధి. ధనదాయం. కళారంగాన ధనలబ్ధి. నటన. సంగీతమందు ప్రావీణ్యము గలవారికి మేలైనదినం.

★ తుల : ధనవిషయంలో యిటీవల సంభవించిన చిక్కులు తొలగిపోగల అవకాశమున్నది దూరప్రాంతాలకు వ్యాపార నిమిత్తం కొందరు ప్రయాణించగలరు

★ వృశ్చికం : మీతో పోటీకి దిగగల వారున్నారు. అది ముఖ్యంగా వ్యాపారరీత్యా కావచ్చు దీర్ఘరోగులకు బాగా యిబ్బందికరమైన దినం. ఖరీదు అవసరమేగా :

★ ధనుస్సు : శుభప్రస్తావనలుంటాయి. ఆరోగ్యమందు సంభవించిన చిక్కులు తొలగిపోగలవు అదాయమందు అభివృద్ధి పోగొట్టుకొన్న ఉద్యోగం కైవశం చేసికోగలరు.

★ మకరం : ఆదాయమున్నది. ధనవంతుల ఆదరణ గలదు. మీ అభీష్టం నెరవేరుతుంది. అధిగృహ సంబంధ విషయమే. కుటుంబావసర వస్తువేకరణతో కాలక్షేపం.

★ కుంభం : వ్యాపారమందు అనుకూలం. మీరు విజ్ఞప్తి చేసిన వస్తువులకు గిరాకి పెరగటం, వ్యాధిగ్రస్తులకు నెమ్మది చికిత్సకు గమనించగలరు

★ మీనం : అధికారుల సాయ మర్థింపవచ్చు. అలాచేస్తే విజయులు కాగలరు వ్యవహార సంబంధమైన మీ ప్రజ్ఞ రాణించగల అవకాశాలున్నాయి ఆరోగ్యమందభివృద్ధి చేకూరగల దినం, గ్రహించండి.

—విద్వాన్ కోట సత్యరంగయ్య శాస్త్రి

కడలి

కడలన్నా
కడలిలో అలలన్నా
అలలలో మలలన్నా
నాకిష్టం

ప్రతి అలలో
ప్రతి మలలో
చైతన్యం ఉన్నందుకు

— జక్కు రామకృష్ణ



ఆధ్యాత్మిక ప్రబోధకులు దిట్టకవికి సన్మానం

గుడివాడ, జులై 9 ఇక్కడి శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో 13 రోజులు విడుగుళ్ళవాస్తవ్యులు శ్రీమాన్ దిట్టకవి వెంకటరామానుజాచార్యులుచే గీతాజ్ఞాన యజ్ఞము జరుపబడింది. ప్రతిరోజు భగవద్గీత పై దిట్టకవివండితపామర జనరంజకంగా ఉపన్యసించారు. ఈ కార్యక్రమం గుడివాడ కళ్యాణ వెంకటేశ్వరస్వామి దేవస్థానం అర్చకులు శ్రీమాన్ దిట్టకవి వెంకట లాలాచార్యుల ఆధ్వర్యంలో ఘనముగా జరిగింది, చివరిరోజున దిట్టకవి రామానుజాచార్యుల స్థానిక అర్చకులు తుర్లపాటి వెంకట్నాథ శర్మ, తుమ్మలపల్లి లక్ష్మీ నారాయణ నగదు బహుమతితో సన్మానించారు. శ్రీమాన్ దిట్టకవి పిన్న వయసులోనే (29) ఆధ్యాత్మిక ప్రబోధోద్యమంలో విమర్శనులై భగవద్గీతను పామరులకర్థమయ్యే భాషలో వివరించి చెప్పాలని హిందూ ధర్మ ప్రచారంచెయ్యాలనే ఆదర్శంతో వివిధ పట్టణాలలో గీతా యజ్ఞాలు నిర్వహించారు. వీరు యం.ఎ లో పట్టభద్రులై భాషా ప్రవీణలో నాగార్జున యూనివర్సిటీచే బంగారుపతకంపొందారు.

వీరికి జీవితంలో 108 గీతా యజ్ఞాలు నిర్వహించాలని ఆశయం ఉన్నదని ఇప్పటికే 11 చోట్ల పూర్తి చేశారని చెప్పారు. కడుణ శ్రీ జంధ్యాల పాపయ్య శాస్త్రి విద్యాధికులందరుకున్న శ్రీమాన్ దిట్టకవి త్వరలోనే అభివృద్ధి శిఖరాల నందుకొనగలరని ఆకాంక్షించుచున్నామని అన్నారు. (క)



యుద్ధకాండ

_ యామిజాల పద్మనాభస్వామి

116వ సర్గ

వీరముక్తాతు వైదేహీ పరుషం రోషహర్షణం
రామేణ సరోషేణ రుక్షం ప్రత్యుదితాభవత్ 1

రోషానికి రూపంధరించి రామునిన్న మాటలు ఎంత పరుషంగా ఉన్నాయో భయం కలిగిస్తూ పులకరింపచేస్తున్నాయో మరి. వైదేహి చెప్పరాని బాధపడ్డాది.

పాతివ్రత్య పూర్వం హి జనే మహతి వైదిలీ
శ్రుత్వా భర్తుర్వచో రూక్షం లజ్జయావనతా భవత్ 2

పెద్దింపుందిర ఇంతవారు ఎన్నడూ వినని పరుషమాటలు పతనోబ రావడం విని ఆ పాతివ్రత్య నిగ్గుతో చిన్నబోయిన మోము వంచుకున్నది.

ప్రసిశం తీక్ష్ణాత్రాణి స్వాన్యేవ జనకాత్మజా
బాలకల్యైస్తైస్సశల్యేవ దృశ్యమ భూణ్య వర్తయత్ 3

తన అవయవాలలో తాను కనిపించకపోయినట్లు కూడుగట్టుకొని పోయింది. ఎరునెన ఎముకలు (మేలుల) లాగున్నాయా మాటలు. శరీరం మేలుల దిగగొట్టినట్లు ఎదలోని కన్నీరు కార్చింది.

తతో దాన్య పరిక్లిష్టాం ప్రమార్జంతీ స్వమాననం
శనైర్దగ్ధదయా వాచా భర్తార మిదమబ్రవీత్ 4

కన్నీళ్ళ కడివలాగున్న మొగాన్ని ఒత్తుకుంటూ భర్తనుచూసి తొంగుచుపోయిన గొంతుతో మెల్లమెల్లగా అన్నది.

—: నన్ను పరీక్షించు :—

కిం మామ సదృశం వాక్యం ఈదృశం క్రోధ దారుణం
రూక్షం శ్రావయసే వీర : ప్రాకృతః ప్రాకృతా మివ 5

ఆత్మగౌరవం. జగదేక వీరత్వంకల ప్రసిద్ధ పురుషుడవై ఎవరో అనామకుడు అల్పురాలని అనేటట్లుగా ఇంత కర్కశకఠోరంగా అంటున్నావేమిటి నన్నుద్దేశించి. ఇది ఏకు తగునా? అంత కోపమెందుకా?

న తథాస్మి మహాబాహో : యథా మా మవగచ్ఛసి
ప్రత్యయం గచ్ఛమే స్వేన దారిత్రేణైవ శేషతే 6

మహావీరా! నువ్వు అనుకుంటున్నట్లు చేసు ప్రకారంలేదని గ్రహించు. నా నడతపై నమ్మకం ఉంచు. నీమీద ప్రమాణంచేసి చెప్తున్నాను.

(నా ప్రవర్తన గురించి నువ్వు అనుమానించరాదు.)

వృథ ప్రద్వేషాం ప్రచారేణ జాతిం త్వాం పరిశంకవే
పరిత్యజైనాం శంకాంతు యదిశేషహం పరీక్షితా 7

ఎక్కడా ఎప్పుడో ఎవ్వరో ఎలాగో నడిచిందని ఎవరేనా ఏదేనా అంటే విన్నావేమో! అలా అని శ్రీ జాతినంతనూ శంకించకూడదు. నీయిష్టం వచ్చినట్టు పరీక్షచేసి నా గురించి కలిగిన అనుమానాన్ని విడిచిపెట్టు.

[సశేషం]

లేఖలు

పుస్తకాల కొరత

ఆర్యా, రాష్ట్రంలో పాఠ్య పుస్తకాల కొరత ఏమాత్రం లేదని మన రాష్ట్ర విద్యాశాఖ మంత్రి శ్రీ జి ముద్దుకృష్ణమనాయుడు ప్రకటించాడు

"సాంఘిక సంక్షేమశాఖ" వాడు ఉచితంగా పంపిణీ చేసే పుస్తకాలు స్కూళ్ళలోని సగం మందికి మాత్రం సరిపోతున్నాయి. అందుచే విద్యార్థులకు అన్ని టెక్స్ట్ బుక్స్ ఇవ్వకుండా సగం సగం మాత్రమే యిస్తున్నారు

ఇక "లేపాక్షి" నోట్ పుస్తకాలు విక్రయించే కోంట్రాక్ట్ లిమిటెడ్స్"లో స్కూల్ హెడ్‌మాస్టర్ దగ్గర నుంచి నోట్సులు కొనుక్కోవటానికి అనుమతి పత్రం తీసుకొని వెళితే దానితాలకుండా 5 లేక 6 నోట్సులు మాత్రమే యిస్తున్నారు.

పరిస్థితి ఈ విధంగా ఉండగా మన విద్యాశాఖామాత్యుడు పుస్తకాల కొరత అసలు లేనేలేదని చెప్పుకోవడం ఆశ్చర్యంగా ఉంది

— వి. దేవిదాసు ఆలోకనగర్. ఏలూరు.

సమస్య

ఆర్యా, నుమంట్ర రెవిన్యూమండల పరిధిలోని మా గ్రామమైన పొలమూరు లోని 4వ వార్డు శ్రీం ధాసను గురించి పట్టించుకునే నాదుడే లేడు!

మా ముఖ్యమైనసమస్య "పందుగుడ్డు" మాకు కనీస వసతి కూడా ఏర్పరచలేక వ్యాగ్యాన్ని స్థితిలో మా గ్రామముందాయిరీ పుంది. మా గ్రామ ముఖద్వారంలోనే ముదుసు కొల్పవద్దకు హాజరారికి ప్రక్కగా పున్న కాళీ స్థలం (డ్రాన్) అనే మాట పందుగుడ్డు! రోడ్డు వెంబడి ఎంతో మంది పోతూవుంటారు. అటువంటప్పుడు మేము అవతలకు వెళ్ళాలి అంటే! చాలా దారగా పుంటుంది.

ఇదివరలో మా వార్డు మాజీ మెంబరు శ్రీ జి యస్. రావు గారు శ్రీనివాస పందుగుడ్డు లేదు అని సభ్యులందరూ తడిగలలో నమ్మించారు. ఆ తడిగలు ఇప్పుడు పూర్తిగా పాడైపోయాయి గ్రామ పంచాయతీ ఎమీ పట్టనట్టవుండటం లోపమేయం

శ్రీమతి గనుపూడి లక్ష్మి ఇంటర్ 4వ వార్డు మహిళా సభ్యురాలు. పొలమూరు-521238.

కొల్లూరు ఆస్పత్రి

ఆర్యా. ఈమధ్య ఎండాయితీ సమితి పరిధిలోని కొల్లూరు అల్లోపతి ఆస్పత్రిలో జీతనాతాలకు మిత్తం పాలకు వ్యయపరచేది 60 వేలుకాగా, మందులకు తగ్గి అయ్యేది మూడు వేలుమాత్రమే అ మందులుకూడా డాక్టర్లు కోరినకోటా కాకుండా వారిదగ్గరనున్నవి సంచులాడు హైదరాబాద్ ప్రభుత్వమెడికల్ డిపోనుంచి మందులు రవాణా అవుతుంటాయి.

అనికూడా 1980వ సంవత్సరంలో అమలులోనున్న ఇండెంట్ ప్రకారం విడుదలచేస్తున్నారు.

పెరిగిన జనాభాకు అనుగుణంగా మాత్రం మందుల ఇండెంట్‌ను పెంచడం ఇంతవరకు జరుగలేదు.

కొల్లూరు రెవిన్యూ మండల కేంద్రంగా కూడా ఎంపికయింది. 10 వేల రూపాయల విలువకల మందుల సరఫరాచేసినట్లయితే రోగులకుకావలసిన సౌకర్యాలను సమకూర్చగలమని వైద్యులు పేర్కొంటున్నారు.

గుర్తికొండ సీతారామయ్య, కొల్లూరు (గుంటూరు)

నీటి సరఫరా

ఆర్యా. ఎలూరు టౌన్లోని మంచినీటి సరఫరా సమిమిత్రం. మూడు మంచినీటి చెఱువులు ఉన్నప్పటికి, ఒకే ఫిల్టర్ బెడ్ వుండడం వల్ల, మంచినీటి సరఫరా తగినంత జరగడంలేదు అందువల్ల యింకో ఫిల్టర్ బెడ్ యేర్పాటు చేయడానికి, ఎలూరు మునిసిపాలిటీ వారికి తగిన నిధులు మంజూరు చేయమని, ప్రభుత్వాన్ని కోరుతున్నాను

వి. ఎస్ వరప్రసాద్‌రావు, ఎలూరు రోడ్ హనుమాన్ జంక్షన్.

శాపం కాగలదు

ఆర్యా 1985 ఏప్రిల్‌లో వదక తరగతి సర్టిఫికెట్ పరీక్షలు వ్రాసినవారిలో కనీసం పదివేలమంది విద్యార్థులు 6 మార్కులు మోడరేషన్ ఇచ్చినందువలన లాభపడగలరు. గౌ॥ ముఖ్యమంత్రిగారు వా స్తవిక దృక్పథంతో ఆలోచించి న్యాయం చేయగలరని ఆశిస్తున్నాను. కారణమేమనగా :

1. పాఠ్యపుస్తకాలు సకాలంలో అందలేదు.

2. పరీక్షలకు పెంచిన సిలబస్‌ను అధ్యయనం చేయడానికి విద్యార్థులు అలసటచెందడం కాలం సన్నగిలడం కొన్ని పాఠ్యాంశాలు అధ్యయనం అర్థంగా ప్రకటించారు.

3. ఈ విద్యా సంవత్సరంలో రెండు సార్లు సమ్మెలకు జరిగి పెద్ద మంది ఉపాధ్యాయులు ఎన్నికల డ్యూటీలకు పోయినందున మరికొంతకాలం నష్టపోయారు

4. ఉపాధ్యాయులలో చాలామంది రిటైర్ అవడం, సెలవు పెట్టడం, లేదా వదిలేయడం వలన మరికొంతకాలం నష్టపోయారు

5. రాజకీయ పరిణామాల పుణ్యమా అని విద్యార్థులకు సంతా నెలరోజుల చదువులు మానేసి శ్రీ నందమూరి తారక రామారావుగారికి మద్దతుగా ఆందోళనజరిపి మరల వారిని ముఖ్యమంత్రిగా తెచ్చుకోగలిగారు.

కనుక కనీసం 6 మార్కులు అయినా మోడరేషన్ ప్రకటించకపోవడం విద్యార్థులపాలిట శాపమే అవుతుందని నా నమ్మకం.

గోనుగుంట్ల నాగేశ్వరరావు, స్టేట్సు కమిటీ మెంబరు జిల్లాపరిషత్ బాలుర హైస్కూలు. అగ్గయపేట-521175.

ఓయిలీపీరియత్ ఈ అబ్బాయికి పెళ్లవుతుందా? ఇబ్బందులు రామచంద్రం

(గత సంచిక తరువాయి)

17 "లేదు కాని మీ భయాలన్నీ నిరాధారాలు. మీమీది ప్రేమ పెరిగేదే తప్ప ఎట్టి పరిస్థితులలోనూ తరిగేదిమాత్రం కాదు. పిల్లలబాబు. భగవంతుడయినా సరే మీ ఎడ్ల ప్రేమను ఖండించ లెయ్యలేడు." స్థిరమయిన కంఠంతో అంది కామేశ్వరి.

ధర్మారావ్ కామె మాటలను అమృతంలో స్నానంచేసినట్లే అనిపించింది. బాసు భార్యనోటివెంట అటువంటి ప్రేమపూరితమైన మాటలు వినపడ్డాక ఏ మగవాడుమాత్రం అనిర్వచనీయమైన ఆనందంలో తేలిపోకుండా ఉండగలడు!

"నా జన్మ ధన్యమైంది యీశ్వరీ!" అంటూ ఆమెను ప్రేమగా దగ్గరగా తీసుకున్నాడు. ఆమె కరకరలాడిపోతూ "మీవంటివారికి భర్తగా పొందగలగడం జన్మజన్మల సుకృతం. మీకు నామీద ఎంత అనురాగమో నాకు తెలుసు. నా అంత అదృష్టవంతురాలెవరూ ఉండరు." అంది ఆర్ద్రమయిన కంఠంతో.

మరో రెండేళ్ళుగడిచాయి. వారికి రెండు కవలాబ్బాయిలు.

అప్పుడు.వారూహించనిది జరిగింది.

కామేశ్వరి ఆనందానికి కవధులు లేకపోయాయి, అందరు మెక్కినపుడయినా ఆమెకంత ఆనందం కలగలేదు. ఆశ్చర్యకరమయిన ఆ విషయంకూడా అతి చక్కని సమయంలో సంభవించింది.

ఒకవంక నిండుపూలమెను పీక్కుతినేస్తున్నాడు. "కామేశ్వరీ! ఇదుగో అదుగో అని ముప్పయి దగ్గరపడుతున్నాయి. పెళ్ళయి. కాపురంపెట్టి పదిహేనేళ్ళు కావరం లేదూ? ఇన్నాళ్ళు పుట్టని పిల్లలు యికమాత్రం పుడతారనిందా? యాత్రలు చేశావు. మొక్కులు మొక్కావు. అయినా నీ కడుపున ఓ కాయ లేదంటే అర్థం యిక నీకా భగవంతుడు సంతానభాగ్యం ప్రసాదించవలదుకో! లేదన్నమాటే. మరి వయసు మీరిపోతే చిన్నపిల్లలని దత్తతచేసుకున్నా బాగుండదు. ఇప్పుడైతేనే పెంచగలవు నెలల పిల్లదయితే పీకిపెట్టి చేరికెత్తిపోతారు." అంటూ తను పిల్లడిని చేసుకో అంటే తమ పిల్లడిని చేసుకో అని నసిపెట్టసాగాడు. ధర్మారావ్ వెనుక కొంచెం ఆస్తిపాస్తులున్నాయి మరి, అది పెద్దఆకర్షణ. అప్పటికేమనిషి మెల్లగా ఆర్థికమోహంలో పడిదంప్రారంభించిందు.

ఏదో ఒకటి తేల్చి చెప్పవలసిన సమయం అనన్నమైంది కామేశ్వరికి. సరిగ్గా అప్పుడు ఆమె గర్భం దాల్చింది. ఆ విషయం భర్తకు చెప్పడానికి ఆమె ఎంత అనందించిందో అంత సిగ్గూ పడింది.

"నీ ముఖంలోకి ఎంత కళ వొచ్చేసింది కామేశ్వరీ! ఈ విషయం నీకింత సంతోషం కలిగిస్తుందని గ్రహించ లేకపోయాను." అన్నాడాయన వళ్ళుజాపకపడుతున్నట్లు.

"మీకు మాత్రం అంత ఆనందంగానూ లేదూ?"

"ఎందుకులేదూ?"

"ఇప్పుడు కాదులెండి అసలు ఆనందం, బాబుపుట్టాక వాడిని మొదటిసారిగా చూస్తారే" అప్పుడుంటుంది నిజమైన ఆనందం."

"ఏమిటో బాబే అని నిశ్చయించేసినట్లున్నావే!" నవ్వాడు.

"నా మనస్సులాగే చెబుతుంది. అందుకే నాకోరికలు తరికిందేమో. ఏం మీకు బాబు కాక పాపకావాలా?"

"నీ కెవరు కావాలో వాకు వారే."

"ఎవరయినా ఒకటే. దేవుడిచ్చినవాళ్ళని తీసుకుందాం ఆనందంగా."

"నిజమే. పోనీలే ఇక మనకి ప్రజాపీడన తప్పుతుంది. మనకి పిల్లలు లేరని వాళ్ళ గోల..."

"ఊ...మరి యీ శుభసందర్భంలో మీకేం యిచ్చుంటాడు?"

"అదేమిటి...నీ కోరిక నేను తీర్చడం సంప్రదాయమూను."

"నా కోరికలు మీద తీరుస్తూనే ఉన్నాడు. నా మనస్సుకిపుడు మహానందంగా ఉంది. నేనేం మాట్లాడుతున్నానో నాకే తెలియడంలేదు."

"సరే బతే అడుగుతాను. కాదనవుకదా?"

"మిమ్మల్ని కాదనడమా? అప్పుడు నా జన్మే నిరర్థకం."

"బాబుపుట్టినా—నువ్వు నాతో యిలాగే ఉండాలి. నీ ఆపేక్ష అభిమానమూ, అనురాగమూ, అప్యాయతా, ప్రేమా చెక్కుచెదరకూడదు. నన్ను మరచిపోకూడదు."

"ఎంత చెప్పేరిపాడు! ఎంత చిన్నకోరిక కోరాడు అమాయకంగా! సరే అలాగే" నవ్వేందామే ఆయనని చేతులలోకి తీసుకుంటూ.

తదుపరి ఆమెలో శారీరకమైన మార్పులు రాసాగాయి. ప్రకృతి ఆమెకందిస్తున్న కొత్త అందాలను చూసి మురిపోయాడు ధర్మారావ్. హుందాగా నిండుగా కొత్తగా భారంగా కదిలే నడిలా మందహాసతలంలో రోజుకొకలీలలో పాఱుతుకొస్తుంది కామేశ్వరి. ఆమెకు నెలలు నిండిపాగాయి. ఆసవాయితీ ప్రకారం పుట్టింటివారు వచ్చారు ప్రసవానికి తీసుకు వెడతామని.

"కామేశ్వరిని వొదిలి నేను, నన్నువొదిలి ఆమె ఉండలేదు మిరామెను తీసుకు వెళ్ళడంకాదు. కావాలంటే మీరే యిక్కడకువొచ్చి ఉండండి." అన్నాడు ధర్మారావ్.

వచ్చినపాళ్ళు తెల్లబోయారు.

ఇంకా వెర్రి తగ్గలేదన్నమాట అనుకున్నారు. ఇదేం పిడ్డూరం?

ఇద్దరికీ మొప్పయ్ ఏళ్ళు వొచ్చాయి. సంసారం సాగిస్తూ పదిపదిహేనేళ్ళాతుంది. అయినా కొంచెం నెలలు- ప్రసవం కోసం భార్యని పిలవని ఉండలేని భ్రమా పిచ్చీ ఉన్నాయా యితనిలో! ఏమిటీ వెర్రివ్యామోహాలూ?

కామేశ్వరికి సర్వజెప్పబోయారు.

అసే అదేవరుసు. భర్తనివిడవి రాలేనంది. "ఏనాడు నెనీయింట అడుగుపెట్టావో అనాటినుంచీ నాకిది. పుట్టలూ మెట్టనిల్లూ అన్నీను. వారెక్కడుంటే అదేస్వర్గం. వారినీ యీ యింటిని వదిలి నేనెక్కడికీ రానేను." అనేసింది.

ఇద్దరికీ సరిపోయింది. దొందుకిదొందే. ఇద్దరిలో ఒక్కరికీ లోకజ్ఞానంలేదు. సలుగురూ నవ్విపోతారన్న పిగ్గుపిడియమూ లేవు అని విసుక్కుంటూ ఏం చెయ్యాలా అని ఆలోచనలో పడ్డాడు. ఈ పిచ్చివాళ్ళ నెలాగ ఇయింటలేం తనుక రామే యిక్కడికి వొచ్చి కామేశ్వరి ప్రసవించేవరకూ ఉండివెళ్ళడం సయమనిపించింది. అంతకంటె గత్యంతరం కనిపించలేదు వారికి.

వితేతలలా నవ్వుకున్నాడు ధర్మారావు కామేశ్వరీ.

కామేశ్వరికి ప్రసవదినాలు దగ్గరపడ్డాయి. ఆ సాయంత్రం ఆమెకు నొప్పులు ప్రారంభమయ్యాయి. వారతో ఆమె పిలవిలలాడుతూంటే ధర్మారావ్‌కి గుండెలో కూలాలు గ్రుచ్చుతున్నట్లే కాసాగింది. ఏమిటిదీ! సృష్టి యింత బాధాకరమా! ఎందుకని? ఇంత వేదనలోంచి మనిషి పుడతాడా! సృష్టిని కొనసాగించే పవిత్ర కర్తవ్యాన్ని నిర్వహించే స్త్రీ కెందుకింతయాతన పెట్టాడు భగవంతుడు? స్త్రీని ప్రేమించేవాడెవడూ యిటువంటి మూర్ఖపుపని చెయ్యడు.

సృష్టికర్తా! నీకు హృదయంలేదూ? నీలో మమ్మతమూ సుకుమారమూ మృగ్యమా? స్త్రీపట్ల నీకు జాలీ కరుణా లేవా? నువ్వొట్టి పాషాణానివా? స్త్రీ అంటే అనురాగం, అప్యాయత, వాత్సల్యం, ప్రేమ, కరుణ, మూర్తీభవించిన మృదుత్వం కదా! ఆమెకి యిటువంటి శిక్ష విధించడానికి నీకు మనసెలా అంగీకరించింది?

నా ప్రియాతి ప్రియమైన కామేశ్వరిపింత బాధకగ్గిస్తున్నావా! నీకు పూజలు చేశామే! నోములు నోచామే! నైవేద్యాలు పెట్టామే! అవన్నీ పసరది కృతఘ్నుడవై యిలాగ ఆమెను కఠినమూ దుర్భరమూ ఐన వేదనకు గురిచేస్తావా ఆశ్రిత పక్షపాతి వన్నది వొట్టి అబద్ధమేనా!

(ఇంకా వుంది)

విదేశాలలో శ్రీ రాజీవ్ వ్యవహార సరళి

మన దేశం ఏ దేశంతోనూ వదపాత ధోరణితో వ్యవహరించక అన్ని దేశములతోను మైత్రీ సంబంధ బాంధవ్యాలను ఏర్పాటు చేసుకొని అలీనదేశంగా వ్యవహరించవలెనని మన తొలి ప్రధాని శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ అధ్వర్యంలోని ప్రభుత్వం విదేశాంగ నీతిని రూపొందించగా శ్రీ లాల్ బహదూర్‌శాస్త్రి శ్రీమతి ఇందిరా గాంధి ఆదే విధానమునుకొనసాగించినారు. ఈ విధానంవలన కొన్ని చిన్నచిన్న అసౌకర్యములు అప్పుడప్పుడు మన దేశమునకు అనుభవంలోకి వచ్చినప్పటికినీ మన దేశ స్థైర్య ప్రయోజనముల దృష్ట్యా ఈ అలీన విధానమే మనకు అచ్చివచ్చినదనులో సందేహంలేదు.

శ్రీ రాజీవ్‌గాంధి అధికారంలోనికి వచ్చి రావడంలోనే అన్ని దేశాలతో ముఖ్యముగ మన చుట్టుప్రక్కల దేశములతో స్నేహ సంబంధాలను వృద్ధి చేసుకొనుటకు తగిన మార్గాలను అన్వేషిస్తూ అందుకు తగిన చర్యలు తీసుకొన్నాడు. ఈ చర్యలో భాగంగానే పాకిస్తాన్, బంగ్లాదేశ్, శ్రీలంక నేపాల్, భూటాన్ ఇత్యాది దేశములకు మన విదేశాంగ కార్యదర్శి శ్రీ రమేష్ భండారీని పంపి ఆయా దేశములు సహాయ సహకారములకోసం ప్రత్యేక విజ్ఞప్తులు చేసినాడు.

ఇక ముఖ్యముగా చర్చించవలసినది ప్రధానమంత్రి హోదాలో శ్రీ రాజీవ్‌గాంధి ఇటీవల జరిపిన విదేశపర్యటన. అధికారం లోనికి వచ్చిన అదునెలలోనే శ్రీ రాజీవ్ గాంధి రెండు అగ్రరాజ్యాలను సందర్శించుట, అంతకుమించి రెండు దేశాలలోను దాదాపు అరి కొద్ది వ్యవధిలో శ్రీ రాజీవ్ గాంధి పర్యటన జరుపుట కారణముగ శ్రీ రాజీవ్‌గాంధి విదేశపర్యటన విశేష ప్రాముఖ్యతను సంతరించుకొన్నది చిరకాలంగ మన దేశమునకు మిత్రదేశము కష్ట కాలంలో మనకు అండగా నిలచిన సోవియట్ యూనియన్ పర్యటన విజయవంతం అవటంలో ఆశ్చర్యం ఎంతమాత్రంలేదు అయితే భారత విదేశాంగవిధానంలో కొంత మార్పు సౌర్యం యనే దృక్పథానికి మన ధ్యంలో శ్రీ రాజీవ్‌గాంధి సోవియట్ పర్యటన జరిపిన కారణంగా శ్రీ రాజీవ్‌గాంధి సోవియట్ పర్యటనను ప్రపంచ దేశములన్నిటి ముఖ్యంగా భారత్‌లో స్నేహవృద్ధిని కాంక్షిస్తున్న అమెరికా అత్యంత శ్రద్ధతో గమనించినది. శ్రీ రాజీవ్‌గాంధి సోవియట్ యూనియన్ పర్యటనకు ముందు భారత్ అమెరికా అనుకూలవైఖరి ఖరీ ప్రదర్శిస్తుందని సోవియట్ రష్యాతో సంబంధాలను తగ్గించుకొంటుందని అమెరికా సయితం భావించినది. ఆ దేశంలోని పత్రికలలో సయితం ఇదే వికారం వ్యక్తమైనది. అయితే సోవియట్ రష్యాతో స్నేహ సంబంధములు విడనాడకొనవలసిన భారతదేశంమాత్రం భావించుటలేదని, వాస్తవానికి ఇది పరిణతగా వృద్ధి చెందవలసిన భారతదేశం కోరుకొనుచున్నదని శ్రీ గాంధి పర్యటన విశద పరచినది

ఈజిప్ట్, అల్జీరియా దేశములతో మన దేశానికి వలువంటి అభిప్రాయ భేదములు లేనందున ఆ రెండు దేశములతో శ్రీ గాంధి జరిపిన చర్చల పర్యవసానంగురింది ప్రత్యేకముగ చర్చించనవసరంలేదు.

ఇక ఫ్రాన్స్‌లో జరిపిన పర్యటన శ్రీరాజీవ్‌గాంధి వ్యక్తిత్వవిజయానికి నిదర్శనము ఫ్రాన్స్ అధ్యక్షుడు శ్రీ మిట్టరాండ్‌తో నాలుగుపర్యాయములుగా చర్చలు జరిపి ప్రపంచంలో అణుశక్తి స్వాధీనతలను ఒనగూడే నిమిత్తము సి ము ప్రము భారత్‌కు సరిహద్దు దేశమైన పాకిస్తాన్ అత్యంత అధునాతనమైన అణు సంపదను వృద్ధి చేసుకొనుటవలన భారత్‌కు కలిగే నష్టములు గురించి వివరించాడు.

ఇక ఫ్రదాని జరిపిన పర్యటనలో అత్యంత ప్రాధాన్యతను సంతరించుకొన్నది అమెరికాలో జరిపిన పర్యటన. శ్రీ రాజీవ్‌గాంధి వాక్చాతుర్యాన్ని, విషయాలను కూలంకషముగా అర్థం చేసుకొనుటలో అయురుయున్న సమర్థతను ప్రెసిడెంట్‌లో అయన ఇచ్చిన సమాధానములు, సెనేట్‌లో ఆయన చేసినప్రసంగం లు కాకి కరపడుతున్నవి. కేవలం ఆరు నెలకాలంలో శ్రీ గాంధి ఇంతటి వివరణ పరిజ్ఞతను సంపాదించుకొనుటను అమెరికన్ పత్రికలు వేనోళ్ళ ప్రశంసించినవి.

శ్రీ రాజీవ్‌గాంధి, ఆయన తల్లి శ్రీమతి ఇందిరాగాంధి దాదాపు ఒకేవిధమైన దౌత్య నీతి అవలంబిస్తున్న శ్రీ రాజీవ్‌గాంధి వ్యవహార సరళికి సమర్థనున్న లేదా గమనార్హం. ఆయన అమెరికాలో పర్యటన జరిపినప్పుడు ప్రెసిడెంట్ రీగన్, వైస్ ప్రెసిడెంట్ జార్జిబుష్ ఇతర అధికారులతో చర్చలు జరిపిన సందర్భములో శ్రీ రాజీవ్ కనపరచిన స్థితిప్రజ్ఞత, వాక్చాతుర్యం దీనిని స్పష్టపరుస్తున్నవి. శ్రీ రాజీవ్‌గాంధి అమెరికాలో పర్యటన సందర్భమున ఏవో అద్భుతాలు జరిగిపోయాయని, పాకిస్తాన్‌ను అమెరికా లయుధ సరఫరా ఆపివేయాలని ఎవ్వరూ డిమాండ్ చేయడం జరుగలేదు. ఏమైనా శ్రీ రాజీవ్ పర్యటన రెండు దేశములమధ్య ప్రస్తుతంవున్న భేదాలను పరిష్కరించుకొనుటకు ఒకరినొకరు అర్థంచేసుకొని సంబంధాలను అభివృద్ధి చేసుకొనుటకు నిస్సందేహంగా మార్గం సుకరం చేసినది. ఈమేరకు ప్రధాని అమెరికా పర్యటన విశేషవంతమైనదిగనే పరిగణించాలి. భారత్‌కు వ్యతిరేకంగా పెంటగాన్ కార్యకలాపాలను కొనసాగిస్తే సహించబోమని అమెరికాలోని నీక్కు ఉగ్రవాదులను రీగన్ ప్రభుత్వం హెచ్చరించుట, భారత్ సమైక్యంగా వుండి సుస్థిరముగా వుండవలెనని సమర్థించనీయమని ప్రీరీగన్ చేసిన ప్రకటనం రెండు దేశాలమధ్య స్నేహవారధి నిర్మాణానికి తప్పక దోహదం చేస్తుంది.

—ఎం. కె. రాంప్రసాద్

'సంసారం ఓ సంగీతం'

సినిమా వార్తలు

"జమిందారుగారి అమ్మాయి, అమెరికా అమ్మాయి, సంసారం, ఇంటింటి రామాయణం, నాలుగు స్థంభాలాట, త్యాగయ్య" ...ఇంకా పలు ఉత్తమ చిత్రాల్ని ఇప్పటికి 9 చిత్రాలను అందించిన నవత సంస్థ తాజాగా అందిస్తున్న చక్కని కుటుంబ కథా చిత్రం "సంసారం ఓ సంగీతం".

నవత సంస్థనుంచి ఓ చిత్రం వస్తుందంటే భార్యాబిడ్డలతో హాయిగా చూడదగే చిత్రం అని ఎలుగెత్తి చాటించే అభిప్రాయం. యీ అభిప్రాయాన్ని నాటి "జమిందారుగారి అమ్మాయి" నుంచి నేటి "సంసారం ఓ సంగీతం" చిత్రం వరకూ చిత్రనిర్మాత నవతకృష్ణంరాజు కాపాడుతూ చక్కని చిత్రాలను అందిస్తూ... ప్రేక్షకులను రంజింప చేస్తూ చక్కని అభిరుచిగల నిర్మాతగా పరిశ్రమలోనూ-ప్రేక్షకులలోనూ ఓ చక్కని స్థానాన్ని ఏర్పరచుకున్నాడు.

తన ఆఫీసుకొచ్చిన ఎవరినైనా పాదరంగా ఆహ్వానించి కుశల ప్రశ్నలు వేసి అభిమానించుటమ...ఇతరులఅభిమానాన్ని పొందుతున్న నిర్మాత కృష్ణంరాజుగారిని "ఆంధ్రపత్రిక" కలిసి చిత్ర విశేషాలను అడగడంతో—

"ఏ ముందు వస్తుకాపి వచ్చింది జూలై 12న చేద్దామని వుంది. మరి ఆ రోజు సినిమాలు రిలీజు అవుతాయో చూసి వీలయితే 12 కాకపోతే 19న జరిగిన విడుదల చెయ్యడం భాయం. సినిమా ఎలాగొచ్చింది అని అడుగుతారు, నేను చెప్పడంకన్నా రేపు ప్రేక్షకులే చెబుతారు మా వరకు మాకు సంతృప్తిగా వుంది మా బేనర్ వ్యాప్తికి సరిలోయే చిత్రమే ఇది" అని అన్నాడు నవత కృష్ణం రాజు.

విజయశాంతి, చంద్రమోహన్

హాస్య చిత్రాల దర్శకుడుగా చక్కని పేరును తెచ్చుకున్న నరసింహారావు రేలంగి దర్శకత్వంలో రూపు దిద్దుకున్న యీ చక్కని చిత్రంలో విజయశాంతి-చంద్రమోహన్ జంట కాగా శరత్‌బాబు, వన్నప్ప, రాజేష్, పూర్ణిమ, నిర్మల, శుభ, సుత్తివేలు, గిరగ, సత్తిబాబు, విజయదాస్, చిలకరాధ తదితరులు ముఖ్యపాత్రలను నిర్వహించారు.

నవత సంస్థ సమకూర్చిన యీ చిత్రకథను పాటలు-వేటూరి, నవత, మాటలు-సత్యానంద్ సంగీతం-పుహలేంది, కెమెరా-బి. కోటేశ్వరరావు ఎడిటింగ్-గౌతంరాజు, కళ-కళాధర్, ప్రొడక్షన్-టి.యం. సంతానం, సహకార దర్శకులు-కృష్ణ చైతన్య, డి. రాజేష్ మ్యూజిక్ సాంకేతిక నిపుణులు కాగా నిర్మాత-యస్. కృష్ణంరాజు, దర్శకత్వం- నరసింహారావు రేలంగి, నిర్మాత-యస్. కృష్ణంరాజు.

జగన్

"ఆయాల పెంపకం ఆరోగ్యానికి హానికరం"

దావట్ల, జులై 9: స్థానిక హోం సైన్సు కళాశాలకు అనుబంధంగా ఏర్పాటు చేయబడిన బాలాడికి స్థానిక కాసన సభ్యులు డా॥ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు ప్రారంభోత్సవం చేశారు.

సభకు ప్రిన్సిపాల్ విజయభాస్కర్ అధ్యక్షత వహిస్తూ ప్రసంగం దాల్వాడిలో 20 మంది పిల్లలను చేర్చుకున్నామని, కాలేజి స్వంత భవనాలు పూర్తికాగానే ఎక్కువగా చేర్చుకో గలమని అన్నాడు.

వ్యవసాయ కళాశాల ప్రిన్సిపాల్ డా॥ కె.ఎ. బాలసుబ్రహ్మణియన్ మాట్లాడుతూ పిల్లలలో క్రమశిక్షణ, అభ్యస్థయ్యం కలుగుచేయాలని, టీవర్లు ఉపకరో, విస్వార్థితో పిల్లలను చూచుకోవాలని అన్నాడు.

ఎయిర్ పోర్టు స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీమతి చౌదరి, స్కూలు నుంచి ఇంటికి చేరిన పిల్లలను చెడు అలవాట్లకు దూరంగా వుంచాల్సిన బాధ్యత తల్లిదండ్రులమీద వుందని చెప్పాడు

పేరెంట్సు తరపున శ్రీ మధుసూధన రావు శ్రీ వి. రామమూర్తి మాట్లాడారు.

యం.యల్.ఎ. డా॥ ఉమ్మారెడ్డి మాట్లాడుతూ, చిన్న పిల్లలను ఆయాల చేతుల్లో పెంపకం చేయిస్తే వారికి మానసిక వికాసం కలుగకపోగా ఆరోగ్యరేమి బెదురుతనం ఏర్పడతాయని అన్నాడు. స్కూలుకు పంపామనే ఉద్దేశంతో తల్లిదండ్రులు ఇంటి దగ్గర పిల్లలను అశ్రద్ధ చేయక ఇంట్లో కొంతసేపు వారి దగ్గరగుండు చూడాలని అన్నాడు.

తొలుత రత్నకుమారి స్వాగతం చెప్పగా యల్. ఉమాదేవి వందన సమర్పణ చేశారు. (వి)

జ్యోతిష్య శాస్త్రనేత్త సలహా సమాధానాలకు ప్రశ్న పంపువారు జతపరచవలసిన కూపన్

కత్తిరించవలెను.

జనన తేది—సమయం
జనన ప్రదేశం
జనన కాలం

రాశి | నవాంశ

ప్రశ్న :

పేరు :

ఊరు :

నా సమస్య...

నిరుద్యోగులకు తీరని సమస్య

ప్రస్తుత సమాజంలో చదువుకొన్న అందరివి ఏయదున్న నిరుద్యోగసమస్యయే. నన్ను కూడా దాదాపు 15 సం. నుంచి ఏలుతున్నది.

నేను దాదాపు 15 సం॥ల నాడు అనగా 1971లో హెచ్. ఎస్. సి. ప్యాస్ అయి, మాడిజ్లాఎంప్లాయిమెంటుఎక్స్చేంజిలో పేరు రిజిస్టర్ చేసుకొని, ఈ నిరుద్యోగ సమస్య ఏలుబడి క్రిందికి వచ్చాను. పదు మార్లు కూడ సమస్య నుంచి విముక్తి పొందాలని ప్రయత్నం చేస్తూనే వున్నాను. కాని ఈ నిరుద్యోగ సమస్య నన్ను మాత్రం వదిలడం లేదు.

ఇక మన ప్రజా ప్రభుత్వ నాయకులు మాత్రం తమ ప్రసంగాల్లో, ఈ నిరుద్యోగ సమస్య యవతరానికి, అంటువ్యాధి లాంటిది. దీని దారి నుండి ఈ నిరుద్యోగులందరిని కాపాడి వారి జీవితాలలో నూతన్యోదయం సృష్టించి తీరుతాం, అంటూనే ఇంకెన్నో నూతన సమస్యలను తెచ్చి పెట్టున్నారు.

ముఖ్యంగా ఈ నిరుద్యోగ సమస్యలో చిక్కుకొని చివరికి వయోపరిమితిని కూడ పూర్తి చేసుకొన్న, నాలాంటి వారు కూడ ఎందరో వున్నారు. కావున ప్రభుత్వం ఇకనైనా వాస్తవాన్ని గ్రహించి ఈ నిరుద్యోగ సమస్యలో వయోపరిమితిని కోల్పోయిన నాలాంటి వారికి ఏదైన ప్రత్యామ్నాయమేర్పాటు చేసి వుద్యోగాలు ఇప్పించే ప్రత్యేకమైన ఏర్పాటు చేయాలని మనవి చేస్తున్నాను.

నా [మా] లాంటి వారి, ఈ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించకపోతే, ఆ తర్వాత ఈ సమస్య, రాష్ట్రానికే తీరని సమస్యగా తయారు కాగలదని మనవి.

ఎస్. కృష్ణయ్య. గ్రామం, గుంటుపల్లి, బా॥ కోడంగల్, జిల్లా మహాబూబ్ నగర్.

స్త్రీని గౌరవంగా చూడాలి

ఈనాటి పరిస్థితులను బట్టి అదవారికి ఎన్నెన్నో సమస్యలు వుంటున్నయ్. అప్పుడు స్త్రీలను ప్రత్యేకించి ఎన్ని కానవాలా, సహన హక్కులూ కల్పించినప్పటికిన్నీ. కొందరి విషయాల్లో అవి అదరణకు రావటంలేదు. ముఖ్యంగా సంఘంలో స్త్రీ భయపడ్డు బ్రతకాల్సివస్తున్నది. యేదో కాల పరిస్థితులన్ని బట్టి. కుటుంబ బాధ్యతల వల్ల వుద్యోగాలు చెయ్యక తప్పటం లేదు. అలా వుద్యోగం కోసం వెళ్లి మళ్ళీ ఇల్లు చేరిందాక ఆమెను మనశ్శాంతి వుండదు.

ఎందుకంటే అవసరానికి తోటి వాడితో మాట్లాడితే మిగతా కళ్ళన్నీ కళ్ళమీదే వుంటాయి అసలు అడిగన్న అనేదే సమస్యయింది. పుట్టిన దగ్గరనుండి గూడా మగవాడి కొరకపట్టది. అడిదానికొరకపట్టదీను, ప్రతిదీ గూడాను నీకెందుకే ఆడిపిల్లకు అంటాడు. కొంత వయస్సొచ్చి ఏ కాలేజీలకల్లో వెళ్ళాగరపోతే. ఆ ఇంకా దానికేం పెళ్ళవుతుందిలే, వుద్యోగం వెలగబెట్టున్నదిగా అంటాడు స్త్రీ ఏది చేసినా తన కుటుంబం కోసమే చేస్తుంది తప్ప వేరే భావం కాదు. ఇక ఉదువుంటెగర్వం అంటాడు. చదువు తక్కువయితే చదువు లేదు మూర్ఖురాలంటూ దూషిస్తుంటారు. ఇలా ఇంటా, బయటా కూడా స్త్రీ యెన్నో సమస్యలో రోజులు గడిపాల్సివస్తున్నది మాతృమూర్తిగా, గృహిణిగా కుటుంబ భారం వహించినప్పటికీ గూడా అన్ని రంగాల్లోను అడవాడు ఇంకా పైకి ఎస్తూ గొప్ప పేరు తెచ్చుకునేలా అందరూ సహకరించాలి తప్ప నువ్వు అదడానికి నీ పరిధి ఇంటివరకే నంటే ఇక ఆమెకు అబలాగ్రోదం మధ్య నలిగిపోవటం తప్ప వేరే దేనికు లేదు అలాకాన్నాందే ధరలో భార్యాభర్తలిద్దరూ సంపాదించాల్సిన రోజులివి. కాబట్టి కుటుంబంలో అందరూ ఒకరికొకరు సహకరిస్తూ బాటే అగ్రగామి ఎంతకి స్త్రీకునివ్వాలి ఇస్తేనురవిపోగలరు. స్త్రీని గౌరవంగా చూడటం ఇంకా బాగా ఆచరణలోకి రావాలని చేయటాను ఇదే నా సమస్య —

గంగిరాజు సుబ్బలక్ష్మి ఒంగోలు.

(8వ కాలం తరువాయి)

అన్నాడు ఇన్ని యిచ్చుకుంటూ వస్తున్నా పార్టీకి అధికారులు వస్తుంటే కోరు. బాలా దూర ప్రాంతాల నుంచి యీ చెక్కను దిగుమతి చేసుకోటానికి వాడు ఎన్నో ఇబ్బందులుపడుతున్నాడు. ఫారెస్టు అధికారులు యీ చెక్కను కమిటీ సప్లై చేసే మా కర్మాగారాలకు కొంత వరకు రీపకాయని, యిది మా వొర్కరి సమస్యకాదు. అన్ని పరిశ్రమల వాడు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యని యీ సంసదిర్యాహులకు తెలియచేశాడు.

-[ఒంగోలు విలేఖరి]

పలకల పరిశ్రమ

ప్రకాశంజిల్లా మార్కాపురం పలకల తయారీ పరిశ్రమలో అతి ముఖ్యమైనదిగా పేరు పొందింది. ఈ పట్టణంలో దాదాపుగా నలభై మంది యూనిట్ గుర్తింపబడిన పలకల పరిశ్రమలు వుండగా, గుర్తింపబడని పరిశ్రమలు 600 దాకా వున్నాయి. కుటీర పరిశ్రమగా కూడా యిది విర్వహింపబడుతుంది.

జిల్లా అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించటానికి జిల్లా పర్యటన జరిపిన ఒంగోలు విలేఖరుల బృందం యీ పట్టణంలోని మురికీకృష్ణా పలకల పరిశ్రమను సందర్శించింది ఈ సంస్థ 1955లో స్థాపింపబడింది. పలకల తయారికి కావలసిన ముడిసరకు పలకల గనుల నుండి లారీల ద్వారా తీసుకు వస్తారని. ఈ గనులకు చెందిన పరిధి వేలం వేస్తారని ఆ విధంగా లీజుకు తీసుకున్న వారి దగ్గర నుండి ముడి సరకును కొనుగోలు చేస్తామని యీ సంస్థ నిర్వాహకులు తెలియచేశారు, సంస్థలోని వొక్కొక్కవిభాగంలో ప్రతి రోజు దాదాపు 30 మంది పనిచేస్తుంటారు ముడిసరకు పదివేల రూపాయలు విలువవేస్తుంది. ఇక పలకల దిగుమతుకు కావలసిన ప్రేమ కటింగు నాలుగులక్షల రూపాయలవరకు ఖర్చవుతుంది. యీ జాతికాయ చెక్కను భూటాన్ నుంచి దిగుమతి చేసుకుంటామని. కాము తయారుచేసే పలకలు, బలపాలను కెరళకు ఎగుమతి చేస్తూంటామని అన్నాడు. ఇక్కడ పనిచేసే కార్మికులకు రోజుకు తొమ్మిది రూపాయల వంతున యిస్తారు. జాతి చెక్క దిగుమతిలో చాలా యిబ్బందులను ఎదుర్కొంటున్నామని, పారిస్టుల నుంచి అక్రమంగా చెక్కను కొట్టుకుపోయే వాళ్ళు కొట్టుకు పోతూంటారు అని

(మిగతా రేపు కాలంలో)

ఆంధ్ర పత్రిక పాఠకులకి చక్కటి అవకాశం!
కథానవేదిక
ఉచిత సమాచారం

వదువు వయస్సు 33 సంవత్సరములు. విద్యార్హతలు: బి. ఎ., చక్కగా ఇంటి పనులు చేసుకోగల సమర్థత కల్గినది. తెల్లని రాయి. కోరిన విశ్వబ్రాహ్మణగోత్రం సందపరీక్షకాలు. వదువు 38-40సం॥లహర్య వయస్కుడై వుండాలి. డాక్టర్, ఇంజనీరు. లాయర్ (లేక) ఏ యితర గౌరవనీయమైన వుద్యోగం కల్గివుండాలి. రెండవ వివాహమైనా లేదా భేదమైనప్పటికీ సమ్మతే. ఇంకా వివరములు జాతకము కు పోటుకు బాక్సు నెం 1001, కేరాఫ్ ఆంధ్రపత్రిక, విజయవాడ-3

* * *

వదువు వయస్సు: 33 సం॥(16-1-53) కులము: సియోగి బ్రాహ్మణ గోత్రము: అత్రేయస. చదువు: బి. ఎ వరకు. ఎత్తు: అ. 5 అం. 4. వదువు తగు వరుడు కావలెను. బాక్సు నెం. 1002, కేరాఫ్ ఆంధ్రపత్రిక, విజయవాడ-3.

* * *

బి.ఎ బి.ఇడి చదివి టీచరుగా ఉద్యోగము చేస్తున్న 26 సం॥ వయసు ఉన్నవారికి అమ్మాయికి అదికులవారికి చెంది ఉద్యోగము చేయుచున్న వరుడు కావలయును. వరుడు యల్ ఇ. ఇ. చదువు ఉద్యోగము చేయుచున్న 23 సం. వయసు ఉన్న అమ్మాయికి అదికులమునకు చెంది చదువుకొనిన అమ్మాయి కావలయును. బాక్సు నెం. 1003 కేరాఫ్ ఆంధ్రపత్రిక విజయవాడ-3.

* * *

"కాశ్యప గోత్రపు 33 సం॥ మాధ్వ వధువునకు మాధ్వ స్మార్తవరుడు కావలెను. వధువు బి.ఎ ముగించి ఎమ్ ఎస్.సి ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటులో జూనియర్ లెక్చరర్. జీతం రూ. 1400 ప్రొడక్షన్ 5 అయుగులు. రంగు: తెలుపు. వరుడి వయస్సు 40 దాకా ఉండవచ్చును. వరుడి వివరములు జాతకము సంపూర్ణమైనవి బాక్సు నెం 1004 కేరాఫ్ ఆంధ్రపత్రిక విజయవాడ-3

* * *

మంచి సంపాదనగల నెలకు 660రూ పండను. బ్యాంకులో డిప్యూ. 60 వయస్సు కులము పట్టింపులేదు. ఆరోగ్యవంతులైనవారు 34 నుండి 45 వయస్సు కాలాహారి వంటవచ్చిన. పిల్లలలేక విరంతువు. భర్తను వదలిన అనాథ అబల, భార్యగా సేవచేయుటకు ఇష్టమున్నవారికి. తిండి, గుడ్డ కొదువలేకుండా వారి ముందుజీవనమును డబ్బు పెట్టుదును. గాన తమ వివరములతో బాక్సు నెంబరు 1005 ఆంధ్రపత్రిక, విజయవాడకు వ్రాయండి.

* * *

వధ

జ్యోతిష్యము

5 నం.లలో మీ అదృష్టం వృత్తి వ్యాపారం ఉద్యోగం స్త్రీసుఖం వైరాలు ప్రాప్తి రు.9 లకు వి.పి.చేయబడును.పంచుపేట మీపేరు వయస్సు ప్రాప్తేష్టైమువ్రాయండి.పంచిట్ భాస్త్యోతిషాలయం, ఇస్లాంపేట. తెనాలి-1

సరఫరాలు, పునరావాస మంత్రిత్వశాఖ

దండకారణ్య ప్రాజెక్టు

ఫెయిలింగ్ రిగ్ (ఎక్సైసెలక్సాబతి, యితర పరికరములతో సహా) M.P.R. - 4368 ను అమ్మకమునకు సీలు వేసిన టెండర్లను 22.8.1985 సా. 2-30 గంటల వరకు సూపరింటెండింగ్ ఇంజనీర్. కన్‌స్ట్రక్షన్ సర్కిల్, దండకారణ్యప్రాజెక్టు దర్మపురి పోస్టు 494005 వయాజగదల్‌పూర్, బస్తర్‌జిల్లా.(మ.ప్ర) వారిచే స్వీకరింపబడి అదేరోజు సా. 3 గంటలకు తెరువబడును. టెండరు వరతులను రు. 25/- లు (తిరిగి యివ్వబడదు.) వంతున రొఖ్కము, మనిఆర్డరు ద్వారా చెల్లించి 22.8.1985 వరకు యివివరి ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికెట్ దాఖలుచేసుకొని పొందవలెను.

davp 595(8)785

మిలిటరీ ఇంజనీర్ సర్వీసెస్

ఈ క్రింది పనులకుగాను టెండరు జారీ చేయుటకై తగిన తరగతికిచెందిన కాంట్రాక్టర్ల నుండి దరకాస్తులను గ్యారిసన్ ఇంజనీర్ (పోర్ట్) మచిలీపట్నం-500 003 వారిచే తేది 15-7-85 నాటికి కొరబడుచున్నవి. 1) సికింద్రాబాద్ వద్ద నీటి సరఫరా మొక్క. క్లోరినేషను అభివృద్ధిపర్చుట అంచనా ఖరీదు రు. 4.60 లక్షలు. దరావత్తు సొమ్ము రు. 6900 2) జిఇ (ఎస్) సికింద్రాబాద్ క్రింద గల కొన్ని ప్రాంతాలకు వెలుపలి నీటి సరఫరా చేయుట. అంచనా ఖరీదు రు. 4.74 లక్షలు. దరావత్తు రు. 7110. 3) జిఇ (ఎస్) సికింద్రాబాద్ క్రింద గలకొన్ని ప్రాంతాలకు వెలుపలి విద్యుద్దీకరణ చేయుట. అంచనా ఖరీదు రు. 4.50 లక్షలు. దరావత్తు రు. 6750. 4) జిఇ (ఎస్) సికింద్రాబాద్ (ఎస్)క్రింద గల కొన్ని భవనములకు లోపల నీటి సరఫరా చేయుట, అంచనా ఖరీదు 4.70 లక్షలు. దరావత్తు రు 7050. 5) జిఇ (ఎస్) సికింద్రాబాద్ క్రింద దల కొన్నిభవనములకు లోపల విద్యుద్దీకరణ చేయుట అంచనా ఖరీదు రు. 4.02 లక్షలు. దరావత్తు రు. 6000. టెండరులకు తేది 3.7.85 నాటి ఇండియన్ ట్రేడ్ జర్నల్ చూడండి. davp 683 (603) 85

డిపార్టుమెంట్ ఆఫ్ స్పేస్

సివిల్ ఇంజనీరింగ్ డివిజన్

1) టెండరునోటీసు నెం. CED/CNE / 39 / 85 - 86 తేది 18-6-85. శ్రీహరికోట వద్ద షార్-II ప్రేక్షణకు 10 మీటర్ల వ్యాసం గల యాంటెనాకుగాను సపోర్టింగ్ స్ట్రక్చర్‌కై సివిల్ పనులు ఏర్పాటుచేసి నిర్మించుట మరియు టెస్టింగ్ మెషీన్-I భవనంలో మార్పులు చేయుటకి సి ఎస్ డబ్ల్యూడి, ఎంఇఎస్, రైల్వేలు మరియు రాష్ట్ర ప్రభుత్వ శాఖలలో తగిన తరగతికి చెందిన కాంట్రాక్టర్ల నుండి సీలుచేసిన టెండర్లుకోరబడుచున్నవి. అంచనావిలువ రు. 8 82,000 పని పూర్తికి గడువు-5 నెలలు, షరతులు మరియు టెండరు డాక్యుమెంట్లనుగాను రు. 70 మరియు 4.5% అమ్మకపు పన్ను చెల్లించి, తగిన తరగతికిచెందినకాంట్రాక్టరుగా రిజిస్ట్రేషన్ గల్గివున్నట్లు తెల్పు నిదర్శనమును దాఖలుపర్చి కన్‌స్ట్రక్షన్ ఇంజనీర్, సివిల్ ఇంజనీరింగ్ డివిజన్ డిపార్టుమెంట్ ఆఫ్ స్పేస్, శ్రీహరికోట-524124 వారి నుండి తేది 10-7-85 నుండి 19-7-85 వరకు ఉదయం 10 గంటల నుండి సాయంకాలం 4 గంటల వరకు ఎ పని దినమున నైనా పొందవచ్చును. టెండరు డాక్యుమెంట్లను పోస్టు ద్వారా జారీకై కావు అభ్యర్థనలతోపాటు అకౌంట్స్ ఆఫీసర్-II, సిఇటి/శ్రీహరికోట వారి పేర్న మనియార్డరు గాని లేదా డిమాండు డ్రాఫ్టును పొంది జతచేసి పంపవలెను, తపాలాద్వారాలో అలస్యముగా అందినను గాని లేదా అందకపోయినను ఈ డిపార్టుమెంటు ఎట్టి బాధ్యతను వహించదు. టెండరు కన్‌స్ట్రక్షన్ ఇంజనీర్, సివిల్ ఇంజనీరింగ్ డివిజన్, డిపార్టుమెంట్ ఆఫ్ స్పేస్, శ్రీహరికోట వారిచే తేది 22-7-85 మ. 3గం. వరకు అందుకొనబడి అదే రోజు 3 గంటల తర్వాత హాజరు కాగోరు టెండరుదార్లు లేదా వారి ప్రతినిధులు పనుకలలో తెరువబడును. టెండర్లతో పాటు ధరావత్తు క్రింద రు. 17,640 లను టెండరు డాక్యుమెంట్ల నందు నిర్దేశించిన విధంగా జత చేసి పంపవలెను. లేనిచో టెండర్లు తిరస్కరింపబడును davp643(117)85

ఆంధ్ర సచిత్ర వారపత్రిక చదవండి.

నేషనల్ బిల్డింగ్స్ కన్‌స్ట్రక్షన్ కార్పొరేషన్ లి.,

(భారత ప్రభుత్వ యూనియన్ సంస్థ)

చీఫ్ ఇంజనీరుహారి కార్యాలయం,

'రమ్య' 104/9, 6 వ క్రాస్,

గంగెనహల్లి ఎక్స్‌టెంషన్

బెంగుళూరు-560032.

టెండరు నోటీసు

ఆంధ్రప్రదేశ్ మరియు తమిళనాడులో ఎఫ్ సి. ఐ. గిడ్డంగులవద్దకు ఎనులకుగాను ఈ దిగువ తెలియజేసిన విధంగా నిమెంటు సరఫరాచేయుటకు, సిమెంటు వుత్పత్తిదార్ల నుండి సీలువేసిన టెండరు ఈ దిగువ సంతకపు దాడునిచే 25-7-1985 సా॥ 3-00 గంటల అలోగా చేరునట్లు కోరబడు చున్నవి. టెండర్లను అదేరోజు సా॥3.30 గంటలకు హాజరైన టెండరర్ల సమక్షంలో తెరువబడును.

సైటు	పరిమాణం(మె ట)
1. ఏలూరు (ఏ. పి.)	2500 మె. ట.
2. ఏలూరు (ఏ పి.)	1500 మె. ట.
3. నూజివీడు (ఎ. పి)	1500 మె. ట
4. సామర్లకోట (ఏ పి.)	1500 మె. ట.
5. ఆవడి (త నా.)	1000 మె. ట.
6. అర్కోణం (త నా.)	1000 మె. ట.

గమనిక : పైన తెలిపిన ప్రతియొక టెండరుకు రూ॥ 8 వెలకు అవసరమైన మొత్తంపరిమాణం, సిమెంటును పెద్యూలు ప్రకారం, సప్లయిదార్లు వాయిదాల ప్రకారం సరఫరా చేయవలెను.

ఇతర వివరములను టెండరు దాఖలు మెంట్లలో చూడవచ్చును వీటిని అభ్యర్థన పై ఈ ఆఫీసు నుండి పొందవచ్చును

చీఫ్ ఇంజనీర్ (SZ)

బహిరంగ వేలము

కాలపరిమితిగడిచినప్పటికి విడిపించనిపద్దులు

1) భాస్కర అండ్‌కో పాన్‌బ్రోకర్సు, పి.టి.యల్. నెం.42సు 162, బజారువీధి, తిరుపతివారి శాలూకు కాలపరిమితి గడిచినప్పటికి విడిపించని 13-1-83 నుండి 11-7-83 తేదీ వరకు గల ఎదులు, వేలు కేటలాగులో వివరించినప్రకారం 14-7-85 తేదీన కాకుండా 21-7-85 తేదీ ఉదయం గం 10ల నుండి162.బజారువీధి,తిరుపతిలో బహిరంగముగా వేలము జరుపబడును

2) మహిమెశ్వరిఅండ్‌కో పాన్‌బ్రోకర్సు పి.టి.యల్.నెం.118/81-82సు 8-1-85, బజారువీధి,తిరుపతివారి శాలూకు కాలపరిమితి గడిచినప్పటికి విడిపించని 3-12-82నుండి 1-10-83 తేదీ వరకు గల పద్దులు వేలు కేటలాగులో వివరించినప్రకారం 14-7-85 తేదీ కాకుండా 21-7-85తేదీ మధ్యాహ్నం గం. 2.30ల నుండి 8-1-85, బజారువీధి, తిరుపతిలోబహిరంగంగా వేలంజరుపబడును

3) యం.సాగర్‌మల్, పాన్‌బ్రోకర్సు, పి.టి.యల్. నెం.50సు 8/189,బజారువీధి. తిరుపతివారి శాలూకు కాలపరిమితి గడిచి నప్పటికి విడిపించని 1-7-83 నుండి 31-12-83 తేదీవరకుగల పద్దులు 20-7-85 తేదీ వుదయం గం. 10ల నుండి 8/159సు బజారువీధి తిరుపతిలో బహిరంగముగా వేలము జరుపబడును.

4)సి.వెంకటసుబ్బారావు.పాన్‌బ్రోకర్, పి.టి.యల్. నెం. 2/81.82సు 7-2.41. బావడివీధి,చిత్తూరువారిశాలూకుకాలపరిమితి గడిచినప్పటికి విడిపించని 29-6-81నుండి 14-8-82 తేదీ వరకు గల పద్దులు లోగా ప్రకటించిన ప్రకారం 30-4-85 తేదీన కాలాంతరములవలన వేలము జరగలేదు. కావున 22-7-85 తేదీ వుదయం గం 10ల నుండి 7-2.41. బావడి వీధి. చిత్తూరులో బహిరంగముగా వేలము జరుపబడును.

5) దనలక్ష్మిపాన్‌బ్రోకర్సు పి.టి.యల్ నెం. 199/73సు. 10/171. సంతపేట. నెల్లూరువారి శాలూకు కాలపరిమితి గడిచి నప్పటికి విడిపించని 15-6-83 నుండి 29-6-84 తేదీవరకుగల పద్దులు 7-8-85 తేదీ ఉదయంగం 10లనుండి10/171,సంతపేట. నెల్లూరులో బహిరంగంగా వేలంజరుపబడును

6)జి.గులాబ్‌చంద్‌జైన్.పాన్‌బ్రోకరు 5/21. యం.జి. వీధి, శ్రీకాళహస్తి వారి శాలూకు కాలపరిమితి గడిచినప్పటికి విడిపించని 17-7-83నుండి 22-12-83తేదీ వరకుగల పద్దులు. 9-8-85 తేదీ ఉదయం గం 10ల నుండి 5/21. యం జి. వీధి శ్రీకాళహస్తిలో బహిరంగముగా వేలము జరుపబడును.

7)అశోక్ అండ్‌కంపెనీ,పాన్‌బ్రోకర్సు పి.టి యల్. నెం 18సు 5/19యం.జి.వీధి. శ్రీకాళహస్తి వారి శాలూకు కాలపరిమితి గడిచినప్పటికి విడిపించని 3-1 84 నుండి 28-4-84 తేదీవరకుగల పద్దులు 10-8-85 తేదీ వుదయం గం. 10ల నుండి 5/19. యం జి వీధి.శ్రీకాళహస్తిలో బహిరంగంగా వేలము జరుపబడును.

కె. వి. రామకృష్ణారావు.

ప్రభుత్వము నియమించిన వేలముదారు

11/268. సంతపేట. నెల్లూరు

13 ఏళ్ళ ప్రాయంలోనే ఆక్స్‌ఫర్డ్ అనర్స్ పట్టం పొందిన అమ్మాయి

ఆక్స్‌ఫర్డ్ (ఇంగ్లాండ్), జూలై 9: రూత్ లారెన్స్ వయసు 18 ఏళ్ళు. ప్రపంచ ప్రసిద్ధమైన ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయంలో గణితశాస్త్రంలో అనర్స్ కోర్సు ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణురాలైంది. సాధ్యమైన విజయాన్ని పొంది ఈ ఈ అసాధ్యురాలు తనను ఎవరైనా జీనియస్ (అసాధారణ ప్రతిభ) అంటే మాత్రం నమ్మకోదు.

అనర్స్ కోర్సు క్లాసులోని 200 మంది మహావిద్యార్థుల కంటే కుమారి రూత్ అత్యధిక మార్కులు సంపాదించింది. ఇంకోరెండు మూడేళ్ళ కోర్సును ఆమె రెండేళ్ళలోనే పూర్తిచేసింది. గురువారం నాడు ఆమెకు డిగ్రీ ఇచ్చారు.

ఇంకో విశేషమేమిటంటే రూత్ ఆక్స్‌ఫర్డ్‌లో చేరక ముందు ఎన్నడూ ఏ స్కూలు మొగము చూసి ఎరుగదు. ఆమె తండ్రే ఇంటి వద్ద ఆమెకు విద్య నేర్పాడు. పదేళ్ళ వయసుకే ఆమె యూనివర్శిటీలో చేరడానికి కావలసిన పరీక్షలన్నీ పాసయింది.

డిగ్రీ అందుకున్న తర్వాత ఆమెను విలేకరులు తరిపారు. తనకు చాలా సంతోషంగా ఉందని అయితే తాను జీనియస్‌నని భావించడం లేదని కష్టపడి చదవడం మంచి టీచర్లు దొరకడం తన విజయానికి కారణమని రూత్ అన్నది.

అయితే రూత్ విజయానికి ప్రధాన కారకుడా ఆమె తండ్రి అతను కంప్యూటర్ స్పెషలిస్టుగా పనిచేస్తుండేవాడు. గణితశాస్త్రంవల్ల కూతురికి చిన్నప్పటి నుంచీ ఉన్న ఆసక్తి అందులో ఆమెకున్న పటిమను గమనించి అతను ఉద్యోగానికి రాజీనామాచేసి ఆమెకు చదువు చెప్పడానికి పూర్తికాలం వెచ్చించాడు.

గుంటూరు రాయల్ క్రికెట్ క్లబ్ ఆధ్వర్యాన జరిగిన రన్నర్ బెల్ట్ ట్రాఫీ టెన్నిస్ క్రికెట్ పోటీలలో గెలుపొందిన గుంటూరు పంచదిక మెమోరియల్ క్రికెట్ క్లబ్ కెప్టెన్ కె. శ్రీనివాస్‌కు ఇన్‌కమ్‌టాక్స్ ఆఫీసరు శ్రీ ఎ. వి. కృష్ణారావు కప్‌ను బహూకరిస్తున్న చిత్రం ముఖ్య అతిథి జిల్లా అడిషనల్ జడ్జి శ్రీ టి. వి. రంగారాజు రాయల్ క్రికెట్ క్లబ్ అధ్యక్షులు శ్రీ జి. కృష్ణ. నిర్వాహక కార్యదర్శి శ్రీ ఎస్ మణిదాబాబులను చిత్రంలో చూడవచ్చు.

బండి శ్యామల వీణా వాదనం

నూతన సంగీత సంస్థ "విశ్వకళా పరిషత్" (కొత్త బోయిగూడా) ప్రముఖ సంగీత విద్వాంసులు డా॥ నూకల చిన్న సత్యనారాయణ స్వగృహంలో ప్రతినెల ఒక కచేరీకి ఏర్పాటు చేస్తున్నారు.

ఈ "వేణవరి మ్యూజిక్ కచేరీలు" రసిక గాన ప్రియులకు, వందితులకు చిన్న హాలులో మైకుల గోలలు లేక వీణ అనందించడానికి వీలుగా ఏర్పాటు చేయబడింది.

శ్రీమతి బండి శ్యామల బాల సుబ్రహ్మణ్యం వీణ కచేరి గానప్రియులను మైమరిపించింది, ఈమె గృహిణిగా ఉంటూ ఖ్యాతిగా స్వరకల్పనలు, నెరవులతో వినిపించారు.

ఖరహర ప్రియరాగం కానం, పల్లవి రాగమాలిక ఒక ప్రత్యేకతను సంతరించుకున్నవి

"వేంకటాచలనిలయం"(సింధుభైరవి) శృంగార లహరి (నీలాంబరి) జాపతి "సురసరు లాదేడుందురు" (జాపి) ఇలా ఎన్నో గేయాలను మాధుర్యంగా వాయించారు.

నగర పురపాలక ఆఫీసరు శ్రీ జానకి రాం మృదంగం పై సహకరించారు

యువతరం- ఇష్టాగోష్ఠి

భారత యువజన మండలి, అంతర్జాతీయ యువజన సంవత్సర సందర్భంగా శ్రీ త్యాగరాయ సదనంలో నిర్వహించిన ఇష్టాగోష్ఠిలో శ్రీయుతులు కె. ఎల్. నరసింహారావు, ఆచార్య తిరుమల, డా. మొదలి నాగభూషణశర్మ, ఎ. ఆర్. కృష్ణ ప్రసంగించారు.

పంచే విరంజన్ కళాకేంద్రం, శ్రీ డి. వి. రమణమూర్తి రచించిన, శ్రీ టి. శివ రామకృష్ణ దర్శకత్వం వహించిన హాస్య నాటిక "ఉత్తరం" ప్రదర్శించారు.

ఆవతారం ఎదుట చూస్తున్న ఒక ముఖ్యఉత్తరం వచ్చింది. దానిని తదుపరి రుసరోగ ఎన్నో అటంకాలు, తుదకు అందులో సంగతులు ఏమి వివరించబడ లేదని ఆవతారం విసుగించుకున్నాడు.

శ్రీమతి కె. శకుంతల కుమారి సుశీల, శ్రీయుతులు వి. పి. ప్రసాద్, బి ఎన్. రాము శశికుమార్, వై. గోపాలరావు ఇందులో నటించారు.

— వాసుకి

ఆట - పాట - మాట

లలితకళాదర్శిని

కూచిపూడి రంగప్రవేశం

కళాకారులు అంతస్తుకు సమానంగా వాయించిన శాస్త్రీయ విద్వాంసులారా రాగభావాను, కృతుల సాహిత్యార్థానికి న్యాయం వాయించారు. ఇటువంటి వారికి సకాలం కలుగచేస్తూ. సామాన్యులలో గీత అభిరుచిని రగ్గించే శ్రీ సంస్థ వ్యవస్థాపకులు డా॥ నూకల చిన్న సత్యనారాయణ. కార్యదర్శి శ్రీ బాగంటి కపాలీశ్వరరావు ఎంతైన అభినందనీయులు.

రమణ్, కల్యాణి, ఆనందిరాగాలాపనలో హృదయ స్పందన గానిచిందాయి. రాగ స్వరూపమును, జీవ స్వర్గాలను పోషించి, రాగభావాలను ప్రోత్సహించి సత్యంగా అంద చేశారు.

కుహాగణపతి(నాట)ఎంటరితి (హంసధ్వని) రామతుంద (వసంత) మధ్యమావతి తరువాదే (శిశ కాంతి) ప్రత్యేక స్థానాలు అందుకున్నాయి

ఆనందవతి నమోస్తుతే" (ఆర బి) శ్రీనివాసరావు (కర్ణాటక సంగీత [illegible]

మాయమవుతున్న సరుగుడు చెట్లు!

పెద్దాపురం జులై 9: పలాసా ఆటవీ ప్రాంత అటవీనంలో ఉన్న ప్రాంతాల సముద్ర దిబ్బలపై వేలాది ఎకరాల ప్రభుత్వ సరగుడు తోటలలోని సరిగుడు చెట్లను రాత్రులు దొంగతనంగా దడి తప్పడం లేకుండా రంపాలతో కోసి దుట్టు పట్టనున్న ప్రైవేటు వ్యక్తుల తోటల కలపతోపాటు రవాణా అవుతున్నవని విశ్వసనీయంగా తెలుస్తోంది.

అసలు ఈ తోటలపై అటవీ అధికారులు ఎంతవరకు భద్రత వహిస్తోంది అంతు చిక్కకుండా ఉంది. వీటిని సరిదిద్దాలంటే అధికారులు ఒక విభాగాన్ని నియమించడం చాలా అవసరమయింది. (క)

శ్రీముఖ లింగేశ్వర ఆలయ భూమి వ్యవహారం

పెద్దాపురం, జులై 9: శ్రీకాకుళం జిల్లాలో అతి ప్రసిద్ధి చెందిన శ్రీముఖ లింగేశ్వరి దేవాలయానికి 29 ఎకరాల పురాతన భూమి ఎండోమెంటు వారి అధీనంలో ఉంది. దానిని 6 సంవత్సరాల కౌలుకు పాట వేసం వేసే ఎద్దరికి విన్నంగా దేవాదాయ శాఖ అధికారులు దేవస్థానం అర్చకులు తమ్మనగారి నారాయణమూర్తికి సంవత్సరానికి 215 బస్తాల ధాన్యాన్ని లీజు కిచ్చారు. అయితే శ్రీ ముఖలింగం గ్రామస్థులు దానిని హెచ్చు ధాన్యం చెల్లిస్తామని దాని ద్వారా దేవాలయా దాయాభివృద్ధి జరుగగలదని దేవాదాయ శాఖాధికారులకు ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసుకున్న ఎట్టి చర్యలను తీసుకోలేదు

అసలు దేవాదాయ చట్టంలోని దేవాదాయ భూములు అర్చకులు సాగుచేయకూడదని అధికారులు పాటించకుండా ఉన్నారు దీనివలన ప్రతి సంవత్సరం దేవాలయానికి రు 10వేల నష్టం కలుగుతోందని, ప్రభుత్వం సత్వర చర్యలు తైకొని దేవాలయ భూములు రాబడిపై వేలం వేయాలని శ్రీ ముఖలింగం నేతాజీ యువజన సంఘం కార్యదర్శి అభ్యర్థిస్తున్నాడు. (క)

ఆంధ్రపత్రిక ఉద్యోగి శ్రీ కె. సుబ్బరాజు ఉద్యోగ విరమణ

విజయవాడ జూలై 9: శ్రీ కె. సుబ్బరాజు ఆంధ్రపత్రికలో కంపోజిటర్‌గా 20 సంవత్సరాలు ఉద్యోగంచేసి రిటైరుఅయిన సందర్భంలో ఆంధ్రపత్రిక ఉద్యోగులు ప్రీడ్రింకులు సభ జరిపి సత్కరించారు.

ఇందిరాకాంగ్రెస్ పి. పి ఐ. సి. పి. ఎం. కాంగ్రెస్(ఎస్). జనతా పార్టీల అగ్రనాయకులు ఒకేవేదికను పంచుకునేసందర్భాలు అరుదు జాతీయ యువజనోత్సవాల సందర్భంగా తీసిన ఈ అరుదైన చిత్రంలో ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధి. సి.పి.ఐ. నేత శ్రీ చంద్రరాజేశ్వరరావు, సి.పి.ఎం. నాయకుడు శ్రీ నంబూద్రిపాద్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఆనంద్‌శర్మ ఉన్నారు

రైతుకు ఋణం మంజూరులో పంట బీమాసొమ్ము మినహాయింపు

బొంబాయి జూలై 9: ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన కొత్తపంట బీమా పథకాన్ని రైతుల పంట రుణాలలోకి లోడించడం జరుగుతుందని భారత రిజర్వు బ్యాంకు జూను మాసపు పరపతి సమాచారసమీక్షలో తెలిపింది.

పంట కాలంలో రైతుకు ఇవ్వబడ్డరుణానికి 150 శాతం ఆ పంటపై బీమావసతి ఉంటుంది.

వరి, గోధుమ, తదితర తృణధాన్యాలపై రెండు శాతం, పప్పుధాన్యాలు నూనె పంటలపై ఒక శాతం బీమా పరిమితి ఉంటుంది. అది ఋణమిచ్చే సమయంలో మినహాయించుకోబడుతుంది

చిన్న రైతులు, మధ్యతరహా రైతులకు బీమాసొమ్ములో 50శాతం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చెరిసగం సబ్సిడీగా భరిస్తాయి అని ఆ సమీక్షలో తెలుపబడింది

ఈ పథకం ఈ ఏడు ఖరీఫ్ పంట కాలంలో అమలులోకి వస్తుంది. హామీలు కన్న పంట తగ్గితే, చెల్లింపుల్లో ఆ మేరకు తగిన మినహాయింపు ఉంటుంది తగ్గిన పంట విలువను, ఆ ప్రాంతపు హామీల పంటలో లెగించి. దానిని బీమా మొత్తంలో హెచ్చు వేసి ఆ మినహాయింపు నిర్ణయించబడుతుందని ఆ సమీక్షలో తెలుపబడింది నిర్ణీత ప్రదేశంలో గత ఐదేళ్ళలో హెక్టారుకు సగటు పంటలో 80 శాతం ఆ ప్రదేశపు పంట విలువగా పరిగణింపబడుతుంది. ఆ నిర్ణీత ప్రదేశాలను ప్రభుత్వం ప్రకటన చేస్తుంది. అది జిల్లా కావచ్చు. తాలూకా లేదా బ్లాకు లేదా ఇంకా చిన్న ప్రదేశం కావచ్చు

ప్రతి రాష్ట్రము ఒకటి రెండు కోట్ల వరకు అరంభ పెట్టుబడితో పంట బీమా పథకం నెలకొల్పుతుంది. బీమాలో మూడవ వంతుమేరకు రాష్ట్ర ప్రభుత్వం సహబీమా దాతగా ఉంటుంది. ప్రతి నిర్ణీత ప్రదేశం లోను సరిగా కోత ప్రయోగాలు జరిగేందుకు, వరికోతనలకుగాను ప్రతి పంట తాలూకు పలసాయ సమాచారాన్ని నిర్వహించేందుకు నిధుల నిర్వహణను పాగిస్తుంది.

1979 80 నుండి ఉన్న జనరల్ బీమా కార్పొరేషన్ పైలట్ పంట బీమా పథకం, 1985 ఖరీఫ్ కాలం నుండి తన సంహరించబడుతుందని ఆ సమీక్షలో తెలుపబడింది.

తూర్పు పడమర కలువవు

వాషింగ్టన్, జులై 9 "మేము పెళ్ళి చేసేసుకున్నాం. ఇదిగో సివిక్ మేరేజి సర్టిఫికేటు" అంటూ కుమారి రేణా మల్లికార్జున్ రెడ్ పాట్రిక్ రేనాల్డ్సును పిండపెట్టుకుని ఇంటికి వచ్చింది.

ఇంట్లోవాళ్ళూ మండిపడ్డారు అమ్రాన్ని చింపేసే తల్లి, తండ్రి. అన్నా కలిసి ఆమెను గదిలో నెట్టి తాళంవేసి, వారి వెంటపడ్డిన వారిని తరిమివేశారు.

ఆమె తండ్రి శ్రీ పి కె. మల్లికార్జున్ పాలుగేశుగా భారతీయ దౌత్య కార్యాలయంలో ఆర్థిక విషయ పరిశోధనాధికారిగా పనిచేస్తున్నారు దౌత్యనియమాల ప్రకారం ఆయనపై ఎలాంటి చర్య తీసుకోవడానికి స్థానిక పోలీసులన్నారు శ్రీ మల్లికార్జున్ వచ్చేనెల అమెరికాలో ఉద్యోగం గడువు పూర్తయి భారతదేశానికి చేరబోతున్నారు.

"ఆమె నా పదువు నా భార్య నేను ప్రేమిస్తున్నాను. నాకు చెందుతుంది" అన్నాడు 26 ఏళ్ళ రెనాల్డ్స్ కుమారి రేణాలో పాటు అతడు కంప్యూటర్ ఉద్యోగంచేస్తున్నాడు. రెండేళ్ళనాటి నేలల క్రితం వారికి పరిచయమైంది.

23 ఏళ్ళ రేణుక టీవద్దు, జ్యూడీస్ ఇలాంటి మోజులు ఎక్కువ మారి అమెరికా నాగరికతలో పడిపోతే భారతదేశానికి పంపివేస్తామని పెద్దవాళ్ళు హెచ్చరించారు. అందువల్ల ఆమె రెనాల్డ్సులో రహస్యంగా స్నేహంచేస్తూ వచ్చింది.

గత శుక్రవారం వ్యాయామానికని చెప్పి ఒక స్నేహితురాలితో కలిసి బయటికి వెళ్ళింది.

మేరిలాండ్ కౌంటీకోర్టులో పెళ్ళి వివాహం చేసుకుంది. మిత్రులు వద్దంటున్నా వినకుండా కొనాట్‌బూట్లు రెనాల్డ్సును ఇంటికి తీసుకువచ్చింది.

"ఆమె నాధార్య సోమవారంనాడు కొట్టి తెరవగానే మరోసర్టిఫికేటు తెచ్చుకుంటాను" అన్నాడు రెనాల్డ్స్ వాషింగ్టన్ పోస్టుపత్రికలో.

"తూర్పు తూర్పే పడమర పడమరే" అనే సత్యకథతో అప్పత్రిక ఈ కథనంలో విమర్శించింది.

ఆరునెలలకే మూతపడ్డ అనియత విద్యాకేంద్రం

అన్నవరప్పాడు, జులై 9: తణుకు తాలూకా పెరవలి సమీపంలోగల పల్లేశ్వరం గ్రామంలో గత జనవరిలో సుమారు 30 మంది నిరక్షరాస్యులు అక్షరాస్యులుగా మార్చాలని పట్టుదలతో అనియతవిద్యాకేంద్ర ప్రారంభించారు. కాని పట్టుమని 6 నెలలయినాకాకుండా దీనిని మూసివేశారు.

ఇన్‌స్ట్రక్టరు శ్రీ వి. ఉదయభాస్కరరావు జనవరి నుండి మే వరకు 5 నెలజీతం మంజూరు చేయలేదని, తణుకు అనియత విద్యాకేంద్రం మానిటరింగ్ ఆఫీసర్ శ్రీ వెంకట్ దీని కరణాసని ప్రమోజనం లేకపోతే విమర్శించేది కేంద్రాన్ని నడుపుట విరమించాలని తెలియజేశారు.

స్కూల్ ఫర్ ఫిజికల్లీ హాండీకేప్‌డ్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము భీమవరంలో మూగ మరియు చవిటి పిల్లలకు 1985-86 సంవత్సరము నుంచి స్కూలు ప్రారంభించేందుకు అనుమతి మంజూరు చేసింది బధిర మరియు మూగ విద్యార్థులను పరీక్షించి వారి సామర్థ్యము మేరకు ఆయా తరగతులలో చేర్చుకొనబడుదు స్కూలు ఈ సంవత్సరము జూలై నెలాఖరు నుంచి ప్రారంభం అవుతుంది. వివరాలకు ఈ క్రింది అడ్రెసుకు సంప్రదించండి.

జి రంగరాజు, ప్రెసిడెంట్

జి ఎస్. రామభద్రరాజు, కార్యదర్శి & కరస్పాండెంట్

ఎ. నరశింహరాజు, హెడ్‌మాస్టర్

టి. యస్. ఆర్ కళాశాల, భీమవరం.

తాడినాడ గ్రామ పంచాయితీ

టెండరు నోటీసు

ఆర్. ఓ. సి. నెం. 133/85 తేది 5.7.1985

కృష్ణాజిల్లా - పైడూరుపాడు పంచాయితీ సమితి తాడినాడ గ్రామపంచాయితీకి యీ దిగువ షెడ్యూలులో తనిపుపరచబడిన సామాగ్రిని సప్లయిచేయు నిమిత్తం సీలువేసిన టెండరు తి 15-7 1985 ఎ నేటి శోణవారం సాయంత్రం గం॥ 3.00 ల వరకు కోరబడుచున్నవి అదేరోజు సాయంత్రం గం॥ 3-30లకు టెండరుదార్ల సమక్షమున తెరువబడును యింకా వివరములు యీ కార్యాలయము పనిచేయు వేళలో తెలుసుకొనవచ్చును. మరియు అధికారిక్ష్య దీర్పు నుండి మాత్రమే టెండరు స్వీకరించబడును

పి. డ్యూ. లు

ఎ. నెం.	సామాగ్రి వివరాలు	డిపాజిట్ చేయవలసిన దరావతు
		రూ. పై.
1.	సింగిల్ ట్యూబులైటు వీధి దీపములు పూర్తి సెట్టు ఒకటికి	200-10
2.	వీధి దీపములకు కావలసిన ఎలక్ట్రికలు సామాగ్రి 1985-86 నకు లిస్టు దాఖలా సప్లయి చేయుట.	200-00
3.	స్టేషనరీ మరియు క్రాకరీ సామానులు 1985-86 సం॥నకు లిస్టు దాఖలా సప్లయి చేయుట.	100-00
4.	పబ్లిక్ హెల్త్ అర్టికల్సు 1985-86 సం॥నకు లిసు దాఖలా సప్లయి చేయుట.	100-00

(సం) ఎన్. నాగేశ్వరరావు,

కార్యనిర్వహణాధికారి.

పశ్చిమ గోదావరిలో వృత్తి విద్యలలో శిక్షణ

ఏలూరు, జులై 9: విద్యావంతులైన నిరుద్యోగులకు వృత్తి విద్యలలో శిక్షణ యివ్వడానికి రు. 30 లక్షలు ఖర్చుచేస్తారు. కంప్యూటర్ శిక్షణ, టి. వి., రేడియో ఆటోమొబయిల్ శిక్షణ మొదలయిన వాటిని సాంఘిక సంక్షేమ భవనం కాంప్లెక్స్‌లో నిర్వహిస్తారని జిల్లా కలెక్టర్ శ్రీ పి. కె. అగర్వాల్ చెప్పారు.

లేన్ మార్కెటింగ్ కేంద్ర ప్రారంభోత్సవ సభకు అధ్యక్షత వహించారు. ఎదుర్వం రు. 8 వేలు వర్కింగ్ పెట్టుబడి క్రింద యిచ్చిందని నిరుద్యోగులయిన శ్రీదా. దా వి వి ఉపయోగించుకొనవచ్చునని అన్నారు

లేనులో శిక్షణ పొందిన 90 మంది శ్రీల ప్రయోజనార్థం ఈ కేంద్రాన్ని ప్రారంభించారు

శిక్షణ కాలంలో ఒక్కొక్కరికి రెండు వందల రూపాయల ఉపకార వేతనం యిచ్చారు.

కలెక్టరు సతీమణి స్వాతి అగర్వాల్ కేంద్రాన్ని ప్రారంభించారు.

నెట్వీనీ ఎగ్జిక్యూటివ్ అధికారి శ్రీ రామకృష్ణారావు ప్రసంగించారు

డి ఎ ఆర్. ఓ. శ్రీ యం. రామవయ్య, ఎస్. సి, కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ అధికారి శ్రీ జి. మోహనరావు ప్రసంగించారు.

మహిళా సంక్షేమ అధికారిణి శ్రీమతి టి. బ్రహ్మవతి స్వాగతం చెప్పారు (వి)

గూడూరు 2వ వార్డు ఉపఎన్నికలో తె. దే. అభ్యర్థిగెలుపు

గూడూరు జులై 9: గూడూరు పురపాలక సంఘానికి జరిగిన ఉపఎన్నికలో తెలుగుదేశం అభ్యర్థి గెలుపొందాడు. ఈ పురపాలక సంఘంలోని 2వ వార్డుకు జరిగిన ఉపఎన్నికలో తె. దే. అభ్యర్థి అయిన శ్రీ దేవూడి రామచంద్రరావు 481 ఓట్ల తేడాతో గెలుపొందాడు. శ్రీ రామచంద్రారెడ్డికి 930 ఓట్లు రాగా సి. పి. ఐ (ఎం)కు చెందిన షేక్ కలేషాకు 469 ఓట్లు మాత్రమే వచ్చాయి కాంగ్రెస్ (ఐ) అభ్యర్థి శ్రీ మద్దినయ్య పోటీలో ఈ ఉపఎన్నిక అవసరమైంది.

ఎ. సి. బి. వలలో బలయపల్లి సబ్ ఇన్‌స్పెక్టర్

బలయపల్లి సబ్‌ఇన్‌స్పెక్టర్‌ను నెల్లూరు అవినీతి నిరోధకశాఖ (ఎ. సి. బి) డి ఎస్ పి. శ్రీ ఇ దాసు బహుమానం నిమిత్తం వేసి పట్టుకున్నారు ఎస్ ఐక్కయ్య అనే వ్యక్తివద్దనుండి 50రూపాయలు లంచం తీసుకుంటుండగా ఆ సబ్‌ఇన్‌స్పెక్టర్‌ను పట్టుకోవటం జరిగింది కడపటి గ్రామంలో రెండు హరిజనవర్గాల కొట్లాట సందర్భంగా ఒకవర్గానికి అనుకూలపడేందుకు ఆ సబ్ ఇన్‌స్పెక్టర్ లంచం తీసుకున్నట్లు తెలుస్తున్నది. (క)

రాజోలులో తె. దే. కార్యకర్తకి సైకిల్ బహుమతి

రాజోలు, జులై 9: శాసనసభ ఉప సభాపతి శ్రీ అల్లూరి వెంకట సూర్యనారాయణరాజు ఇక్కడి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ ముఖ్య కార్యకర్త అంగ సైకత్యాడు, శేషవదాసు పాలెం వాస్తవ్యుడు శ్రీ మందా కొండలరావుకు ఒక కొత్త బి ఎస్ ఎ. సైకిల్‌ను బహూకరించారు

ఇదే రీతిగా ప్రతీ సంవత్సరం ఒక ముఖ్య విడుదేవ. కార్యకర్తకు బహుమతి యివ్వనున్నట్లు శ్రీ కొండలరావు 1983, 85 శాసనసభ ఎన్నికలలోనూ 1984 లోక్‌సభ ఎన్నికలలోనూ తన అవిటి కాలుతోనే తెలుగుదేశం పార్టీ విజయానికి అవిరళ కృషి సల్పి పార్టీ కార్యకర్తలు మన్ననలందుకొని తెలుగుదేశం పార్టీ దిన్నమైన బలాన్ను బహుమతిగా పొందారు జిల్లా తెలుగుదేశం పార్టీ కన్వీనర్ శ్రీ వి. చినవెంగళరెడ్డి ఉపసభాపతి బహుమతిని, కార్యకర్త కార్యదీక్షను కొనియాడారు (క)

★ వాషింగ్టన్‌లో నెక్‌చంద్ గార్డెన్

వాషింగ్టన్ జులై 9: అమెరికా రాజధానిగా పేరుపొందిన వాషింగ్టన్ మ్యూజియంలో "నెక్‌చంద్ గార్డెన్"ను శాశ్వత ప్రాతిపదికపై నెలకొల్పనున్నారు.

డిసెంబర్‌లో నెక్‌చంద్ నిర్మించిన శిల్పవనం పద్ధతిలోనే ఈ నెక్‌చంద్ గార్డెన్ రూపొందించబడుతుంది.

ఈ పనానికి 10 లక్షల డాలర్ల విలువగల ముడిసరుకులను, పేపరును అందజేయటానికి 25 మంది కంట్రాక్టర్లు ముందుకు వచ్చారు.

నెక్‌చంద్ గార్డెన్‌లో ఒక రోడ్డు వనివాడు, చేతికందిన రాళ్ళు, రప్పలు, పింగాణి పెంకులు, గాజుముక్కలు వగైరాని వ్యర్థ పదార్థాలన్నిటినీ జేర్చి వాటిని ఎనుగులు, గురాలు, కుక్కలు సక్కలు ఒకచేమిటి వివిధ ఆకారాలలా పేర్చటం అతని హాబీ.

ఈ పురంగా తయారు చేసిన 20 వేల జంతువులు, పక్షుల్ప్రాణులతో అతను తన డిపోర్‌లో ఒక శిల్పవనాన్ని ఏర్పాటుచేశాడు. 12 ఎకరాల విస్తీర్ణంగల ఈ వనాన్ని రోజూ రెండు వేల మంది దర్శిస్తుంటారు.

అమెరికాలో ప్రస్తుతం జరుగుతున్న భారత ఉత్సవాలలో భాగంగా వాషింగ్టన్ నిర్మిస్తున్న మ్యూజియంలో ఇప్పుడు నెక్‌చంద్ గార్డెన్‌ను నెలకొల్పనని నిర్ణయించాడు. శిల్పవన నిర్మాణాన్ని మానవత్వాన్ని ప్రేరేపించే కార్యక్రమంలో నెక్‌చంద్‌కు సహాయపడ వలసిందిగా ప్రోత్సహించటం జరుగుతుంది.

విశాఖ కళాకారులకి సుబ్బరామరెడ్డి ప్రోత్సాహం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విశాఖపట్నం, జులై 9: "విశాఖపట్నం ఉత్తమ నటులు కాని, ఉత్తమ గాయకులు కాని, ఉత్తమ నర్తకులు కాని వుంటే వారికి సినిమాలో అవకాశం కల్పించడానికి నాపలుకుబడి ఉపయోగిస్తా" అని కేంద్ర ఫిల్మ్ సెన్సార్ బోర్డు సభ్యుడు శ్రీ టి. సుబ్బరామరెడ్డి వాగ్దానం చేశారు విశేషంగా ప్రతిభ కలిగి సగటు రంగం పుండి పోయిన కళాకారులు అనేక మంది మన సమాజంలో వున్నారు. వారి ప్రతిభ వ్యక్తం అవడానికి అవకాశాలు దొరకాలి. అవకాశాలు దొరికితే ప్రతిష్ఠనటులు అవవచ్చు. అని శ్రీ రెడ్డి అన్నారు విశాఖలోని "డ్రెడ్జింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా" ఉద్యోగుల "కల్చరల్ ఎసోషిఏషన్" వారి వార్షిక సమావేశంలో ముఖ్య అతిథిగా శ్రీ రెడ్డి పాల్గొన్నారు. కార్పొరేషన్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ శేషన్ ఎస్ కె సోమయాజులు సమావేశానికి అధ్యక్షత వహించారు.

శ్రీ రెడ్డి ప్రసంగిస్తూ "డ్రెడ్జింగ్ కార్పొరేషన్ కేవలం ఇంజినీరింగ్ సంస్థ వీరలో ఇంతమంది కళాకారులు పుండడం విశేషం శేషన్ సోమయాజులు ఇంతమంది కళాకారుల్ని ప్రోత్సహిస్తున్నందుకు వారిని అభినందిస్తున్నాను విశాఖపట్నంలోనూ, విశాఖ జిల్లాలోనూ చిత్రనిర్మాణం చేయడానికి అనేకమంది ఫిల్మ్ పొడ్యూసర్లు ఇక్కడికి వస్తున్నారు. కనుక మీ "కల్చరల్ ఎసోసిఏషన్"లో ఎవరయినా ఉత్తమ కళాకారులు వుంటే వారికి సినిమాలో అవకాశం కల్పించడానికి నాపలుకుబడి వినియోగిస్తా" అని శ్రీ సుబ్బారామరెడ్డి కరతాళధ్వనుల మధ్య ప్రకటించారు. కార్పొరేషన్ వారి "కల్చరల్ ఎసోసిఏషన్" వారికి రూ 5 వేలు విశాఖం ఉత్తమ కళాకారులకి ఏటా ఈయడానికి ఒక "రోలింగ్ షీల్డు" బహూకరిస్తున్నట్లు శ్రీ సుబ్బారామరెడ్డి సభలో ప్రకటించారు

నగరాభివృద్ధి సంస్థ (వుడా) చైర్మన్ శ్రీ డి.వి సుబ్బారావు ప్రసంగిస్తూ శ్రీ సుబ్బరామరెడ్డి విశిష్ట కీర్తిని కొనియాడారు. "దేశంలో అనేక మంది దాతలను చూడాను, వారంతా అర్థంచిన వారికి విరాళాలు ఇచ్చారు. శ్రీ సుబ్బారామరెడ్డి వారందరి కన్నామిన్న అనిపించుకున్నారు అన్నారు.

సంస్థ అధ్యక్షుడు శేషన్ సోమయాజులు ప్రసంగిస్తూ సివిజీలలో తను ఏ రంగంలో పున్నా సాంస్కృతిక రంగంలో కొంత పాల్గొంటూ ఉండాలని. దేశ సంస్కృతి తెలియచేసేది సాంస్కృతిక రంగం అని అన్నారు. "కల్చరల్ ఎసోసిఏషన్" అధ్యక్షుడు శ్రీ ఎ. పి. ఫిట్టల్ కార్యదర్శి శ్రీ ఎమ్. సూర్యనారాయణ కూడా ప్రసంగించారు ముఖ్య అతిథులకి శ్రీమతి చంద్రా సోమయాజులు బహుమతులు అందచేశారు సభానంతరం కొన్ని సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయబడ్డాయి.

విశాఖరోడ్‌పై తిరిగే పశువుల నిర్బంధం

విశాఖపట్నం, జులై 9: ప్రధానమైన రోడ్లపై విహరిస్తూ వాహనాల రాకపోకలకి అడ్డంకులకి గురిచేస్తున్న పశువులపై పోలీసులు దాడులు ప్రారంభించారు గత నెలలో ఈ విధంగా రోడ్లపై విహారం చేస్తున్న 82 పశువుల్ని పట్టుకొని మునిసిపల్ పౌండ్ పౌండ్"లో నిర్బంధించారు "స్పెషల్ ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేటు" అధికారాలు కలిగి వున్న పోలీస్ సూపరింటెండెంటు శ్రీ పి. రామచంద్రయ్య వాటిపై రూ. 750లు జరిమానా విధించి వాటి యజమానులవద్ద వసూలు చేశారు. 27 పశువులు, వాటి యజమానులు ఇంకా రాకపోవడంవలన, నిర్బంధంలో వున్నాయి. రోడ్లపై విశృంఖలంగా విహరించడానికి పశువుల్ని వదలకూడదని ఆ విధంగా వదిలితే వాటి యజమానులపై పెద్దగా జరిమానాలు విధించడం జరుగుతుందని పోలీస్ సూపరింటెండెంటు (విశాఖ అర్బన్) శ్రీ పి. రామచంద్రయ్య పశువుల యజమానుల్ని హెచ్చరించారు

ప్రధానితో భజన్‌లాల్ సమావేశం

న్యూఢిల్లీ జులై 9: హర్యానా ముఖ్యమంత్రి శ్రీ భజన్‌లాల్ నిన్న ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీని కలుసుకున్నారు.

హర్యానా ముఖ్యమంత్రిపై ప్రతిపక్షం వారు తీవ్రమైన అవినీతి, లంచం ఎగ్గి పాతంటు సంబంధించిన అరోపణలు చేసిన తరువాత శ్రీ భజన్‌లాల్ ప్రధానిని కలియడం యిదే మొదటిసారి.

క్రీడారంగం:

ప్రపంచ చదరంగంలో కార్పొవ్‌కు ప్రథమ స్థానం

బెల్‌గ్రేడ్, జులై 9: ప్రపంచ చదరంగం సమాఖ్య (ఎఫ్ ఐ డి ఇ) జులై 1 నాటి కొత్త రేటింగ్ జాబితాలో సోవియట్ గ్రాండ్‌మాస్టర్ అనటోలీ కార్‌పొవ్ అగ్రస్థానం పొందారు.

ప్రపంచ చదరంగం ఛాంపియన్‌షిప్ పోటీలో అతని ప్రధాన సవాలుదారు అయిన గ్రాండ్‌మాస్టర్ గ్యారీకాస్పరొవ్ రెండవ స్థానంలో ఉన్నారు కార్పొవ్‌కు 2720 కాగా కాస్పరోవ్‌కు 2700 రేటింగ్ వేయబడింది.

వెనుకటి జాబితాలో శ్రీ కాస్పరొవ్ శ్రీ కార్పొవ్‌కన్న అధికంలో ఉన్నారు ప్రపంచ చెస్ హాల్‌లోని పలితాలను బట్టి ఈ రేటింగ్ మారింది.

హాకీ సస్పెన్షన్: ఇద్దరు భారతీయులపై రద్దయే అవకాశం

బొంబాయి, జులై 9: అంతర్జాతీయ హాకీ సమాఖ్యచే సస్పెండు చేయబడిన అడుగడు భారతీయ క్రీడాకారులలో కనీసం ఇద్దరికి శ్రీ హరీందర్‌సింగ్, శ్రీ బిక్కెన్ సింగ్‌లకు ఆ ఉత్తర్వులు రద్దు అయ్యే అవకాశం కనిపిస్తోంది సమాఖ్యకార్యవర్గం రానున్న అక్టోబరులో బరోలోనా (స్పెయిన్)లో సమావేశం అయినప్పుడు ఇది రద్దు కావచ్చునని ఆశింపబడుతోంది.

సమాఖ్య అధినేత శ్రీ ఎటినే గ్లిచిచ్ భారతీయ హాకీ సమాఖ్య మాజీ అధ్యక్షుడు ప్రస్తుతం అంతర్జాతీయ సమాఖ్య ఉపాధ్యక్షుడునయిన శ్రీ ఎ.ఎం. రామస్వామిల మధ్య జరిగిన సుదీర్ఘ చర్చల ఫలితమిది. శ్రీ రామస్వామి ఇటీవల బరోపా వెళ్ళినప్పుడు ఈ చర్చలు జరిగాయి.

శ్రీ రామస్వామి లండన్ నుండి మద్రాసు తిరిగివస్తూ భారతీయ హాకీ సమాఖ్య గౌరవ కార్యదర్శి శ్రీ కిషన్ లాల్ పంపికి ఈ సస్పెన్షన్‌ల విషయంలో అంతర్జాతీయసమాఖ్య వైఖరిలో మార్పును గురించి తెలియజేశారు.

దేశ ఘనతపట్ల బ్రిటిష్ ఆటగాని శ్రద్ధ

బర్మింగ్‌హం, జులై 9 అంతర్జాతీయ అథ్లెటిక్స్ 3000 మీటరు పోటీలో బ్రిటన్‌కు చెందిన ప్రపంచ రికార్డుదారు స్టెవ్ ఓవెట్ తన స్వంత మనతకన్న తన దేశ ఘనతకు ఎక్కువ ప్రాముఖ్యం ఇచ్చారు.

ఆదివారం జరిగిన పోటీలో తాను, తన బట్టు సహచరుడునైన డెవ్‌లెవిస్ అత్యధికమైన పాయింట్లు పొందేలా ప్రయత్నించాడు.

పందెంలో ముందు ఉన్న వీరిద్దరు ఎప్పటికప్పుడు తమ మధ్యనున్న ముడు వెనుకటు మార్చుకుంటూ చివరికి ఇద్దరూ కలిసి దాదాపు ఒకే సమయానికి గమ్యానికి చేరి తూడు జర్మనీకి చెందిన ఫ్రాంక్ మీన్‌పై గెలిచారు. ఇద్దరూ 7 నిముషాల 49.83 సెకండ్లలో గమ్యం చేరినప్పటికి శ్రీ ఓవెట్ అతి స్వల్ప వ్యవధితో ముందు చేరారు.

సియోల్, జులై 9, పశ్చిమ జర్మనీ డిప్యూటీ చాన్సలర్, విదేశాంగ మంత్రి హాన్స్ డిరిచ్ జెన్‌చర్ దక్షిణ కొరియాలో నాలుగు రోజుల అధికార పర్యటన అనంతరం నే దిక్కడి నుంచి న్యూ ఢిల్లీకి బయలుదేరి వెళ్ళారు.

★ జపాన్ స్త్రీలు కోరుకునే ఆదర్శ పురుషుడు.

పురుషుడు ప్రత్యేకంగా అందగాడు కాకున్నా, కొంత కర్తృత్వం వున్నా పృథగిత్తుడు, పోజులరాయుడు కాకున్నా వాస్తవిక ఆలోచనల గలవాడుగా ఉండాలి. స్త్రీల కలలోని పురుషుడు ఇలా వుంటాడు. ఇటీవల జపాన్‌లో జరిగిన సర్వే వరిశాల పురుషుల వ్యక్తిత్వాలకు సంబంధించి స్త్రీల అభిప్రాయాలు ఇంకా ఇలా వున్నాయి సువ్వనపెదలలో ఉండి మిగతదినా నూక్ష్మగ్రాహిగా వుండాలి. దీనివాడైనా తన్ను తాను పోషించుకోగలవాడై వుండాలి. సంపన్నుడు కాకున్నా అలావాడిగా వుండాలి. వివాహసంబంధాల నిర్వాటుచేసే ఓనంస్థ 1400 మంది స్త్రీల అభ్యర్థనలను పేరరిపుగా విచ్చిన అభిప్రాయాల నమసరించి వారి ఊహలలోని ఆదర్శ పురుషులు వారికి పెళ్ళయిన సంవత్సరాలు పెరగాలనూ, అదనుండి ఎనిమిది అంగుళాలు ఎత్తుగానూ వుండి సుమారు వార్షిక ఆదాయం 1.75,00 రూపాయలు గలవాడై వుండాలి. అంతే కాదు-అతడు వివాహితుడై వుండాలి, తలిదండ్రులతో కలిసికాక, వేరు కాపురానికి సిద్ధమై వుండాలి.

పోలీసుల దత్తుడు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జులై

ఏ తల్లి కన్న బిడ్డో వీడు. . . ఎవరికీ తెలియదు. ముద్దుముద్దు మాటల్ని మూటకట్టుకున్నవాడు . . . వయసుకి పసివాడు, అందులోనూ అందమైనవాడు. "కరకు గుండెలు"గా పేరు పొందిన పోలీసుల మనసుల్ని సైతం ఆకట్టుకున్నాడు.

మూడు నాలుగు నెలల క్రితం... లక్డీకాపుల్ ప్రాంతంలో ఓ చిన్నకు రాయి తప్పిపోయి గట్టిగా ఏడుస్తూ తనవారికోసం వెదుకుతున్నాడు. తనని విడిచిపెట్టి వెళ్ళిపోయిన తనవాడు ఎక్కడయినా కనిపిస్తారేమో అన్న ఆశ వాడి కళ్ళలో చివరికమైపోయింది. దారిలో అటుగా ముందు కేస్తున్నాడు వేగంగా వచ్చే వాహనాలను సైకం లెక్క చేయకుండా,

అలా నడుస్తూ వెళ్ళి సైఫాబాద్ పోలీస్ స్టేషన్ సమీపంలోని అటోరిక్షా స్టాండులో నిలబడి గుక్కపట్టి ఏడుస్తున్నాడు ఆకుర్రాడు. దారిన పోయేవారంతా ఆగి అతని వివరాలను కనుక్కొనే ప్రయత్నంచేసినా వివరాలేకపోయింది. కాగి నోటి నుంచి కేవలం "అమ్మ" అనే మాటే వచ్చేది.

అతడు గమిమాడటం చూసి సైఫాబాద్ పోలీసులు ఈ విషయాన్ని ఆరా తీశారు. అయినా ఆ కుర్రాడు ఎవరి కాలాలో తెలిసికోలేకపోయాడు. తన పేరడిగితే దిక్కులు చూస్తాడు లేదా తెలియదని తలూపిస్తాడు. దాంతో పోలీసులు సర్వికిమాముగా-గూడ ఈ కుర్రవాడి వివరాలను ప్రకటించారు. అయినా కుర్రాడి తల్లి దండ్రులెవరూ రాకపోవటంతో వాణ్ణి తామే పెంచుకుందామన్న నిర్ణయానికి వచ్చారు సైఫాబాద్ పోలీసులు. ఆ నిర్ణయాన్ని వెంటనే అమలులోకి తెస్తూ ఆ కుర్రవాడికి "శ్రీమ" అనే పేరు పెట్టి దత్తత తీసుకున్నారు.

పోలీసు స్టేషనులోనే పుంచి శ్రీనుని పెంచితే మానసిక స్థితి మరో దారికి వెళ్తుందని భావించి ఒక అయాని నియమించి ఇంట్లోనే ఉంచారు. శ్రీనుకి అన్ని రకాల సౌకర్యాలను చేకూర్చారు, అతని సంరక్షకురాలికి జీతం నెలా జీతమిస్తున్నారు. ఇటీవలే పోలీసులు అతణ్ణి ఓ కిండర్‌గార్డన్ స్కూల్లో చేర్చారు. "బాలా చదువు యిం బాగుంది వీలప్పుడు మా శ్రీనుకి కితాబు ఇచ్చారు" అంటూ వాళ్ళు మురిసిపోతున్నారు. ఒకవేళ అతని తల్లిదండ్రులెవరో తిరిగి ఇచ్చేస్తామని కూడ చెప్పిన పోలీసులు శ్రీనుని ఒక బాధ్యతయిత పౌరుడిగా పెంచి పెద్దవాడ్ని చేయడానికి కృషి చేస్తున్నారు.

12 న బందరులో ముఖ్యమంత్రి కార్యక్రమం

బందరు, జులై 9: ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు 12 వ తేదీ ఉదయం 9.10 కి రుద్రవరంలో రెసిడెన్షియల్ పాఠశాల సముదాయానికి శంకుస్థాపన. 10 గంటలకు పోలీసు మైదానంలో బహిరంగ సభకు, ఎట్లూరు సంపర్కం 11.10 కి పురమందిరంలో "పరిశ్రమపెన్న పాఠాలు" అనే పుస్తకావిష్కరణ మధ్యాహ్నం 3 గంటలకు హిందూ కళాశాల ఆడిటోరియంలో జరిగే 11 వ రాష్ట్ర ఎన్ జి ఓ. ల మహాసభలో పాల్గొని సాయం తం 4 గంటలకి హైదరాబాదులో గన్నవరం వెళ్ళి అక్కడనుండి హైదరాబాదు వెళతారని జిల్లా పౌర సంబంధాధికారి కార్యాలయం అందజేసిన సమాచారంవల్ల తెలుస్తోంది. (వి)

(రేపు కాలం తరువాయి)

జిల్లాపరిషత్తు ఇందులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ప్రజలు కోరుకున్నారు

యీ పాఠశాలలు దసుబంధంగా ఒకటి కాలరు. ఒకటి పరిశరలకు వెనుకబడ్డ తరగతుల విద్యార్థులకు హాస్టళ్లు ఉన్నాయి అందు ఒక్కొక్కదానిలో 40మందికి స్థానం వుంది. దూరప్రాంతాల నుంచికూడ విద్యార్థులు యీ సౌకర్యం వినియోగించుకొంటున్నారు. (క)

సెయింట్ మార్క్స్ లూథరన్
జూనియర్ కళాశాల
చర్చి కాంపౌండ్, చీరాల-523 157
(గుర్తింపబడిన మైనారిటీ సంస్థ)
స్థాపితం: 1922

ఇంగ్లీషు హిందీ, సంస్కృతము, సిలబస్ పద్ధతులలో జూనియర్ లెక్చరర్లు మరియు లైబ్రేరియన్ ఉద్యోగాలకు ఇంటర్వ్యూ, అర్హత మరియు అనుభవము వివరాలతో దరఖాస్తులు ఈ దిగువ సంతకం చేసిన వారికి 25-7-1985 తేదీలోగా చేరవలసిన అభ్యర్థనింపబడుచున్నవి.

అర్హతలు:

1. జూనియర్ లెక్చరర్లు: కనీసం మొత్తం 60% మార్కులతో సంబంధిత సబ్జెక్టులలో పట్టు లేదా సెకండ్‌క్లాసు మాస్టర్స్‌డిగ్రీ పొందివుండవలెను.
2. లైబ్రేరియన్: గ్రాడ్యుయేట్ అయివుండి లైబ్రరీ సైన్సులో డిగ్రీ లేక డిప్లమో పొందివుండవలెను.

పర్యేవులో వున్న అభ్యర్థులు తమ దరఖాస్తులు వారి పై అధికారుల ద్వారా పంపవలెను. దరఖాస్తు నకళ్లను జిల్లా విద్యాశాఖాధికారి, పశ్చిమగోదావరి, ఒంగోలు వారికి రీజనల్ జాయింట్ డైరెక్టర్ ఆఫీసు, బోర్డు ఆఫ్ ఇంటర్ మీడియట్, గుంటూరు-4 వారికి పంపవలెను.

అర్హతలు మరియు అనుభవము ననుసరించి జీతము ఉండును.

చీరాల. 8.7.1985. } (సం) కె. జె. రావు, సెక్రటరీ.

భారత ప్రభుత్వము
డిపార్టుమెంట్ ఆఫ్ అటామిక్ ఎనర్జి
హెవీ వాటర్ ప్రాజెక్టు
ప్రకటన నెం. 4/85

హెవీ వాటర్ ప్రాజెక్టు, మణుగూరు-507 117, ఖమ్మం జిల్లా (ఆం.ప్ర) కాలపు ఇండస్ట్రియల్ ఎస్టాబ్లిషమెంట్ నందు ఈ దిగువ తెల్పిన శాశ్వతేతర ఉద్యోగములకు దరఖాస్తులు కోరబడుచున్నవి.

ఉద్యోగం పేరు: డ్రైవర్ గ్రేడు I.

ఖాళీల సంఖ్య: 9 (ఎస్ సి, వారికి 1 మరియు ఎస్. టి. వారికి 1 కేటాయించబడినవి.)

జీతపు స్కేలు: రు. 260-6.326-ఇది-8-350.

వయస్సు: 1-7-1985 నాటికి 45 ఏండ్ల లోపు వుండాలి.

కనీస అర్హతలు మరియు అనుభవం:

తేలికపాటి / భారీ మోటారు వాహనములను నడపటానికి చెల్లుబాటులో గల సక్రమమైన డ్రైవింగ్ లైసెన్సుతోపాటు రెండేండ్ల అనుభవం గల్గి వుండాలి. రోజువారీ పారమును ఇంగ్లీషులో వదువుట & టైప్ చేయగల్గివుండాలి, పెట్రోలు మరియు డీజిల్‌తో నడుపబడు వాహనములకు ఈ దిగువ తెల్పిన మామూలు మరమ్మత్తులు చేయగల్గి వుండాలి.

(1) పుయల్ పంప్ మరియు కార్బొరేటర్‌ను బయటికి తీసి పెట్రోలు లైనును శుభ్రపరచాలి, (2) మాస్టర్ సిలిండర్ ఆయిల్ సీల్స్ మరియు హోస్ పైపులను తనిఖీ చేయాలి. (3) పుయల్ పంప్ మెకానిజం (4) బ్యాటరీ కేబుల్స్ తనిఖీ చేయాలి. (5) లైట్ల ఫ్యూజులను తనిఖీ చేయాలి, (6) స్పార్క్ ప్లగ్స్ మార్చాలి. (7) భారీ వాహనాల విషయంలో పుయల్ పంప్, వీల్ మరియు ఆయిల్ ఫిల్టర్‌ను తనిఖీ చేయాలి. (8) ప్రెషర్ గేజులను తనిఖీ చేయాలి. (9) పుయల్ ఇన్‌జెక్టర్ లైను ప్రైమింగ్.

దరఖాస్తులు తెల్ల కాగితంపై ఈ క్రింది వివరాలు పైపుకేసి, అడ్మిన్ స్ట్రేటివ్ ఆఫీసర్, హెవీ వాటర్ ప్రాజెక్టు మణుగూరు పోస్టు, ఖమ్మం జిల్లా, (ఆం.ప్ర.), పిన్: 507 117 నకు 1985 జులై 31 నాడు లేదా అంతకు ముందుగా చేరునట్లు పంపవలెను.

1) ప్రకటన నెంబరు మరియు ఏ ఉద్యోగమునకు దరఖాస్తు చేస్తున్నారు (2) పూర్తి పేరు (ఇంటి పేరుతో ప్రారంభించి పెద్దవరుసలో) (3) తండ్రి పేరు (4) పుట్టిన తేది (5) జాతీయత (6) వివాహితులా / అవివాహితులా (7) కార్యకరపు చిరునామా (8) ఉత్తర ప్రత్యుత్తరాలకు చిరునామా (9) ఎస్.సి/ఎస్.టి. నకు చెందినవారా (అయినచో, కులం / తెగ పేరు) (10) విద్యార్హతలు (సాంకేతిక అర్హతలతోపాటు) పాసైన పరీక్ష, పాసైన సంవత్సరం, యూనివర్సిటీ లేదా బోర్డు పేరు, పొందిన తరగతి / గ్రేడు వివరాలు తెలియపర్చాలి, (11) పర్యవేక్షించిన ఉద్యోగాల వివరాలు, ఎప్పటికప్పుడు పొందిన జీతాలు (యజమాని పేరు, సర్వీసు యొక్క కాలం, విషయ స్వభావం మరియు ఉద్యోగం వదలడానికి గల కారణాలు తెలియపర్చాలి. (12) పెన్షనర్ అయివున్న పక్షంలో పెన్షన్, గ్రాట్యుటీ వగైరాల వివరాలు (13) ఇద్దరు మధ్యవర్తుల (బంధువులు కాకూడదు) పేర్లు మరియు చిరునామా (14) DAE లేదా దాని అనుబంధ యూనిట్లలో ఎక్కడైనను నియమింపబడివున్నవారి వివరాలు అనగా బంధువుల పేర్లు హోదా, యూనిట్ వగైరా (15) జతపరిచిన పోస్టల్ ఆర్డర్ల నెంబరు మరియు విలువ (16) జతపర్చిన డాక్యుమెంట్ల జాబితా (17) తన దరఖాస్తు విషయంలో అభ్యర్థి ఇవ్వగోరు ఏవైనా ఇతర సమాచారం (18) అభ్యర్థి సంతకం.

దరఖాస్తులోపాటు (i) విద్యార్హతల జాబితా మార్కు షీట్ల సర్టిఫికేట్లు కాపీలు (ii) పుట్టిన తేది (iii) అనుభవం (iv) ఎస్ సి/ఎస్ టి (ఎస్ సి/ఎస్. టి. వారికి మాత్రమే వర్తించును) కులధృవీకరణ (v) డిపెన్సు సర్టిఫికేట్ సర్టిఫికేటు (ఒరిజినల్) (మాజీ సైనికుల ఉద్యోగులకు మాత్రమే వర్తించును) ఇవన్నీ కేంద్ర / రాష్ట్ర ప్రభుత్వ గజిటెడ్ ఆఫీసర్ చే అటెస్ట్ చేయబడి వుండాలి. (2) కేంద్ర/రాష్ట్ర ప్రభుత్వగజిటెడ్ అధికారులనుండి పొందిన రెండు కాలర్ సర్టిఫికేట్లు (ఒరిజినల్) (3) అటెస్ట్ చేయబడివున్న పాస్‌పోర్టు సైజు ఫొటో ఒకటి మరియు (4) పి.డి. అకౌంట్స్ ఆఫీసర్, హెవీ వాటర్ ప్రాజెక్టు, మణుగూరు పేర్న పొందిన రు. 2/- (ఎస్ సి / ఎస్ టి అభ్యర్థుల విషయంలో 0.50 పైసలు) విలువ గల క్రాస్ గుడియన్ పోస్టల్ ఆర్డర్ (బాపను చేయబడదు). పిది నిర్బంధంలో తరలోయిన అసహాయస్థితిలో వున్న డిపెన్సు సర్వీసు వ్యక్తులు తమ దరఖాస్తులతో పోస్టల్ ఆర్డర్లు జతపరచవలసిన అవసరం లేదు. ఇతర వివరాలన్నీ అందరికీ సమానమైనప్పుడే ఎస్ సి/ఎస్ టి అభ్యర్థులు, మాజీ సైనికోద్యోగులు, అసహాయస్థితిలో వున్న డిపెన్సు సర్వీసు వ్యక్తులు, పిది నిర్బంధంలో చనిపోయివున్న డిపెన్సు వ్యక్తులపై ఆధారపడి వున్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును. నిర్దేశిత అనుభవ లోగల ఎస్ సి/ఎస్ టి అభ్యర్థులు లభించినట్లయితే వీరి విషయంలో అనుభవకాలం సడలించబడవచ్చును. తగిన అభ్యర్థులు పెద్దఎత్తున లభించనట్లు నిర్ధారించబడిన పక్షంలో నే యీ ప్రకటన జరుగును.

ప్రభుత్వ సర్వీసు లేదా ఇతర ప్రభుత్వాంచే సంస్థలలో ఇదివరకే నియమింపబడివున్న అభ్యర్థులు తమ అధికారుల ద్వారా దరఖాస్తు చేయవలెను.

ఇంటర్వ్యూకు హాజరు కావడానికి ఏ విధమైన ప్రయాణపు అర్హతలు చెల్లింపబడవు. అయినప్పటికీ, ఇంటర్వ్యూకు నిమంత్రింపబడిన షెడ్యూల్డు కులం / షెడ్యూల్డు తెగల అభ్యర్థులకు నిబంధనల ప్రకారం రాను పోను రైలు టార్జీలు చెల్లించబడును.

అసంపూర్తిగానున్న దరఖాస్తులు మరియు సక్రమముగాలేని పోస్టల్ ఆర్డరు జతపరచిన దరఖాస్తులు బహిరంగా తిరస్కరించబడును. ఇటువంటి దరఖాస్తుల విషయంలో ఏ విధమైన ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపబడవు. నిర్దేశిత గడువు తేదీ పిదప చేరిన దరఖాస్తులు కూడా అంగీకరించబడవు. davp 85/126

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S Nageswara Rao at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-3. Editor S Radhakrishna, Phones P. B. X.: 61247, 61248 & 75667.

ఆర్జనలో విజయవాడ రైల్వే డివిజన్ గణనీయ ప్రగతి

విజయవాడ, జులై 9: విజయవాడ రైల్వే డివిజన్ నుండి గత ఏడాది 35.21 లక్షల టన్నుల సరకు రవాణా కాగా, 614-92 లక్షల మంది ప్రయాణీకులు రైల్వేల నుంచి ప్రయాణ సౌకర్యాన్ని పొందారని డి.ఆర్ ఎం. శ్రీ ఎం. రాజారావు పేర్కొన్నారు

ఇక్కడ రైల్వే ప్రయాణీకుల సలహా సంఘం ద్వితీయసమావేశంలో ప్రసంగిస్తూ సరకుల రవాణా ద్వారా రు 59 94 కోట్లు ప్రయాణ

ఎం. జి. ఆర్. వైద్యం కర్చులు

తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ ఎమ్. జి. రామచంద్రన్‌కి అయిన వైద్యం కర్చుల వివరాలు ఇటీవలే వెలువడ్డాయి.

అపోలో ఆసుపత్రిలో	..... రు. 1 99 లక్షలు
బ్రూక్లిన్ ఆసుపత్రిలో	..... రు 31 41 లక్షలు
అమెరికా, జపాన్ వైద్యుల ప్రయాణం	..... రు. 5 06 లక్షలు
వెంట వెళ్ళిన వారికిగాను	..... రు. 4 25 లక్షలు
జపాన్ డాక్టరుల ఫీజు	..... రు. 10.61 లక్షలు
ఎయిర్ ఇండియా విమానం బొంబాయి-సుపరాను ప్రయాణం	..... రు 12 25 లక్షలు
ఎయిర్ ఇండియా విమానం న్యూయార్కు - బొంబాయి	..... రు. 31 00 లక్షలు
డాక్టరులకి బహుమతులు	..... రు 00 33 లక్షలు
మొత్తం కర్చు	96 90 లక్షలు

ఈ కర్చు అంతా ఎ. ఐ. ఎ. డి. ఎం. కె. పార్టీ భరిస్తోంది. కొందరు ఇతర ముఖ్యమంత్రుల వైద్యానికి అయిన కర్చుని కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు భరించినట్లు చెప్పబడుతోంది.

కొవ్వూరు మండలంలో పాఠ్యపుస్తకాల పంపిణీ

కొవ్వూరు, జులై 9: కొవ్వూరు, దాగల్లు, విడదవోలు మండలాలలో సాంఘిక సంక్షేమ శాఖవారు ఒకటవ తరగతి నుండి పదవ తరగతి వరకు, హరిజన, గిరిజన క్రైస్తవ విద్యార్థులకు 26280 పాఠ్యపుస్తకాలను పంపిణీ చేసినట్లు సాంఘిక సంక్షేమ శాఖాధికారి శ్రీ బి. ఎన్. ఎస్. రాజు తెల్పారు.

90 ప్రాథమిక పాఠశాలలకు 20 ఉన్నత పాఠశాలలకు ఈ పాఠ్యపుస్తకాలను పంపిణీ చేసినట్లు శ్రీ సత్యన్నారాయణ రాజు తెల్పారు.

ఈ మండలంలోని 11 వసతి (హాస్టల్స్) గృహాలలోని విద్యార్థులకు 4800 పాఠ్యపుస్తకాలు, 12 వేల నోట్సు పుస్తకాలను పంపిణీ చేసినట్లు ఆయన తెల్పారు.

ఒకటి, రెండవ తరగతిని చదువుతున్న హరిజన, హరిజన క్రైస్తవ బాలబాలికలకు 6380 జతల బట్టలను పంపిణీ చేసినట్లు కూడా ఆయన తెల్పారు.

వె.బి.త. విద్యార్థుల వసతి గృహం

కొవ్వూరు జులై 9. సాంఘిక సంక్షేమ శాఖ కొవ్వూరులో వెనుకబడిన తరగతుల విద్యార్థులకొరకై వసతిగృహాన్ని (హాస్టల్)ను ఏర్పాటు చేసినట్లు ఇందులో వందమంది బాలురకు వసతి సౌకర్యం కల్పించబడునని, మూడవ తరగతి నుండి పదవ తరగతివరకు బాలుడు దరఖాస్తును చేసికొనవచ్చునని సహాయ సాంఘిక సంక్షేమ శాఖాధికారి శ్రీ బి. సత్యన్నారాయణరాజు తెల్పారు

కొవ్వూరు పట్టణంలోని బాలురకు మాత్రం యిందులో ప్రవేశముండదని ఆయన తెల్పారు. (కం)

పోతవరంలో ఆస్పత్రి నిర్మాణ సన్నాహాలు

కొవ్వూరు, జులై 9: నల్లజర్ల మండలంలోని పోతవరం గ్రామంలో ప్రభుత్వ ఆస్పత్రి నిర్మాణం కొరకు గ్రామస్తులు విరాళంగా యిచ్చిన రు 50 వేలు నల్లజర్ల సమితి అధ్యక్షులు శ్రీ దాన రాజకృష్ణారావు ఉదారంగా యిచ్చిన మరి వేల రూపాయలను జిల్లా కలెక్టరుకు అందచేసినట్లు మాజీ మున్సబు శ్రీ ఎర్లన సూర్యచంద్రరావు తెల్పారు.

అనువత్రి నిర్మాణం త్వరలో చేపట్టుటకు తగిన సన్నాహాలు చేస్తున్నట్లు కలెక్టరు హామీనిచ్చినట్లు కూడ ఆయన తెల్పారు. (క)

తూనికలు కొలతల అధికారుల దాడులు

కొవ్వూరు జులై 9: నిడదవోలు, కొవ్వూరు, తాళ్ళపూడిలోని ఎరువుల దుకాణాలు, రూల్ డీలర్సు ఫ్యాక్టరీలు పెట్రోలు బంకులు పై తూనికలు కొలతల సహాయ నియంత్రణాధికారులు శ్రీ వి. రామయ్య సీనియర్ ఇన్‌స్పెక్టరు శ్రీ వి వెంకట్రావు కొవ్వూరు ఇన్‌స్పెక్టరు శ్రీ పి నరసింహమూర్తి యిటీవల దాడిచేసి అక్రమ వేరులను నమోదుచేసి 8200 రూపాయలు అపరాధపు సొమ్ములు వసూలు చేసారు.

ఎరువుల బస్తాలపై ముద్రించిన ధరకు మించి తక్కువగా వున్నందున, పెట్రోలు బంకులవై తక్కువగా పెట్రోలు డీజిల్ నెలివరీ చేస్తున్నందున కేసులు నమోదు చేయబడినవి (క)

సతైనపల్లి కిరాణా వర్తక సంఘం

సతైనపల్లి జులై 9: ఈ క్రింది కార్యవర్గం ఎన్నికయింది.

నాళం పెద్ద వెంకటేశ్వర్లు అధ్యక్షులు, గౌరవాధ్యక్షులు గిరిజా అచుదారావు, కార్యదర్శి అయిన పోలు సత్యనారాయణ, సహాయ కార్యదర్శి రోళ్ళయ్య కోశాధికారి గార్ల పాటి సత్యనారాయణ, 16 మంది సభ్యులు. (క)

వీరవరం గ్రామంలో పంచాయితీ భవనం

పెద్దాపురం, జులై 9: పెద్దాపురం సమితిలోని వీరవరం గ్రామంలో మూడు నంగా నిర్మించిన గ్రామ పంచాయితీ భవనాన్ని మున్సిపల్ శాఖామంత్రి శ్రీ కళా వెంకట్రావు ప్రారంభించారు. సహకార శాఖామంత్రి శ్రీ యెనమల రామకృష్ణుడు వీరి వెంట వున్నారు.

పార్లమెంటుసభ్యులు శ్రీ తోటాగోపాలకృష్ణ, ఏలూరుం శాసనసభ్యులు శ్రీ వెన్నా నాగేశ్వరరావు, సంవర శాసన సభ్యులు శ్రీ వాయకర్, జగ్గంపేట శాసన సభ్యులు శ్రీ తోట సుబ్బారావు పెద్దాపురం సమితి అధ్యక్షులు శ్రీ తుమ్మలపల్లి రామకృష్ణ మూర్తి, బి. డి. ఓ శ్రీ యం అప్పారావు శంఖవరం సమితి ప్రెసిడెంటు శ్రీ పర్వత సుబ్బారావు ఎలువుడు గ్రామపంచాయితీసర్పంచ్ శ్రీ తోట గోపాలకృష్ణ పంచ్రులకు స్వాగతం పలికారు.

గ్రామీణ ఉపాధి కల్పనా పథకం ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మొదట వీరవరం గ్రామపంచాయితీసర్పంచ్ శ్రీ తోట గోపాలకృష్ణ పంచ్రులకు స్వాగతం పలికారు.

గ్రామీణ ఉపాధి కల్పనా పథకం క్రింద రు 35 వేలతో ఈ భవన నిర్మాణం జరిగినట్టు బి.డి.ఓ శ్రీ యం. అప్పారావు తెలిపారు. పంచ్రులు ఇక్కడనుండి బాట పట్టి జయలుదేరి వెళ్ళారు. (క)

నగరంలో శ్యాంప్రసాద్‌ముఖర్జీ జన్మదినోత్సవం

హైదరాబాదు, జులై

"జాతీయ అఖండతా పక్షం" (జూన్ 23 నుండి జులై 1 వరకు) లో భాగంగా యాకుతోపుర నియోజక వర్గంలోని జగ్జీవన్ నగర్, మీర్‌చౌక్‌లో మాజీమంత్రి డా॥ శ్యాంప్రసాద్ ముఖర్జీ జన్మదినోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీ బండారు దత్తాత్రేయ, శ్రీ బద్దం బాల్‌రెడ్డి, (యం.ఎల్.ఎ.) నగర కార్యదర్శులు శ్రీ చింతల రామచంద్రారెడ్డి, శ్రీ కరీముల్లా ఉస్మాని, నగరయువమోర్చా అధ్యక్షులు శ్రీ డా॥బి. వంతరావు విచ్చేశారు. ఈ కార్యక్రమానికి శ్రీ ఎ. అమరదాస్ అధ్యక్షత వహించాడు, డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ జన్మదినోత్సవ కార్యక్రమానికి 300 మంది కార్యకర్తలు పాల్గొన్నారు. ఇందులో 100 మంది స్త్రీలు కూడ ఉన్నారు.

శ్రీ బండారు దత్తాత్రేయ డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీగారి చిత్రపటానికి పూలమాలలు వేశారు. శ్రీ బద్దం బాల్‌రెడ్డి జ్యోతి వెలిగించి కార్యక్రమానికి ప్రారంభోత్సవం చేశారు.

శ్రీ దత్తాత్రేయ మాట్లాడుతూ ఢిల్లీలో కాంగ్రెస్ ప్రభుత్వం, హైదరాబాద్‌లో తెలుగుదేశం ప్రభుత్వం పోటీ పడుతూ ధరలు పెంచుతున్నాయని విమర్శించారు.

వ్యక్తి చనిపోతే ఎలా చనిపోయాడో ఒక రోజులో రిపోర్టుద్వారా తెలిపోతుంది. కాని డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ 1953 జూన్ 23 వ తేదీన చనిపోయాడని ప్రకటన చేసిన అనాటి కాంగ్రెసు ప్రభుత్వం ఇంతవరకు డాక్టర్ ముఖర్జీ ఎలా చనిపోయిందీ తెలుపలేదని విమర్శించాడు. శ్రీ బద్దం బాల్‌రెడ్డి మాట్లాడాడు. అదే విధంగా శ్రీ డా॥బి.వంతరావు, శ్రీ చింతల రామచంద్రారెడ్డి, శ్రీ జి. హనుమంతరావు, శ్రీ శాంతిలాల్, శ్రీ పి. లక్ష్మీనారాయణ కూడ డా॥ శ్యాంప్రసాద్ ముఖర్జీ జీవిత విశేషాలు గూర్చి కార్యకర్తలకు తెలియజేశారు. శ్రీ యం. రాంబాబాన్ వందన సమర్పణ చేశారు.

ఒక హరిజన బస్తీపై దాడి: తెలుగువారి కథ

కచూర్ (మధ్యప్రదేశ్) జులై

రేవా పట్టణానికి 11 కిలోమీటర్ల దూరంలోవున్న కచూర్ గ్రామం హరిజన బస్తీ మొత్తం గతనెల 25 వ తేదీ రాత్రి బూడిదయిపోయింది. జనం అంగీ కొంపా, గోడు వదిలి పారిపోయారు. గ్రామంలోని మరో వెనుకబడిన కులస్థులైన కుర్మీలు లాఠీలు, గొడ్డళ్ళు, కత్తులతో వీరిని వెంటాడారు. ముగ్గురు హరిజనులు చనిపోయారు. ఉత్తరాది రాష్ట్రాలలో నిరంతరంగా సాగుతున్న కులఘర్షణల్లో ఇదొకటి. అయితే వీటి మూలకారణం కుల అహంకారమేగాక ఆర్థికమైనదికూడానని కచూర్ పరిశీలనలో తెలుస్తుంది.

కచూర్ గ్రామంలో కుర్మీలు భూస్వాములు హరిజనులు వ్యవసాయ కూలీలు. వ్యవసాయ కూలీలకి దుర్భరకాలం ఇవ్వవలసిన దినసరికూలి ఎడు రూపాయలు. కచూర్ హరిజన వ్యవసాయ కూలీలకు కుర్మీ భూస్వాములు ఎన్నడూ ఈరేటు ఇచ్చిన పాపాన పోలేదు కిలోన్నర ధాన్యం మాత్రమే వారికి గిట్టేది.

ఇటీవల పొట్టగడవని హరిజనులు, కాస్త్రో, కూస్త్రో వడుపుకున్న హరిజన నాయకులు ఢిల్లీకో పాటికి ఇతర మార్గాలు వెతుక్కోవడం మొదలైంది. కొందరు దగ్గరలో ఉన్న సిమెంటు ఫాక్టరీలో పని చేస్తున్నారు. ప్రభుత్వం ఇస్తున్న రుణాలకో, మరి కొందరు రిక్షాలు కొనుక్కొని బతుకుతున్నారు.

ఈ మార్పు కుర్మీకులకు కడుపు మండగా తయారైంది. కుర్మీలు కూడ ఉత్తరాదిన కుల వ్యవస్థలో దిగువ మెట్టులోనే ఉన్నారు. అయితే తమకంటే తక్కువ కులస్థులను ఎంత తక్కువ కులస్థులయినా చులకన చేయడం కుల వ్యవస్థ ఇన్నాళ్ళు నిలబడడానికి గల కారణాలలో ఒకటి. గత నెల 25వ తేదీన జరిగిన సంఘటనకు ఢిల్లీ టోరింగ్ దాబా ఎక్కడ వేయాలనే వివాదం నుంచి ఉద్భవించింది. జిల్లా అధికారులు జోక్యం చేసుకొని ఎక్కడ చోటు నిర్ణయించారు, ఆ మర్నాడే కుర్మీలు హరిజన బస్తీపై దాడి చేశారు.

ఇటీవల జరిగిన పంచాయితీ ఎన్నికల్లో తమ అభ్యర్థికి హరిజనులు ఓటు వేయాలేదనేకోపు కుర్మీలలోపుంది. దాంతోపాటు పారిశ్రామిక భద్రతా దళం పనిచేసే ఒక హరిజన యువకుడు ఇటీవల గ్రామానికి వచ్చినపుడు కుర్మీ యువకులు అతడిని అవమానించి కొట్టారు, హరిజనులు గమను దిక్కరించడానికి ఇతడే కారకుడని కుర్మీల నమ్మకం.

ఆ విధ్వంస హరిజనబస్తీలో అడుగు పెట్టిన ధనిక కుర్మీయూస్వామికి హరిజనులు కొట్టారు. దీనితో కుర్మీలు ఇతర కులస్థులు హరిజనులపై ప్రతీకారం తీర్చుకోవడానికి సంఘటితమైనారు. జూన్ 25వ తేదీ రాత్రి జరిగిన దాడిలో 300 మంది పాల్గొన్నారు. మొత్తం 70 ఇళ్ళు, సమస్త సామాగ్రి దగ్ధం చేశారు.

సామాసా, జిలేబీ పైఅమెరికన్లమమకారం

వాషింగ్టన్, జులై 9

ఇక్కడ జరుగుతున్న భారతీయ మేళాలో ఇండియన్ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ వారు ఎర్పాటు చేసిన ఉపాహారశాల అమెరికన్లను దిశ్శంగా ఆకర్షిస్తున్నది. పది రోజుల్లో రెండులక్షల డాలర్ల విలువగల ఉపాహారాలు అమ్ముడు పోయాయి. ఈ అమ్మకం అతి చిన్నదానికన్న రెట్టింపు.

భారతీయ మేళా విన్నటలో ముగిసింది. అయితే దాతర భారత మహోత్సవాలు కొనసాగుతాయి.

ఉపాహారశాలలోని అన్ని వంటకాలు అమెరికన్‌ల ఆదరణ రూపొందినా సామాసలు, జిలేబీలకోసం అమెరికన్‌లు అతిగా ఎగబడ్డారు. వెనకముందుచూడనే తీపి పదార్థాలు సాధారణంగా అమెరికన్‌లకునచ్చవు. అయినా మన జిలేబీలు వారిని ఉవ్విళ్ళూరించాయి.

శంఖూరీ బిరెడ్, నాన్ తదితర భారతీయ వంటకాలు ఈ ఉపాహారశాల ద్వారా ఉత్తర అమెరికాలో మరింత ప్రాచుర్యాన్ని పొందాయి.

అమెరికన్‌లు అనేకులు మొట్ట మొదటి సారిగా భారతదేశంలో తయారైన "బీర్"ను చవిచూచారు. బాగుందన్నారు.

ఇండియన్ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ వారి ఉపాహారశాల అమెరికాలోని అన్ని టెలివిజన్ వంధ్థలను ఆకర్షించింది.

అండియాలోనే అసోసియేటెడ్ విలేఖరి "యూపర్ ప్రపంచంలో అత్యుత్తమ భోజనం ఇదిగో ఇక్కడే వుంది" అని తన టి.వి. ప్రేక్షకులకు ఏకాస్త్రు చేశారు.

భారత ఉపాహారశాలలో పనిచేయటానికి 45 మందిని భారతదేశం నుంచి యిక్కడికి రప్పించారు. ఇందులో ఇద్దరు అయారి. అయినా ఉపాహారశాల లాభాలు గడించటం అమెరికన్ వాణిజ్యవర్గాలను విశేషంగా ఆకర్షించింది.

అమెరికన్ వ్యాపారస్థులు, ఇండియన్ టీ బోర్డు, ఇండియన్ కాఫీబోర్డుల సహకారంతో ఇక్కడ ఒక అశోకా గ్రూపు రెస్టారెంట్‌ను ప్రారంభించే ప్రతిపాదనలు యిప్పుడు పరిశీలనలో వున్నాయి. ఈ రెస్టారెంటు పేరుకూడ నిర్ణయమైంది.

"ది పెవిలియన్ ఆఫ్ ఇండియా" దూరప్రాచ్యంలోని ఓక్లెర్ గ్రూప్ హోటళ్ళకు అమెరికాలో ప్రతినిధి వుండిన మరియట్ గ్రూపు హోటళ్ళకూడా మధ్యయిదివరకే సంబంధం వుంది. ఓక్లెరీకు ఇండియా టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ కూ ఇప్పుడు ఒక ఒప్పందం కుదిరింది. ఇందులో భారత్ లోని అశోకా గ్రూపు హోటళ్ళలో రిజర్వేషన్‌ను ఉప్పుడు యాక్టివేట్ చేసి కంప్యూటర్ ద్వారా ఆలివ్ పదుపాయం ఎర్పడింది.

ఐందడు రోటరీ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులుగా ఎన్నికైన శ్రీయుతులు ఎస్. రామానుజులు నాయుడు, వలవాది కృష్ణమూర్తి.

403 మైళ్ళు వెనకనడక ప్రయాణం

జకార్తా, జూలై 8:

ఒక ఇండోనేషియన్ విద్యార్థి సురబయా నుంచి వెనక్కునడుస్తూ జకార్తా చేరుకోవటానికి అరు రోజుల క్రితం బయలుదేరాడు. ఈ రెండు పట్టణాల మధ్యగల దూరం 403 మైళ్ళు.

ఈ విద్యార్థి పేరు సైఫుల్ బహ్రి. వయస్సు 20 సంవత్సరాలు.

వెనక్కునడుస్తూ ప్రయాణం చేయటం ఇతడికి కొత్త విషయం కాదు. గతంలో అదుసార్లు ఇలాంటి ప్రయాణాలు చేశాడు. అయితే ఈ ప్రయాణం అన్నిటికన్న సుదీర్ఘమైనది.

ఇతడివద్ద గల పరంధామా అంతా ఆత్మపరిపరనిడుకులు గల ఒక కాన్వాస్ సంచీ, వెనుక నుండి వచ్చే వాహనాలు చూచేందుకు రెండురియల్ వ్యూ అద్దాలు. ఇవికాక అతడి జేబులో 8 వేల రూపాయలు. అంటే కేవలం 8 అమెరికన్ డాలర్లు వున్నాయి.

పోలీసుల జోక్యంతో నిలిచిపోయిన దుస్సంపోతు బలి

నందిగామ, జులై 9: ఇక్కడికి సమీప గ్రామమైన మునగచర్లలో ఇంతు బలి కోసం చేసిన ఏర్పాట్లు పోలీసుల ప్రవేశంతో ఆగిపోయిన ఉదంతం ఒకటి తెలియవచ్చింది.

గ్రామంలో పెద్ద ఎత్తున పశువులు అకాలంగా చనిపోతూ ఉండటంతో బలి ఇస్తే ఆ బాధలు తగ్గుతాయని భావించి గ్రామస్థులు అదివారం ఈ బలి ఏర్పాట్లు చేశారు

అయితే ఈ విషయం తెలిసిన పోలీసుల రంగ ప్రవేశం చేసి "ఇంతు బలి" (దున్నపోతు)ని అపేశారు ఎవరైనా ఈ రకమయిన బలిని చేయించినట్లయితే తీవ్రమయిన చర్యలు తీసుకుంటామని ఎస్.ఐ. శ్రీ హర్షవర్ధన గ్రామస్థులను హెచ్చరించారు. (క)

కొత్త పాఠశాలల పథకం: శ్రీనివాసులు రెడ్డి ప్రకటన

గూడూరు జులై 9: రాష్ట్రంలో పాఠశాలలు లేని చోట్ల పాఠశాలలు ప్రారంభించడానికి ప్రభుత్వం కృతనిశ్చయంతో వున్నదని మూడేళ్ళలో దశలవారీగా ఈ కార్యక్రమం అమలు జరుపబడుతుందని రెవిన్యూ మంత్రి శ్రీ ఎన్. శ్రీనివాసులు రెడ్డి చెప్పారు. అన్ని గ్రామాలలోను పాఠశాల భవనాల నిర్మాణానికి పథకం రూపొందించబడిందని కోట సమితిలోని చిట్టమూరు గ్రామంలో ఈ నెల 7 వ తేదీన శ్రీ రెడ్డి మాట్లాడుతూ చెప్పారు.

ఈ గ్రామంలో రు. 250 వేల ఖర్చులో నిర్మించిన సాంఘిక సంక్షేమ శాఖవారి వసతి గృహానికి ఆయన ప్రారంభోత్సవం చేశారు.

తమ గ్రామంలో పెద్దోళ్లు కులాలు, తెగలవారికి నివేశన స్థలాలు కేటాయించాలని, రోడ్డు మంజూరు చేయాలని సర్పంచ్ చేసిన విజ్ఞప్తిని మంత్రి ప్రస్తావించి, ముత్తేండాల నుంచి చిట్టమూరుకు రోడ్డు మంజూరు అయిందని చెప్పారు.

ఈ సభకు సమితి అధ్యక్షుడు శ్రీ వై. వేణుగోపాలరెడ్డి అధ్యక్షత వహించాడు.

తొలుత చిట్టమూరు గ్రామ సర్పంచ్ శ్రీ జి. మార్కండేయులు నాయుడు స్వాగతం పలికాడు కలెక్టరు ఇన్‌ఛార్జి శ్రీ పి. దయాచారి ప్రసంగించాడు

తుపాను బాధితులకు దుణాలు మొదలైన పదుపాయాలు కలిగించాలని రాష్ట్ర పంచాయతీ రాజ్ చాంబర్ అధ్యక్షుడు శ్రీ ఎన్. చంద్రశేఖర రెడ్డి కోరాడు చిట్టమూరులో రక్షిత నీటి సరఫరా పథకాన్ని వెంటనే చేపట్టగలమని జిల్లాపరిషత్ అధ్యక్షుడు శ్రీ సి. బాలచెన్నయ్య చెప్పాడు. ఈ సభలో గూడూరు శాసన సభ్యుడు శ్రీ బి. దుర్గాప్రసాదరావు శాసన మండలి మాజీ సభ్యుడు శ్రీ ఎన్. గంగాధరం, నాయుడుపేట పంచాయితీ సమితి అధ్యక్షుడు శ్రీ ఎమ్.వి. రాఘవరెడ్డి ప్రసంగించారు. బడిపిల్లలకు మంత్రి స్కూలు యూనిఫారాలు పంపిణీ చేశారు.

అంతకుముందు మంత్రి శ్రీనివాసులు రెడ్డి కమ్మవారిపాలెం. పట్టాలారిపాలెం, కల్లూరు, కొత్తపాలెంలో సమితి ప్రాథమిక పాఠశాల భవనాలకు ప్రారంభోత్సవాలు చేశారు

ఉంగుంటపాలెంలో 95 మంది నివేశన స్థలాల పట్టాలు అందజేశారు. కోవెలంద యితిలోని గిరిజన కాలనీకి విద్యుత్ సరఫరాను ప్రారంభోత్సవం చేశారు.

దారిరెడ్డిపాలెంలో జి. ఎ. హైస్కూలు భవనానికి మంత్రి శంకుస్థాపన చేశారు. మంత్రి వెంట సహకలెక్టరు శ్రీ సి. బి. ఎస్. వెంకటరమణ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (సంచాయితీరాజ్) శ్రీ కె. వెంకటేశ్వర్లు. డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీరు శ్రీ డి లక్ష్మయ్య. బి. డి. ఓ. శ్రీ ఎస్ వి. సుబ్బారావు ప్రభృతులు వున్నారు. (క)

గూడూరుకు ఇందిరా జ్యోతిరాక

గూడూరు జులై 9: ఢిల్లీ సుంచిఅమ్ముకావి ఎక్స్‌ప్రెస్ రైలు ప్రత్యేక బోగీలో మద్రాసుకు లీపుకు వెళ్తున్న "ఇందిరా

ఆంధ్ర విశ్వవిద్యాలయం నిర్వహించిన మెట్రిక్యులేషన్ పరీక్షలో మొత్తం 500 మార్కులకు 423 సంపాదించి సర్వ ప్రథమస్థానం సంపాదించిన కు॥ నేమాని శ్రీనివాస్. ఈ బాలుడు ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ఇంజనీరింగ్ కెమిస్ట్రీ ప్రొఫెసర్ శ్రీ ఎన్. కృష్ణమూర్తి, కెమిస్ట్రీ రీడర్ డా॥ శ్రీమతి ఎస్ రుక్మిణీశ్వరలకుమారుడు. ఇతనికి క్రికెట్, పెయింటింగ్, వ్యాసరచన వక్తృత్వ పోటీలలో ఆసక్తి. వాల్తేరులోని కోటక్ సలేసియన్ స్కూలు విద్యార్థి.

జ్యోతిని ఒన్న గూడూరు రైల్వేస్టేషన్‌లో ఏలువుడ దర్శించుచున్నారు.

కాంగ్రెస్ పార్టీకి చెందిన శ్రీ పొలిపాటి పట్టాభయ్య (గూడూరు మున్సిపల్ కౌన్సిల్ అధ్యక్షుడు) శ్రీ వై. గోపాలరెడ్డి మొదలైన వారు కూడా స్టేషన్‌కు వచ్చి ఆ జ్యోతిని దర్శించారు.

బ్రాహ్మణ సంఘానికి కొత్త కార్యవర్గం

బ్రాహ్మణ సంఘానికి కొత్త కార్యవర్గం ఎన్నికయింది. అధ్యక్షుడిగా శ్రీ వై. నారాయణరావు (న్యాయవాది). ఉపాధ్యక్షుడిగా డాక్టర్ కె సీతారామయ్య. కార్యదర్శిగా శ్రీ యస్. నాగరాజారావు. సంయుక్త కార్యదర్శులుగా శ్రీయుతులు శ్రీరామమూర్తి, డి. నారాయణరావు. కోశాధికారిగా శ్రీ చెన్నూడు పట్టాభి రామయ్య ఎన్నికయ్యారు. (క)

గుంటూరులో 'జాగ్ ఏతాన్' వ్యాయామశిక్షణ

గుంటూరు జులై 9: గుంటూరు పట్టణ వ్యాయామ ఉపాధ్యాయ సంఘ అధ్యర్యాన గుంటూరు పట్టణ పాఠశాల విద్యార్థులకు జాగ్ ఏ తాన్ నిర్వహించారు. పట్టణంలోని దాదాపు 25 పాఠశాలలనుండి 4000 మంది విద్యార్థులు ఈ వ్యాయామంలో పాల్గొన్నారు. ప్రభుత్వం ఈ ఏడునుంచి పాఠశాల వ్యాయామ విద్యబోధన కార్యక్రమంలో భాగంగా ప్రతిపాఠశాలలోను 10 రోజుల పాటు జాగ్ ఏ తాన్ నిర్వహిస్తారు పాఠశాల రీజనల్ జాయింట్ డైరక్టర్ శ్రీ సి. నర్సిరెడ్డి జాగ్ ఏ తాన్ ప్రారంభించారు జిల్లావిద్యాధికారి శ్రీ టి. పెంబ్రావు ప్రారంభసభకు అధ్యక్షత వహించారు. ప్రాంతీయ వ్యాయామ విద్యాధికారి శ్రీ పి. బి. విజయం జాగ్ ఏ తాన్ గురించి వివరించారు. శ్రీ ఎస్ ఎస్. నరసింహారావు స్వాగతంపలుకగా. శ్రీ పి. రామకృష్ణ వందన సమర్పణ చేశారు. (కం)

H. M. & టీచర్స్ కావలెను

గణితం, సైన్స్, హిందీ, ఇంగ్లీషులో వేతనం రు 300లు. ఆపైన ఉచిత భోజన వసతులతో రిటైర్డ్ వారికి అవకాశం. H.M. & ఇంగ్లీష్ టీచర్‌లకు అధిక వేతనాలు. విశాఖపట్నం, శ్రీకాకుళంగల ఎవరైనా H.M. కావచ్చు. వెంటనే ఫోటోతో దరఖాస్తు చేయండి.

ఆక్స్‌ఫర్డ్ క్రియేటివిటీ స్కూల్&హాస్టల్ (తెలుగు మీడియం)
కంకిపాడు, విజయవాడ—521151.

ఇప్పుడు లభిస్తూన్న
డిలక్స్
నిరోధ్
మరింత నునుపైనది

అయిదింటికి రూ. 1/-

సున్నిత మనస్కులైన దంపతులకు
★ ఉత్తమమైన నాణ్యత గలది.
★ ఎలక్ట్రానిక్ సాధనాలతో పరీక్షింపబడినది.
అన్ని పెద్ద పట్టణాలలో
విక్రయింపబడుచున్నది

davo 85/49



11—7—85 రాత్రి గం. 9-45 లకు విజయవాడ, హైద్రాబాద్ వివిధ భారతిలో 'శిక్ష' చిత్రంపై శరత్‌బాబు సమర్పించు ప్రత్యేక కార్యక్రమం వినండి.